ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, మార్చి 1, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- II నంబరు -- 6

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 11

## THURSDAY, THE 1st MARCH, 2012

**13 L.A. IX SESSION, VOL— II No. - 6**

**11 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్ కుమార్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామ నరసింహం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : పన్నెండవ రోజు)

గురువారం, మార్చి 1, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. ప్రత్యేక ప్రస్థావనలు

5. సంతాప ప్రతిపాదనలు

6. సభా కార్యక్రమము

సంక్షేమ పద్దులపై – చర్చ

------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**గురువారం, మార్చి 1వ తేదీ , 2012**

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: Good morning to every body.

I am in receipt of notices given for Four Adjournment Motions. Let me read first. Here they are:

1) An Adjournment Motion given notice of by Sri K. Sreedhar Garu and another regarding "Allotment of Government Land in and around Hyderabad."

2) An Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding "Effective implementation of RoFR Act"

3) An Adjournment Motion given notice of by Sri E. Lakshmi Narayana Garu regarding "Regularization of Contract Employees of Indira Kranti Patham."

4) An Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding "Effective implementation of Mid Day Meal Programme.

**All the above notices have been disallowed.**

Now, we will proceed with Question Hour.

(Interruptions from Opposition Benches - the Members requesting the Chair to admit their notices given for Adjournment Motions)

SRI K SREEDHAR: Sir, kindly admit our notice. It is a very important issue.

MR. SPEAKER: The notice has already been disallowed. Kindly come in a different form.

(At this juncture, Sri Julakanti Ranga Reddy, Floor Leader, CPI-M Party, entered the House and assumed his seat)

Ranga Reddy Garu, I think you are busy with giving interviews to TV Channels. That is why you are late to the House.

**I utilize this occasion to request the Members not to speak on notices given for various Adjournment Motions with the media. It is not appropriate**.

I would like to inform the House that today is the birthday of Smt. Vanga Geetha Viswanadh Garu. Smt. Vanga Geetha Garu, on behalf of the House, I wish you a many happy returns of the day.

(Similar gesture was expressed by Members in the House extending birthday greetings to Smt. Vanga Geetha Viswanadh)

(Interruptions again continued by Members appealing to the Chair to admit their notices given for various Adjournment Motions)

MR. SPEAKER: The notices have already disallowed by the Chair. How can there be a reconsideration of the same.

SRI VATTI VASANTH KUMAR. : Sir, I would like to speak for two minutes.

ఉ.9.10

MR SPEAKER: Yes you can.

SRI VATTI VASANTH KUMAR: Sir, their allegation is based on a newspaper report, which could not be considered by the House as a base for discussion. So, as advised by you, let them come in an appropriate form. The Government is ready to answer. Sir, there are important questions slated in the agenda. The people are eagerly awaiting answers for them. Therefore, let us proceed with the Question Hour.

(At this juncture, some Members from Telugu Desam Party, entered the Well of the House, approached Speaker's podium and started requesting Mr. Speaker to admit the notice given by them for Adjournment Motion)

MR. SPEAKER: You must understand the procedure. Once a notice given for Adjournment Motion was disallowed, there is nothing you can do on that. Therefore, I had already appealed to you to come in a different form. I will certainly give priority to your issue.

(Interruptions continued)

Kindly leave it at that. Kindly go back to your seats.

(Interruptions)

SRI D. SRIDHAR BABU: Sir, kindly give me an opportunity. I would like to speak.

MR. SPEAKER: Yes, Minister for Legislative Affairs.

ఉ. 9.20

శ్రీ డి. శ్రీధర్‌బాబుః దయచేసి గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరేదేమిటంటే ఈరోజు క్వశ్చన్ అవర్‌ను పూర్తి చెయ్యనివ్వమనండి. ఈ రోజు ప్రత్యేకంగా షార్ట్ నోటీసు తీసుకోవాల్సి ఉంది. ప్రధానమైన అంశాల మీద చర్చ జరిగేదున్నది. రాష్ట్ర ప్రజానీకానికి అవసరమైన ప్రధానమైన అంశం ఉంది, దానిపైన చర్చించాలనే ఉద్దేశం గనుక సభ్యులకుంటే దయచేసి కూర్చోవాలని చెప్పండి.

(పోడియం దగ్గరున్న కొందరు టి.డి.పి సభ్యులు "కాపాడండి, కాపాడండి ప్రభుత్వ ఆస్తులను కాపాడండి" అనే నినాదాలు కొనసాగించారు)

(పోడియం దగ్గరున్న కొందరు టి.డి.పి సభ్యులు "కాపాడకండి, కాపాడకండి ప్రభుత్వ ఆస్తులను కాపాడకండి" అనే నినాదాలు కొనసాగించారు)

MR.SPEAKER: Please call back your Members. Once the Government gets the information, we will definitely have a look into it. You come in a different form, I will accommodate you. Without having definite information how much more do you expect me to instruct the Government to respond? Please come in a different form, I will definitely accommodate you.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః (మైకు లేకుండా) సి.ఎల్.ఆర్. రిపోర్ట్ మా దగ్గరున్నది సార్.

MR.SPEAKER: Now, the House is adjourned for 15 minutes.

**(The House then adjourned at 9.23 A.M., for 15 minutes.)**

ఉ.9.50

(స్వల్ప విరామానంతరం తిరిగి సభ ఉదయం గం. 9.55 ని.లకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(సార్, స్పెషల్ మెన్షన్ అంటూ తెలుగుదేశం సభ్యులు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన స్థానంలో నిల్చొని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: As agreed, I will give you Special Mention after the Zero Hour. Now, let us move on to the Question Hour. Question No. 71(4863), Minister for Medical & Health.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నల్గొండ జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలలు

ప్రశ్న నెం.71( 4863)

శ్రీ సి. లింగయ్య (నక్రేకల్) – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) నల్గొండ జిల్లాలోని రామన్నపేట, నకిరేకల్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది కొరత వున్న విషయం వాస్తవమేనా;

ఆ) రామన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల నుండి 100 పడకల ఆరోగ్య కేంద్రంగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

ఇ) ఈ విషయంలో తీసుకునే చర్య ఏమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ):**

అ) లేదండి.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.SPEAKER: Yes. Supplementary, Dayakar Rao garu.

శ్రీ ఇ.దయాకర్ రావు(మక్తల్): స్పీకర్ సార్, వరంగల్ జిల్లాలోని చెన్నూరు మండలం పాలకుర్తి నియోజకవర్గం క్రిందకు వస్తుంది. మీ దృష్టికి గతంలో కూడా తీసుకువచ్చాను. దాదాపు ఆరు సంవత్సరాల క్రింద అక్కడ ఆసుపత్రి మంజూరు అయింది. జి.వో. వచ్చింది, బిల్డింగ్ కట్టారు కానీ, డాక్టర్లు

లేరు, సిబ్బంది లేరు. ఎవరూ అక్కడ లేనందున ఆ ఆసుపత్రికి తాళం వేయబడినది. ఆ విషయం అడగ్గా, ఆసుపత్రి ఎక్కడికో మారిపోయిందని అక్కడ అధికారులు చెబుతున్నారు. అది ఒక విషయం.

మరొక విషయం పాలకుర్తి ఆసుపత్రి యొక్క విషయాన్ని కూడా తమరి దృష్టికి తీసుకువచ్చాను. అక్కడ గతంలో పోస్ట్‌మార్టమ్ జరిగేది. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి అక్కడ పోస్ట్‌మార్టమ్ కూడా జరగడం లేదు. కారణం అడిగితే డాక్టర్స్ లేరంటారు, బిల్డింగ్ లేదంటారు, పరికరాలు కూడా లేవని అక్కడ అధికారులు అంటున్నారు. ప్రజలు వేగంగా పోస్ట్‌మార్టమ్ కొరకు పోవాలంటే, సుమారు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న వరంగల్ జిల్లా కేంద్రానికి పోవాల్సి వస్తోంది. అక్కడ గతంలో ఆ ఏర్పాటు జరిగేదే. ఆసుపత్రి మంజూరు అయిందని జి.వో. ఇచ్చారు, ఆ ప్రకారంగా దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి అక్కడ పోస్ట్‌మార్టమ్ నడిచే దాన్ని అర్థాంతరంగా రద్దు చేశారు. దయచేసి పాలకుర్తిలో ఆసుపత్రి ఉన్న బిల్డింగ్ వృధా కాకుండా, అక్కడ పోస్ట్‌మార్టం ఇక నుంచైనా రెగ్యులర్‌గా ఆ హెల్త్ సెంటర్‌లో నడిచే విధంగా సత్వరమే సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ(నిజామాబాదు-అర్బన్): అధ్యక్షా, ఆరోగ్య శాఖలో Male Health Assistants ను Class-IV Contract Employees సర్వీస్‌ను క్రమబద్ధీకరించే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా అని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఏరియా ఆసుపత్రుల్లో సి.టి.స్కాన్‌కు సంబంధించిన యంత్ర పరికరాలు ఉన్నాయా, అదే విధంగా వాటిని ఆపరేట్ చేయడానికి తగిన సిబ్బంది ఉన్నారా, ఎన్ని షిఫ్ట్‌గా వారు విధులను నిర్వర్తించే పద్ధతి ఉందో కూడా తెలియజేయాలి. అసలే ఆ యంత్ర పరికరాలు లేవంటే, ఆ విషయంలో ప్రభుత్వం ఏమి శ్రద్ధ తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

MR.SPEAKER: The question is about Nalgonda District. I appreciate if you can ask a simple and direct question so that the Minister will have the information.

శ్రీమతి వంగ గీతా విశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, ధన్యవాదాలు. పి.హెచ్.సి. కి సంబంధించి ముందుగా హెల్త్ మినిస్టర్ గారికి, గౌరవ ముఖ్యమంత్రి, కిరణ్ కుమార్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి అదే విధంగా కేంద్ర ప్రభుత్వానికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే, చాలా వరకు ఇప్పటికే పి.హెచ్.సి.లను అప్‌గ్రెడేషన్ చేయడం గానీ, వాటికి బిల్డింగ్స్ మంజూరు చేయడం గానీ జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా చాలా పి.హెచ్.సి.లకు బిల్డింగ్స్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినందుకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, రెండు విషయాలు మీ ద్వారా

మంత్రి గారి దృష్టికి తీసుకురాదలచాను. ఏమిటంటే, గ్రామీణ ప్రాంతాలకు వైద్య, ఆరోగ్య సేవలు అందించే విషయంలో చాలా పి.హెచ్.సి.ల్లో యాంటిబయాటిక్స్ చాలా తక్కువగా ఉంటున్నాయి. ఇవి చాలా అవసరం. రెండవదేమిటంటే, డయాబెటిక్‌కు సంబంధించి "మెటఫార్మ్" అనేది చాలా తక్కువ విలువచేసేది, ఈ మధ్యన స్టాక్ ఉండడం లేదని డాక్టర్లు చెబుతున్నారు.

MR.SPEAKER: There is another Question 5118 which is about shortage of medicines in PHCs. ఈ ప్రశ్న మందుల గురించి కాదమ్మా. This is the first question about Community Health Centres in Nalgonda District. Two questions down the road, when that question comes, I will come back to you.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్: ఓ.కె. సార్.

MR.SPEAKER: Yes, Lingaiah garu.

శ్రీ సి. లింగయ్య : అధ్యక్షా, రామన్నపేట మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఉంది. దాని పరిధిలో చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట, వలిగొండ, మోత్కూరు దాదాపు ఐదు మండలాల నుంచి దాదాపు వంద గ్రామాల ప్రజలు ఆ ఆసుపత్రి పరిధి క్రిందకు వస్తారు. ప్రతి రోజు మూడు, నాలుగు వందల మంది రోగులు అక్కడకు వస్తుంటారు. అక్కడ ఇన్ పేషంట్లు దాదాపు 70 నుంచి 80 మంది వరకు చికిత్స నిమిత్తం ఉంటారు. సీజన్‌లో మాత్రం చిన్న పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వైద్యం కొరకు సుమారు 120 నుంచి 130 వరకు రోగులు కూడా ఆ ఆసుపత్రికి వస్తుంటారు. కానీ, అక్కడ ఆ విధంగా వైద్యం కొరకు వచ్చే రోగులకు సరిపడ పడకలు అక్కడ లేనందువల్ల డాక్టర్లు రోగులను నేల మీద పడుకోబెడతారు. కాబట్టి అక్కడ ఉన్న 50 పడకలను 100 పడకలకు పెంచాలని నేను తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా ఎన్.హెచ్. 9 రోడ్డు పైన వాహనాల రాకపోకలు ఎక్కువ కాబట్టి ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతాయి. ఆ విధంగా ప్రమాదాల బారిన పడిన వారిని కూడా తక్షణ వైద్యం నిమిత్తం ఆ ఆసుపత్రికి తీసుకురావడం కూడా జరుగుతుంటుంది. కానీ సరిపడ పడకలు లేని కారణంగా ప్రజలకు ఇబ్బంది కల్గుతోంది. ఆ ఆసుపత్రికి అంబులెన్స్ కూడా సక్రమంగా అందుబాటులో లేదు. ఒక పాత అంబులెన్స్ మాత్రమే ఉంది. కానీ, ఆ ఆసుపత్రి క్రిందకు దాదాపు ఆరు మండలాలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు, రోగులు జబ్బుల బారిన పడినప్పుడు, వారిని ఆసుపత్రికి తీసుకురావాలంటే, సరైన సమయానికి అందుకోలేక పోవడం జరుగుతున్నది. ఆ ఆసుపత్రికి అంబులెన్స్‌ను కూడా ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా నేను కోరుతున్నాను.

అదే విధంగా నకిరేకల్ మండల కేంద్రం ఎన్.హెచ్. 9 రోడ్డు పైనే ఉంది. అక్కడ కూడా ప్రమాదాల బారిన పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ ఆసుపత్రి స్థాయిని కూడా 30 నుంచి 50 పడకలకు పెంచవలసిందిగా మరొకసారి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) ః అధ్యక్షా, చాలా మంది పేద వారు ఒత్తిడులను తట్టుకోలేక ఏదో కారణం చేత విషం తీసుకుంటున్నారు. కొంత మంది పొలాల్లోకి వెళ్లి అక్కడి పరికరాలను వినియోగించే సమయంలో ఇబ్బందులకు లోనవుతున్నారు. ఆ విధంగా దెబ్బతిన్న వారికి ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవడానికి అవకాశం లేక చాలా మంది చని పోతున్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో 50,100,200 పడకలున్న వాటిలో అవసరమైన వైద్యం అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ అవకాశం లేనందువల్ల ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే రూ.1 లక్ష, రు.2 లక్షలు ఖర్చు అవుతోంది. ఉస్మానియా మొదలైన ఆసుపత్రులకు రావాలన్నా ఇబ్బంది. ప్రతీ ఏరియా ఆసుపత్రులలో 50 పడకలైనా ఎక్కువైనా అన్ని చోట్ల విష ప్రయోగాలకు గురైన వారికి సంబంధించిన ట్రీట్‌మెంట్ ప్రప్రథమంగా ఉండాలి. దానికి కావలసిన యంత్రాలు పెట్టాలంటే రూ.5 లక్షలు అయితే సరిపోతుందని అంటున్నారు. దయచేసి దానిని దృష్టిలో పెట్టుకొని అవసరమైనవి ఏర్పాటు చేస్తారా లేదా అని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్స్, ప్రైమరి హెల్త్ సెంటర్స్ రాష్ట్రంలో 481 ఉండాలి. అయితే 167 మాత్రమే ఉన్నాయి. అదనంగా సిహెచ్‌సిల నిర్మాణం కోసం ఏమయినా పథకం, ప్రణాళిక ఉందా? రెండవ ప్రశ్న, రాష్ట్రంలోని మొత్తం సిహెచ్‌సిలలో 668 స్పెషలిస్ట్స్ ఉండాలి, 188 ఖాళీలు ఉన్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఉన్న ఖాళీల సంఖ్య ఎంత? వాటిని భర్తీ చేయడానికి ఏమి చేస్తున్నారు? నిజామాబాద్ జిల్లాలో యల్లారెడ్డి సిహెచ్‌సికి నేను వెళితే అక్కడ రోగులు నేల మీద పడుకున్నారు. కేవలం ఫ్యామిలి ప్లానింగ్ కేసులే తప్ప అక్కడ ఏమీ చూడడం లేదు. మూడు స్పెషలిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పుడు భర్తీ చేస్తున్నారు? మూడవ ప్రశ్న, పిహెచ్‌సిలను సిహెచ్‌సిలకు అనుసంధానం చేస్తూ ఒక పథకాన్ని ప్రతిపాదించారు. పిహెచ్‌సిల మీద జవాబుదారీ లేదు. ప్రభుత్వం పిహెచ్‌సిలను సిహెచ్‌సిలకు అనుసంధానం చేసే పథకానికి సిద్ధంగా ఉందా, అయితే ఎప్పుడు అవుతుంది?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః అధ్యక్షా, నగరిలో 2007లో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేశారు. భవనానికి రూ.5 కోట్లు ఇచ్చారు. దాదాపు పూర్తి అయింది. 2009లో అప్పటి మంత్రి చెంగారెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు. రూ.70 లక్షల వ్యయంతో నిర్మించబడి ప్రారంభం చేసిన

భవనం ఏ విధంగానూ ఎవరూ ఎంటర్ కాకుండా పోయింది. అది నాలుగు సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉంది. ఆపరేషన్ థియెటర్‌లో ఇక్విప్‌మెంట్ లేదు. బెడ్స్ లేవు. పేరుకు 100 పడకల ఆసుపత్రి, డాక్టర్లు, నర్సులు ఎవరూ లేరు. పదే పదే మంత్రి గారి, ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను. దానిని ఎప్పటిలోగా అన్ని సదుపాయాలు కల్పించి 100 పడకల ఆసుపత్రిగా ప్రారంభిస్తారు?

పుత్తూరులో 30 పడకల ఆసుపత్రి ఉంది. అది సెంటర్ పాయింట్. ఎక్కువ మంది వస్తుంటారు. దానిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలి. ఇది పెద్ద మండలం, రూరల్ పాపులేషన్ 40,000. ఒక్క పిహెచ్‌సి కూడా లేని మండలం. కాబట్టి ఇక్కడ ఎప్పుడు శాంక్షన్ చేస్తారు? సబ్ సెంటర్‌కి గ్రామంలో రూ.200 అద్దె చెల్లిస్తారు. దానిని గత మూడు సంవత్సరాలుగా చెల్లించడం లేదు. పిహెచ్‌సిలో కరెస్పాండెన్స్ చేసుకోడానికి కాగితాలు లేవు. కనీసం బడ్జెట్‌లో కూడా కేటాయించ లేదు. డాక్టర్లు లేరు. నాలుగు పిహెచ్‌సిలలో డాక్టర్లు లేరు, నర్సులు లేరు. పాము కాటు మొదలైన అత్యవసర సర్వీసులకు సంబంధించి డాక్టర్లు లేరు. ఎప్పటిలోగా ఈ పోస్టులను భర్తీ చేస్తారు. రాత్రి డ్యూటీ డాక్టర్ ఉంటే బాగుంటుంది. నగరి ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఎప్పుడు పూర్తి చేస్తారు. పూర్తి ఇక్విప్‌మెంట్ ఎప్పుడు కల్పిస్తారు?

శ్రీ డి. సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్)ః అధ్యక్షా, రామన్న పేట 50 పడకల ఆసుపత్రి జాతీయ రహదారికి 8 కి.మీ దూరంలో ఉంది. చౌటుప్పల్ నుండి నల్గొండ వరకూ ఇదే ఆసుపత్రి ఉండడం వల్ల జాతీయ రహదారి మీద ఎన్ని ఆక్సిడెంట్లు అయినా రామన్న పేట ఆసుపత్రికి వస్తారు. కావున దీనిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలి. చిట్యాల, మోత్కూరు, నఖరేకల్లు మండలాలలో, పరిసర ప్రాంతాలలో దాదాపు 150 గ్రామాలు పాము కాటుకు గురైన వారు ఈ ఆసుపత్రికే వస్తారు. అక్కడ దానికి సంబంధించిన మందులు లేవు. తీవ్రమైన ఇబ్బందులను రోగులు ఎదుర్కొంటున్నారు. రోజుకు 70 నుండి 100 మంది ఇన్ పేషంట్స్ జాయిన్ అవుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయడం వల్ల దాదాపు 150 గ్రామాలకు ఇది ఉపయోగపడుతుంది. జాతీయ రహదారి ప్రక్కన ఉండడం వల్ల ట్రాన్స్‌పోర్టేషన్ సులభంగా ఉంటుంది. కావున దీనిని దృష్టిలో పెట్టుకొని 100 పడకల ఆసుపత్రిగా త్వరలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి)ః అధ్యక్షా, కొత్తగా ఏరియా ఆసుపత్రులను, పిహెచ్‌సిలను తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా కొన్ని పిహెచ్‌సి సెంటర్లను తీసుకున్నారు. వాటికి స్థలాలకు సంబంధించి సమస్య ఉంది. ఏదో కారణం వల్ల ఆలస్యం అవుతోంది. నా నియోజక వర్గంలో రెండు ఏరియా ఆసుపత్రులు వచ్చాయి. 1. రాయచోటిలో 50 పడకల ఆసుపత్రి, లక్కిరెడ్డిపల్లిలో 30 పడకల

ఆసుపత్రి. అందులో కొన్ని పిహెచ్‌సిలను తీసుకోవడం జరిగింది. అవి త్వరగా టేకప్ చేస్తే బాగుంటుంది. ఇంతకుముందు ఉన్న వాటికి స్టాఫ్‌ని అలాట్ చేయలేదు. సబ్ సెంటర్స్‌ని కొన్ని కొన్ని పెట్టారు. అవి కూడా రెవెన్యూ వారితో కోఆర్డినేట్ చేసుకొని త్వరగా ఫైనలైజ్ చేస్తే బాగుంటుంది. స్థలాల సమస్య అని తప్పించుకోవడం జరుగుతోంది. కాబట్టి రెవెన్యూ, హెల్త్ డిపార్ట్‌మెంట్స్‌తో కోఆర్డినేట్ చేసుకొని త్వరగా కన్సిడర్ చేస్తే బాగుంటుంది. 1,2 పిహెచ్‌సిలు అవసరం ఉన్నాయి. వాటికి సంబంధించి మంత్రిగారి దృష్టికి తీసుకువెళతానని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

డా.వి.ఎం. అబ్రహం (అలంపూర్)ః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో సర్జన్స్, గైనకాలజిస్ట్‌లు, పిడియాట్రీషన్, అనెస్థటిస్ట్ తప్పకుండా ఉండాలి. చాలా వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒకవేళ సిహెచ్‌సిలలో డాక్టర్లు లేకపోవడం, పీడియాట్రీషన్, సర్జన్‌లు లేకపోవడం వల్ల వారు అక్కడ నుండి హయ్యర్ సెంటర్‌కి వెళ్లాలంటే ఇబ్బంది. గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది బీదవారున్నారు. ప్రత్యేకంగా అలంపురం నియోజకవర్గంలో సిహెచ్‌సిలో డాక్టర్ల కొరత ఉంది. అక్కడ అంబులెన్స్ లేదు. ఏదయినా కేసు క్రిటికల్‌గా ఉంటే వేరే చోటకి పంపించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎమర్జెన్సీ మెడిసిన్స్ పాము కాటు, తేలు కాటు, కుక్క కాటు, గుండెపోటు మొదలైన వాటికి పిహెచ్‌సి, సిహెచ్‌సిలలో ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పుడు ముఖ్యమైన సమస్య ఏమిటంటే, హెల్త్ సెంటర్లు ఉన్నాయి, డాక్టర్లను ఇస్తున్నామన్నారు. కాని వారికి అక్కడ రెసిడెన్స్ లేదు.

ఉ.10.10

కాబట్టి, డాక్టర్స్ వేరే ప్లేసెస్ నుండి వస్తున్నారు, వెళుతున్నారు. ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, కమ్యునిటీ హెల్త్ సెంటర్ చిన్న ప్లేసెస్‌లో ఉన్నాయి. అక్కడ వారికి రెసిడెన్స్ లేకపోతే వారెట్లా ఉంటారు. డాక్టర్స్‌కి రెసిడెన్స్‌లు ఏర్పాటు చేస్తే, 24 గంటలు అవైలబుల్‌గా ఉంటారు. రోగులకు ఇబ్బంది ఉండదని మంత్రి గార్కి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. నర్సింహులు (తుంగతుర్తి):అధ్యక్షా, నా నియోజకవర్గంలో తుంగతుర్తిలో హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి ఉంది. ఇక్కడ ఐదు మంది డాక్టర్లు ఉండాలి. కానీ ఒక్క డాక్టర్ కూడా లేరు. ఎవరైనా రోగులు వస్తే నర్సులే మందులు రాస్తున్నారు. రోగులు బయటకు వెళ్లి కొనుక్కోవడం జరుగుతోంది. ఔట్ సోర్సింగ్ ద్వారా ఇద్దరు డాక్టర్స్‌ని ఇస్తామని మంత్రి గారు చెప్పారు. కానీ ఇవ్వలేదు. ప్రభుత్వం డాక్టర్స్‌ని ఇవ్వకుండా ఉంటే, ఆసుపత్రులు ఏ విధంగా పనిచేస్తాయని అడుగుతున్నాను. ప్రభుత్వాసుపత్రులకు ఎస్.సి., ఎస్.టి.లు పేదవారే వస్తారు. వారికి మందులు వ్రాసి ఇచ్చే పరిస్థితి లేదు, మందులు ఇచ్చే పరిస్థితి

లేదు. తుంగతుర్తి ఆసుపత్రిలో ఉండే డాక్టర్స్‌ని కూడా డెప్యుటేషన్‌పై బయటకు పంపించారు. ఈ ఆసుపత్రిలో డాక్టర్స్‌ని ఎప్పటి వరకు నియమిస్తారని అడుగుతున్నాను.

శ్రీమతి ఎ.ఉమా మాధవరెడ్డి (భువనగిరి): అధ్యక్షా, బీబీనగర్‌లో గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2006వ సంవత్సరంలో నిమ్స్ ఆసుపత్రి బ్రాంచ్‌ని పెడతామని, ఫౌండేషన్ వేసి 2009 ఎన్నికల కంటే ముందు దాన్ని ప్రారంభించి, పది రోజుల్లోపు అవుట్ పేషంట్ వార్డ్ ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది. అది ఇంతవరకు ప్రారంభించక పోగా.....

మిస్టర్ స్పీకర్ : అమ్మా ఆ సబ్జక్ట్‌కి సపరేట్ మంత్రి గారు ఉన్నారు. ఆ క్వశ్చన్ తరువాత ఉంది. డి.ఎల్. రవీంద్రారెడ్డి గార్కి ఈ ప్రశ్నతో సంబంధం లేదు. ఔనా.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి : 'నిమ్స్' నాకు సంబంధం లేదు.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి : అధ్యక్షా, భువనగిరి హెడ్ క్వార్టర్స్‌లో వంద పడకల ఆసుపత్రి ఉంది. అక్కడ సరైన వసతులు లేవు. డాక్టర్స్, మందుల కొరత ఉంది. భువన గిరి ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్‌గా కూడా అయినందున ఈ వంద పడకల ఆసుపత్రిగా ఉన్న దీన్ని మరో 50 పడకలకు పెంచే అవకాశం ఉందా? ఆసుపత్రి మార్చురీ జనావాసాల్లో ఉంది. కాబట్టి ప్రజలకు ఇబ్బంది అవుతోంది. దీన్ని ప్రక్కకైనా మార్చాలి. లేకపోతే ఆధునీకరించాలని కోరుతున్నాను. హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్లే మార్గంలో ఈ ఆసుపత్రే పెద్ద ఆసుపత్రిగా ఉన్నందున ఎక్కువ మంది డాక్టర్స్‌ని నియమించాలి. ఈ ఆసుపత్రికి ఉన్న అంబులెన్స్‌కి తరచుగా రిపేర్స్ వస్తున్నాయి. ఆసుపత్రి ఫండ్స్ నుండి రిపేర్స్ చేయించుకొంటున్నాం. కాబట్టి, కొత్త అంబులెన్స్‌ని మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! حیدرآباد میں جتنے Community Health Centres ہیں، سب خستہ حالت میں ہیں۔ وہاں پر نہ عمارتیں برابر ہیں اور نہ ان میں ڈاکٹرس موجود ہیں۔ جب ہماری پارٹی نے RTI Act کے تحت معلومات حاصل کیں تو معلوم ہوا کہ وہاں پر مرد حضرات کی 88 vacancies ہیں۔ کہیں پر بھی نہ پانی کی سہولت ہے، نہ electricity کی سہولت ہے، نہ ڈاکٹرس موجود ہیں اور نہ وہاں پر medicines ہیں، Community Health Centres صرف نام کے رہ گئے ہیں۔ اس کے علاوہ dilapidated buildings میں ان کو چلایا جارہا ہے۔ متعلقہ ارکانِ اسمبلی نے بارہا نمائندگی کی کہ ان کو اچھی عمارتوں میں منتقل کیا جائے، مگر اس پر بھی عمل آوری نہیں ہو رہی ہے۔ وہاں پر مریضوں کو بیٹھنے تک کے لئے جگہ نہیں ہے۔ تو میں آپ کے ذریعہ متعلقہ منسٹر صاحب سے گزارش کروں گا کہ Community Health Centres میں جتنے بھی vacancies ہیں، ان کو جلد سے جلد fill up کیا جائے، اور جو Community Health Centres خستہ عمارتوں میں کام کر رہے ہیں، ان کو اچھی عمارتوں میں منتقل کیا جائے تا کہ غریبوں کے علاج میں سہولت ہو سکے۔

శ్రీ ఉజ్జిని యాదగిరి రావు(మునుగోడు) : అధ్యక్షా, నా నియోజకవర్గం మునుగోడులో రెండు ఆసుపత్రుల్లో ఒకటి ఏరియా ఆసుపత్రి ఉంది. ఏడుగురు డాక్టర్స్ ఉండాలి. మర్రిగూడాలో ఒక్క డాక్టర్ కూడా లేడు. అలాగే నాంపల్లిలో ఇద్దరు డాక్టర్స్ ఉండాలి, ఒక్క డాక్టర్ కూడా లేడు. మందులు లేకపోతే కొనుగోలు చేసుకొంటాం, కానీ, డాక్టర్స్ లేకపోతే ఆసుపత్రికి రోగులెలా వస్తారు. ఈ ఆసుపత్రులకు మంత్రిగారు వెంటనే డాక్టర్స్‌ని నియమించాలి. పలుకుబడి గల డాక్టర్స్ డెప్యుటేషన్స్‌ని వేయించుకొని హైదరాబాద్, నల్గొండకు వెళ్లి ఉంటున్నారు. డాక్టర్స్ లేక ప్రజలు ఇబ్బందికి గురౌతున్నందున మంత్రిగారు వెంటనే డాక్టర్స్‌ని నియమించాలని కోరుతున్నాను.

శ్రీ ఆరేపల్లి మోహన్ (మానకొండూరు): అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి నియోజక వర్గానికి పి.హెచ్.సి, సిహెచ్.సి. ఏర్పాటు చేస్తున్న సందర్భంలో కరీంనగర్‌లో మానకొండూరు నియోజకవర్గంలో పి.హెచ్.సి. ఏర్పాటు గురించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపినప్పటికీ, ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతీ రాలేదు. మానకొండూరు నియోజకవర్గంలోని పి.హెచ్‌సి.ని సి.హెచ్.సి.గా చేయాలని ప్రతిపాదించడమైంది. అది ఏమైందని అడుగుతున్నాను. ఈ కొత్త సి.హెచ్.సి.లకు ఎప్పటిలోపు మంజూరు ఇచ్చి కంటిన్యూ చేస్తారని మంత్రి గార్ని అడుగుతున్నాను.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి : అధ్యక్షా, ప్రధాన ప్రశ్న 'రామన్న పేట – నకిరేకల్ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు సిబ్బంది కొరత, అలాగే 50 పడకల నుండి వంద పడకలుగా చేయాలని' కోరారు. గౌరవనీయులు లింగయ్య గారు, సుధీర్ రెడ్డి గార్లు రామన్నపేటలో 50 పడకల ఆసుపత్రి ఉంది, దాన్ని వంద పడకల ఆసుపత్రిగా చేయమని ఒక రిప్రజంటేషన్ ఇచ్చారు. దాని సాధ్యాసాధ్యాలు పరిశీలించి,

అవుట్ పేషంట్స్ ఎంత మంది వస్తున్నారు, ఇప్పుడున్న 50 పడకల ఆసుపత్రి ఎంత మేరకు ఉపయోగపడుతోంది, వంటి విషయాలు చూసిన తరువాత ఖచ్చితంగా ప్రభుత్వం తప్పకుండా అక్కడ అవసరమంటూ ఉంటే, రామన్నపేటలో 50 పడకల నుండి వంద పడకల ఆసుపత్రిగా, అలాగే నకిరేకల్‌లో ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రి ఉంది. దీనికి సంబంధించి కూడా ఇద్దరు సభ్యులు ఒక రిప్రజంటేషన్ ఇచ్చారు. దాన్ని కూడా 50 పడకల ఆసుపత్రి చేసే విషయాన్ని కోరారు. చాలా కాలం నుండి మనం పి.హెచ్.సి.లు, సిహెచ్‌సి లు ఓపెన్ చేసుకొంటూ వెళ్లాం. మీరు అనుమతిస్తే ఒక విషయం చెపుతాను. పటాన్ చెరువుకి సంబంధించి శాసనమండలిలో ఒక ప్రశ్న వచ్చింది. వంద పడకల ఆసుపత్రి 2006లో మంజూరైంది. అక్కడ అవుట్ పేషంట్స్ సంవత్సరానికి వెయ్యి మంది మాత్రమే వస్తున్నారు. అందుకని నేను ఏమనుకొంటున్నానంటే, వైద్య విధాన పరిషత్‌కు సంబంధించిన కమ్యునిటీ హెల్త్ సెంటర్స్ గానీ, లేక డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కంట్రోల్లో ఉన్న కమ్యునిటీ హెల్త్ సెంటర్స్ గానీ, ఒక ఫెసిలిటీ సర్వేలో వచ్చాయి. ఆ సర్వే ప్రకారం మౌలిక వసతులు ఎక్కడ ఉన్నాయన్నది చూడాలి. ఉదాహరణకు పటాన్ చెరువులో మౌలిక వసతులు ఉన్నాయి. ఆ ఆసుపత్రి ఇక్విప్‌మెంట్ కోసం ఆగిపోయింది.

ఉ.10.20

కేవలం ఒకటిన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పూర్తి స్థాయిలో దానిని అమలుచేయవచ్చు. ఇవన్నీ పరిశీలించడానికి ఒక్కొక్క జిల్లాకు జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని హైదరాబాదు నుంచి పంపించి జిల్లా కోఆర్డినేటర్, డిఎంహెచ్‌వో ముగ్గురు కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కడెక్కడ డాక్టర్ల కొరత ఉంది, డాక్టర్లు ఉన్న చోట మౌలిక సదుపాయాలు లేని ఆరోగ్య కేంద్రాలు అన్నింటినీ ఫెసిలిటీ సర్వే చేసి నివేదిక ఇవ్వడం జరిగింది. త్వరితగతిన డిఎఫ్ఐడి నిధులను వెచ్చించి ఆ ఫెసిలిటీ సర్వే నివేదికలోని అంశాలను పరిష్కరించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తమరు అనుమతిస్తే గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు.

గౌరవసభ్యులు డా.అబ్రహాం గారు నవ జాత శిశువుల ప్రత్యేక శ్రద్ధ గురించి ఉప ప్రశ్న అడిగారు. అందుకోసం ఇప్పటికే 65 కోట్లు మెడికల్ అండ్ హెల్త్ మౌలిక సదుపాయల సంస్థకు ఇవ్వడం జరిగింది. వారు ఇప్పటికే టెండర్లు పిలిచారు. నిన్ననే ఆ టెండర్లు తెరచి ఉంటారని అనుకుంటున్నాను. యంత్ర పరికరాలు వచ్చిన వెంటనే జిల్లాలలో డాక్టర్ల పోస్టుల భర్తీ కోసం ప్రకటన ఇవ్వడం జరుగుతుంది. డా.జయప్రకాశ్ గారు ఒక చక్కటి సలహా ఇచ్చారు. ఆరోగ్య కమీషనర్ పరిధిలో 187 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. అలాగే వైద్య విధాన పరిషత్ కమీషనర్ పరిధిలో 60 ఏరియా ఆసుపత్రులు, 20 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. 2001 లెక్కల ప్రకారం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల ప్రకారం 409 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కావాలి. వాటిని కొత్తగా ప్రారంభించడానికి మరియు

ప్రస్తుతమున్న ఆసుపత్రులలో వసతులు మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాం. అలాగే డా.జయప్రకాశ్ గారు డాక్టర్ల ఖాళీల గురించి అడిగారు. నా దగ్గరున్న సమాచారం మేరకు 252 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండా ప్రతి సంవత్సరం 400 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సర్వీసు ఓన్డ్ డాక్టర్లు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడానికి వెళుతుంటారు. దానిని పి.జి. లీన్ అని భావించి వాటిని ఫిలప్ చేయడానికి కాంట్రాక్టు పద్ధతి మీద జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. వారు నోటిఫికేషన్ కూడా జారీ చేశారు.

గౌరవసభ్యులు శ్రీమతి ఉమా మాధవ రెడ్డి గారు భువనగిరి నిమ్స్ గురించి అడిగారు. ఆ అంశంపై సమాధానం కావాలంటే ప్రత్యేకంగా ప్రశ్న వేయాల్సి ఉంటుంది. భువనగిరిలో మార్చురీకి సంబంధించి ఆధునీకరించవలసిన అవసరముంది. దానిని పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముద్దుకృష్ణమ నాయుడు గారు నగరిలో డాక్టర్ పోస్టుల ఖాళీల గురించి మాట్లాడారు. అక్కడ డాక్టర్ పోస్టులు ఏమీ ఖాళీగా లేవు, పూర్తి స్థాయిలో డాక్టర్లున్నారు. దయాకర్ రావు గారు పాలకుర్తి పిహెచ్‌సి అప్‌గ్రేడేషన్ గురించి అడిగారు. అలాగే అక్కడ పోస్టుమార్టం రూం గురించి కూడా అడిగారు. పోస్టుమార్టం రూం లేనందువలన అక్కడ పోస్టుమార్టం చేయడం లేదు. శ్రీ లక్ష్మీనారాయణ గారు మేల్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ల గురించి అడిగారు. ఈ అంశం మొన్నటి వరకు సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. ఈ మధ్యనే సుప్రీం కోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు అందిన వెంటనే కోర్టు ఆదేశాల ప్రకారం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ చిరుమర్తి లింగయ్యః అధ్యక్షా, రామన్నపేట మండల ఆసుపత్రికి ప్రతి రోజూ చుట్టుపక్కల ప్రాంతాలు, గ్రామాల నుంచి వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. అక్కడున్న డాక్టరు రోగులను సరిగా చూడకుండా నల్గొండ, భువనగిరి ఆసుపత్రులకు పంపిస్తుంటాడు. నేను అక్కడ నిత్యం విజిట్ చేస్తుంటాను. ఆ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరముంది. ఇంతకు ముందు మంత్రి గారు పటాన్‌చెరు ఆసుపత్రి గురించి చెప్పిన సమాధానం లాగా ఈ ఆసుపత్రి గురించి కూడా వారికి తప్పుడు సమాచారం అంది ఉంటుంది. ఆ ఆసుపత్రిలో ఎప్పుడు 100 మంది ఇన్‌పేషెంట్లు తప్పనిసరిగా ఉంటారు. అందుకే ఆ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతున్నాను.

డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు లింగయ్య గారికి నేను ఇంతకు ముందే చెప్పాను. ఖచ్చితంగా వారి సూచనల మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి 30 పడకల నుంచి 50 పడకల వరకు, 50 పడకల నుంచి 100 పడకల వరకు అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుంది. నర్సింహులు గారు తుంగతుర్తి ఆసుపత్రిలో అయిదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరంటున్నారు. నేనింతకు ముందే చెప్పినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి 250 డాక్టర్ల పోస్టులు ఖాళీగా

ఉన్నాయి. అలాగే వైద్య విధాన పరిషత్ ఖాళీలు కూడా ఉన్నాయి. వాటి భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. నోటిఫికేషన్ ద్వారా త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుంది. అలాగే నోటిఫికేషన్‌కు స్పందించి ఎవరైనా డాక్టర్లు ముందుకు వచ్చి స్థానిక కలెక్టర్లను సంప్రదిస్తే వారికి పోస్టింగ్స్ ఇవ్వడం జరుగుతుంది. చెన్నూరు ఆసుపత్రి బిల్డింగ్ కట్టారు కానీ ఆ స్థలం పిహెచ్‌సికి మంజూరు చేసిన స్థలం కాక వేరే చోట కట్టారు. ఆ విషయాన్ని త్వరిగతగిన పరిష్కరించే ప్రయత్నం చేస్తాం.

## పర్యాటక ప్రదేశంగా కోరింగా అటవీ ప్రాంతం

ప్రశ్న నెం .78(5155)

శ్రీ కె.కన్నబాబు (కాకినాడ-రూరల్) - పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి దయచేసి ఈ కింది విషయములు తెలిపెదరా;

అ) రాష్ట్రంలో, ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటక ఆకర్షక ప్రాంతాలుగా అభివృద్ధి చేయుటకు గుర్తించిన కొత్త ప్రాంతాల వివరములెవ్వి;

ఆ) కోరింగా అటవీ ప్రాంతాన్ని పర్యాటక ఆకర్షక ప్రదేశంగా అభివృద్ధి చేసే ప్రణాళికలేమైనా ఉన్నవా;

ఇ) అయినచో, ఆ వివరములెవ్వి;

ఈ) పర్యాటక రంగం ద్వారా ప్రస్తుతం ఎంత మందికి ఉపాధిని కల్పిస్తున్నారు?

**యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత కుమార్):**

అ) తూర్పు గోదావరి జిల్లాలోని 5 ప్రాంతాలతో సహా పర్యాటకాభివృద్ధి కోసం 21 కొత్త పర్యాటక ప్రాంతాలను గుర్తించడమయింది.

ఆ) అవునండీ. ప్రభుత్వం, 2011-12 సంవత్సరానికి కొరింగా అటవీ ప్రాంత అభివృద్ధి అంశాన్ని ప్రాధాన్యతా జాబితాలో చేర్చింది.

ఇ) రూ.625.00 లక్షల అంచనా మొత్తంతో కొరింగా వద్ద ఎకో-పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని ఏపిటిడిసి ప్రతిపాదించింది. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.520.00లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.100.00లక్షలు డిపిఆర్‌ను రూపొందించడమవుతున్నది.

ఈ) ఏపిటిడిసి ద్వారా 1910 మంది వ్యక్తులు ఉపాధి పొందారు. పిపిపి ప్రాజెక్టుల ద్వారా యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖలోని పిఎంయు విభాగం 1600 మందికి ఉపాధిని కల్పించడమయింది.

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలోని ప్రాంతాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేయడానికి చాలా అవకాశాలున్నవి. ఒక పక్క తీరప్రాంతం మరొక పక్క కోనసీమ ఇంకోవైపు ఏజెన్సీ మరియు ప్రసిద్ధి చెందిన దేవాలయాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలోనే ఈ జిల్లాను పర్యాటక పరంగా ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందనే భావన జిల్లా ప్రజల్లో ఉంది. ఈ రాష్ట్రంలో ఏ ఇజాలు లేవు, టూరిజం మాత్రమే ఉంది. టూరిజంను అభివృద్ధి చేస్తే మేలు జరుగుతుందని నా భావన. కాకినాడ తీర ప్రాంతం చాలా పెద్దగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క బీచ్ కూడా లేదు. దానికి కారణం అక్కడున్న మొత్తం భూములన్నీ పోర్టుకు, సెజ్‌లకు ఇవ్వడం వలన బీచ్ పార్క్ కూడా లేని పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఇవన్నీ ఇంతకు మునుపే గౌరవ మంత్రివర్యులకు తెలియపరచడం జరిగింది. దానిపైన ఆయన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అక్కడున్న కోరింగా మడ అడవులు ఆసియాలోనే అతి పెద్ద మడ అడవులు. గతంలో కూడా మంత్రివర్యులు వసంతకుమార్ గారు అక్కడ పర్యటించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసినట్లయితే ఆ ప్రాంతాన్ని మనం ఎక్కడో విదేశాల్లో చూసినట్లుగా ఉంటుందని వారు భావించడం జరిగింది. కాబట్టి ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే ఎంతో మేలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఉ.10-30

ఈ ప్రణాళికలను త్వరగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా చాలా దేవాలయాలున్నాయి. కాకినాడలోని బావనారాయణ గుడి, పెద్దాపురం, పిఠాపురంలోని దేవాలయాలు, అన్నవరం దేవస్థానాన్ని కూడా టెంపుల్ సర్క్యూట్‌లో చేర్చవలసిన అవసరం ఉంది. వాటిని టూరిజమ్ సర్క్యూట్‌లోకి తెచ్చే అవకాశాలున్నాయా?

శ్రీ వట్టి వసంత కుమార్ః గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు కోరంగి వైల్డ్ లైఫ్ sanctuary అనేది చాలా పెద్ద పర్యాటక వన్యప్రాణి సంరక్షణాలయాం. సుమారు 300 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఇది అతి సుందరమైన పర్యాటక ప్రదేశము. దాని కోసం పర్యాటక మార్గదర్శక కేంద్రం, పర్యాటక సమాచార కేంద్రం, వ్యూ టవర్స్, పర్యాటక సంగ్రహాలయం, కమ్యూనిటీ సెంటర్సు, కనెక్టివిటీ, వాహనాలు నిలుపు స్థలం, ల్యాండ్ స్కేపింగ్, పడవలు, త్రాగునీటి సౌకర్యం, చెత్త శుభ్రపరిచే విధానం మొదలైన వాటి కోసం రు.620 కోట్ల అంచనాలతో టేకప్ చేయడం జరుగుతుంది. వారు తూర్పు గోదావరి జిల్లాలో ఎకోటూరిజమ్, టెంపుల్ టూరిజమ్‌కు అనువుగా ఉంటుందని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాలో సామర్లకోట, సర్పవరం, పిఠాపురం, ద్రాక్షారామం, మరిడమ్మ దేవాలయం-పెద్దాపురం మొదలైన వాటిని మౌలిక కల్పనల నిమిత్తం ఇప్పటికే ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ కె. కన్నబాబుః బీచ్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి టూరిజమ్ పరంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంతకుమార్ః కాకినాడ ప్రాంతంలో ఉన్న బీచ్ అతి పొడవైనది, అతి సుందరమైనది. దురదృష్ట వశాత్తు ఇప్పటి వరకూ ఆ బీచ్‌ను అభివృద్ధి చేయడానికి చర్యలేమీ తీసుకోలేదు. ఈ మధ్యకాలంలో నేను చూసి, కొంత ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కలెక్టరుగారికి ఆదేశాలివ్వడం జరిగింది. 30 ఎకరాలు ఐడెంటిఫై చేశామని, మా డిపార్ట్‌మెంట్‌కు హ్యాండోవర్ చేస్తామని కలెక్టరుగారు ఈ మధ్యనే మెసేజ్ పంపారు. దానిని కూడా మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాము.

## పరిగి నియోజకవర్గంలో మిని స్టేడియం

ప్రశ్న నెం .79 (4952)

Sri K. Harishwar Reddy (Parigi) - Will the Minister for Tourism and Culture, Youth Services and Sports be pleased to state:

a) Whether there are any proposals to construct mini stadia at Constituency level in the State,
b) Whether any funds will be allocated for the construction of mini stadium in Parigi Constituency; and
c) .If so, the time by which the said funds will be released?

**MINISTER FOR YOUTH ADVANCEMENT, TOURISM AND CULTURE (SRI VATTI VASANTA KUMAR.):**

a) Yes Sir,
b) Yes Sir
c) As soon as the land alienation proposals and preparation of plans and estimates for construction of Mini Stadium are received.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః నేను అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు అవునండీ అని సమాధానం ఇచ్చారు చాలా సంతోషం . ఏ బడ్జెట్‌లో కూడా స్టేడియమ్స్‌కు, మినీ స్టేడి అయమ్స్‌కు గ్రామీణ ప్రాంత క్రీడలకు నిధులు కేటాయించ లేదు. ఈ సారి బడ్జెట్‌లో కేటాయించినందుకు చాలా సంతోషం . నిధులను ఎప్పుడు రిలీజ్ చేస్తారో తెలియదు. గ్రామంలో ఉన్న హైస్కూల్, కాలేజీలలో చక్కటి క్రీడాకారులు ఉన్నారు. 8 కోట్ల జనాభా ఉన్నా, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వపరంగా ఏమీ చేయడం లేదు. నేను రంగారెడ్డి జిల్లా పరిగిలో, పొన్నూరులో ఎమ్ఎల్ఎల, ఎమ్‌పిల ఫండ్సుతో ప్రతి మండల కేంద్రంలో మినీ స్టేడియమ్స్‌కు ల్యాండ్ ఇచ్చి పనులు మొదలు పెట్టాము. ఆ స్టేడియమ్సుకు నిధులు లేక సగంలో ఆగిపోయాయి. ఆ లిస్టు తెప్పించుకొని మంత్రిగారు చూస్తే బాగుంటుంది. గేమ్స్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉంది. గ్రామాలలోని

స్కూల్సులో గేమ్స్ పెట్టాలి. ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోవు. మేము వాళ్లను, వీళ్లను పట్టుకొని చేయవలసి వస్తుంది. ఎంతోమంది విద్యార్థులు, యువజనులు ఉన్నారు. క్రీడలకు డబ్బులు కేటాయించడం లేదు. మీరు మినీ స్టేడియమ్స్‌కు ఎంత డబ్బు ఇస్తున్నారు? దానికి ఎంత భూమి కావాలి? ఆ వివరాలన్నీ చెబితే దానికి తగ్గట్టుగా భూమి ఇస్తాము. మినిమమ్ రెండు లేక మూడు మినీ స్టేడియమ్స్ అయినా ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్ః గడచిన కొన్ని దశాబ్దాలుగా లేని విశిష్టతను ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. అనాదిగా నిర్లక్ష్యం చేసిన క్రీడారంగాన్ని అత్యంత ప్రాధాన్యతా రంగంగా గుర్తించి స్వతహాగా క్రీడాకారుడు అయిన మా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఈ సంవత్సరం క్రీడలకు రు.200 కోట్లు కేటాయించడం జరిగింది. అనేక సంవత్సరాలుగా అనేక ప్రభుత్వాలు క్రీడా ప్రాంగణాలకు ప్రతిపాదనలు చేపట్టడం, మంజూరు చేస్తున్నామని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్సు ఇవ్వడం, నిధులు విడుదల కాకపోవడం జరిగింది. కాని ఈ సంవత్సరం ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో ఒక మినీ స్టేడియం ఉండి తీరాలని, ఈ మూడు సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం రు.200 కోట్లు కేటాయించడం జరిగింది. కొన్ని స్టేడియమ్స్ రిపెయిర్స్, కన్‌స్ట్రక్షన్ అవసరమైన వాటికి మొదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే కొంత కన్‌స్ట్రక్షన్ జరిగి ఆగిపోయిన స్టేడియమ్స్‌కు రెండవ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్సు ఇచ్చి వివిధ కారణాల వల్ల టేకప్ చేయని స్టేడియమ్స్‌కు మూడవ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. మండల హెడ్ క్వార్టర్సులో మినీ స్టేడియమ్స్‌కు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించమని ముఖ్యమంత్రిగారు కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. మినీ స్టేడియమ్ కట్టాలంటే ఏడున్నర ఎకరాల భూమి కావలసి వస్తుంది. పెద్ద స్టేడియం కట్టాలంటే 12 నుండి 14 ఎకరాల భూమి కావాలి. వాటన్నిటిని పరిగణన లోనికి తీసుకొని జిల్లా కలెక్టర్సు మినీ స్టేడియమ్స్‌ని కట్టడానికి అనువుగా ఉండే ప్రదేశాన్ని సెలెక్ట్ చేసి అలియనేషన్ ప్రపోజల్సుతో మాకు ప్రతిపాదనలు పంపుతారు. వాటిని ప్రాధాన్యతా క్రమంలో వెంటనే టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః ఏ నియోజక వర్గంలో ఎంత డబ్బు ఇస్తున్నారు? ల్యాండ్ అవైలబుల్‌గా ఉన్న దగ్గర ఈ సంవత్సరం ఎన్ని ఇస్తారో క్లారిటీగా చెబితే బాగుంటుంది. ప్రపోజల్సు అలాగే ఉంటున్నాయి. మంజూరు చేసి మూడు సంవత్సరాలైనా పని జరగడం లేదు. దాని కోసం మీటింగు పెట్టమనండి. ఇంట్రస్టు ఉన్న వాళ్లు వస్తారు.

మిస్టర్ స్పీకర్ః కాన్‌స్టిట్యుయెన్సీ వైజ్ ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి మినిస్టర్ విల్ కాల్ ఫర్ ఎ మీటింగ్.

శ్రీ వట్టి వసంత కుమార్ః గౌరవ ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి ఒక ఉత్తరం వ్రాశారు. ఆయన నిన్ననే నాకు ఆ ఉత్తరం పంపారు. వారి స్వంత నియోజక వర్గం అయిన కుప్పంలో 2002లో ఒక మినీ స్టేడియమ్‌కు ఫౌండేషన్ స్టోన్ వేశామని, అది ఇప్పటి వరకు ముందుకు వెళ్లలేదని రాసారు.

ఉ.10.40

దీని నిమిత్తం కావలసిన నిధులను కేటాయించండని గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు లెటర్ పంపించారు. ఈ బడ్జెట్‌లో కేటాయించిన అమౌంట్ మీద వారికి విశ్వాసం ఉండ బట్టే, ఈ సంవత్సరం ఈ ప్రతిపాదన ఖచ్చితంగా కార్యరూపం దాలుస్తుందనే నమ్మకంతో ఈ లెటర్‌ను పంపించడం జరిగింది. నేను చాలా క్లారిటితో మాట్లాడుతున్నాను. ఎవరినీ అగౌరవపరచడానికి, వేలెత్తి చూపడానికి మాట్లాడడం లేదు. చాలా మంది గౌరవ శాసన సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు నాకు వినతి పత్రాలు ఇస్తున్నారు. వారు అడిగిన చోట, దానికి కావలసిన ప్రభుత్వ ల్యాండ్ లభ్యతను గురించి ముందు పరిగణనలోకి తీసుకుంటాము. ల్యాండ్‌కి సంబంధించి ఏ రకమైన లిటిగేషన్ లేకుండా దానిని జిల్లా కలెక్టరు ఈ స్టేడియం నిమిత్తం ఎలినేట్ చేయాలి. అటువంటి ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలి. కొన్ని ప్రోటో టైప్ మినీ స్టేడియమ్స్ డిజైన్ చేయబడుతున్నాయి. కోటిన్నర రూపాయల నుండి రెండు కోట్ల రూపాయలు ప్రతి మినీ స్టేడియంకి ఖర్చు పెడుతున్నాము. ఇటువంటివి లభ్యత ఉన్న వాటిని ప్రాధాన్యతలోకి తీసుకుంటున్నాము. ఇప్పటికే ఆల్‌రెడీ ఎగ్జిస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెజూవనేట్ చేయడం అనేది మొదటి ప్రాధాన్యత, సగంలో ఆగిపోయినవి కంప్లీట్ చేయడం రెండవ ప్రాధాన్యం, అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్స్ ఇచ్చి, ల్యాండ్ అవైలబిలిటీ ఉన్నటువంటి వాటిని తీసుకోవడం మూడవ ప్రాధాన్యత. ఎక్కడెక్కడైతే జిల్లా అధికార యంత్రారగం మాకు ఈ భూమిని అప్పజెప్పుతుందో వాటికి ఇవ్వడం అనేది తరువాత ప్రాధాన్యత.

## పి.హెచ్.సి.లలో సిబ్బంది మందుల కొరత

ప్రశ్న నెం. 75(5118)

సర్వశ్రీ /శ్రీమతి వై. శ్రీనివాస రావు (గురజాల), ఏ. అన్నపూర్ణ (ఆర్మూరు), కె.ఇ. ప్రభాకర్ (పత్తికొండ), కె. సూర్యనాగ సన్యాసి రాజు (చోడవరం), వై. ఎల్లారెడ్డి (నారాయణపేట్) – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. ప్రభుత్వ ఆసుపత్రులలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది, మౌలిక సదుపాయాలు, ఔషధాల కొరత కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, సదరు సమస్యలను అధిగమించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.డి.ఎల్ రవీంద్రారెడ్డి ):**

అ. లేదండి

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఏ. అన్నపూర్ణ : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు లేదండీ అని సమాధానం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మందుల కొరత, డాక్టర్ల కొరత ఎంత ఉందో మనకు తెలుసు. మొదటి క్వశ్చన్‌లోనే మనం మాట్లాడుకున్నాము. మన దగ్గర 2666 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గాను 1570 మాత్రమే ఉన్నాయి. ఈ ప్రభుత్వ కాలంలో ఇప్పటి వరకూ ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా పెట్టలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామ ప్రజలకి, గిరిజనులకు గడప గడపకు వైద్యాన్ని అందించాలని మండల హెడ్‌క్వార్టర్స్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్లను పెట్టుకోవడం జరుగుతోంది. ఈరోజు నిధులు లేక, వైద్యుల కొరతతో అవి నిర్వీర్యం అయిపోయి హాస్పిటల్స్‌కి వెళ్లాలంటే పేద ప్రజలు వెళ్లలేని పరిస్థితులలో ఉన్నారు. దీని పై ప్రభుత్వం ఖచ్చితంగా ఆలోచించాలి. 2002 జాతీయ విధానం ప్రకారం బడ్జెట్‌లో ఏడు శాతం నిధులు వైద్యానికి కేటాయించాలని చెప్పారు. ఈ ప్రభుత్వంలో, మొదటి నుంటి ఇప్పటి వరకూ అయిదు శాతం కంటే తక్కువ నిధులను వైద్య రంగానికి కేటాయించడం జరిగింది. అది దురదృష్టకరం. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పేద వాళ్లు, హరిజన గిరిజనులు వెళ్తారు. వారికి మందులు ఉండడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శాఖకు సంబంధించి నలభై శాతానికి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా తీసుకుంటున్నామని మంత్రి గారు చెప్పారు. ఆ విధంగా తీసుకున్నప్పటికీ వారికి జీతాలు సరిగ్గా ఇవ్వలేకపోవడం వల్ల వారు కొన్ని రోజులు పని చేసి మానేస్తున్నారు. కచ్చితంగా జీతాలిచ్చి, పని చేయండి అంటే డాక్టర్లు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. అధ్యక్షా, మీరు ఆ స్థానంలో ఉన్నప్పుడు, రెండు సంవత్సరాల క్రితం నేను ఇదే ప్రశ్నను అడిగాను. ఆర్మూరులో వైద్య విధాన పరిషత్ ఉంది. అక్కడ ఏడుగురు సిబ్బందికి గాను ఒక్కరే ఉన్నారు. హాస్పిటల్‌ను భారీగా నిర్మించారు. పోస్టులను భర్తీ చేయమని ఎప్పటి నుండో చెబుతున్నాను. నేను వెళ్లినప్పుడల్లా ఆ ఆసుపత్రిని విజిట్ చేస్తాను. నేను వెళ్తానని తెలిసి ఒక పేషెంట్‌ని తీసుకొచ్చి అక్కడ పడుకోబెడుతున్నారు. అక్కడ వైద్యులు, కావలసిన నిధులు లేకపోవడం వల్ల పేషెంట్స్ వెళ్లలేని పరిస్థితులలో ఉన్నారు. రిపీటెడ్‌గా నేను ఇదే ప్రశ్నను అడుగుతున్నాను. పేదల పట్ల అలసత్వం

చూపవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జాతీయ విధానం ప్రకారం ఏడు శాతం నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 104 సంచార ఆసుపత్రుల సేవలను రద్దు చేశారు. జూనియర్ డాక్టర్ల సమ్మె సందర్భంగా, రోగులకు ఇబ్బంది కలిగింది. వారు సమ్మె కాలంలో ఉన్నప్పుడు చాలా మంది ప్రాణాలు పోయాయి. కుక్క కాటుకి, పాము కాటుకి, మలేరియా, డెంగ్యూ జ్వరాలకు మందులు లేవు. ఒక ఎగ్జాంపుల్ చెబుతున్నాను. రెండు నెలల క్రింద ఆర్మూరు మండలం ఇసబెల్లి గ్రామంలో చిన్న పిల్లవాడు కుక్కకాటుకి గురై చనిపోయాడు. కుక్క కాటుకు మందులను స్థానికంగా పెడుతున్నామని ప్రభుత్వం చెబుతుంది. ఇది వాస్తవానికి విరుద్ధంగా ఉంది. ఎక్కడా మందులు లేవు. చాలా ఇబ్బంది కరమైన, ఆందోళన కరమైన పరిస్థితులున్నాయి. మంత్రి గారు ఈ విషయంలో సరైన ఏర్పాట్లను చేయాలని కోరుతున్నాను. సమస్యల గురించి నేను చెప్పడం జరిగింది. వైద్యుల కొరతను ఇమ్మీడియేట్‌గా తీర్చవలసిన అవసరం ఉంది. హరిజన, గిరిజన ప్రజానీకం అడుగుతున్న చోట ప్రైమరీ హెల్త్ సెంటర్లను పెడతారా అని ఈ సందర్భంగా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, ప్రధానంగా అన్నపూర్ణమ్మ గారు జాతీయ వైద్య విధానం ప్రకారం ఎన్ని పి.హెచ్.సిలు ఉండాలని అడిగారు. ఆ నార్మ్స్ ప్రకారం 1892 పి.హెచ్.సిలు ఉండాలి. ప్రస్తుతం మన రాష్ట్రంలో 1624 పి.హెచ్.సిలు ఉన్నాయి. 13th Finance Commission ద్వారా వారం రోజుల్లో 137 పి.హెచ్.సిలు కొత్తగా ఏర్పాటు కాబోతున్నాయి. వైద్యుల కొరత, మందుల కొరత ఉందని చెబుతున్నారు. మందుల కొరత ఎక్కడా లేదు. 2003-04 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 62 కోట్ల రూపాయలను మందులకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయించారు. ఈ సంవత్సరం 326 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి దాదాపు వంద కోట్ల రూపాయలను మనం కేటాయిస్తున్నాము. ప్రతి పిహెచ్‌సికి, ప్రతి మూడు నెలలకు ఒకసారి రెండు లక్షల రూపాయల మందులిస్తున్నారు. మందుల కొరత లేదు. వైద్యుల కొరత మాత్రమే ఉంది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత వెయ్యి మంది డాక్టర్లను రిక్రూట్ చేయడం జరిగింది. ఖాళీగా 252 పోస్టులను త్వరితగతిన భర్తీ చేస్తాము.

శ్రీమతి ఏ. అన్నపూర్ణ : అవుట్‌సోర్సింగ్ క్రింద డాక్టర్లను తీసుకుంటున్నామని చెబుతున్నారు. వారిని కరెక్ట్‌గా తీసుకుంటున్నారా? వారికి కరెక్ట్‌గా జీతాలు ఇవ్వకపోవడం వల్ల పని చేయలేకపోతున్నామని చెబుతున్నారు. వైద్యుల కొరత ఎక్కడుందో, అక్కడ అవుట్ సోరింగ్స్ క్రింద తీసుకుంటామని చెప్పి, వారికి ఇమ్మిడియేట్‌గా జీతాలిస్తామని, ఆ విధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, అవుట్‌సోర్సింగ్ విధానం కాదు. కాంట్రాక్ట్ క్రింద ఉంటుంది. కాంట్రాక్ట్ బేసిస్‌లో అపాయింట్ చేసుకోమని మేము ఆర్డర్స్ ఇచ్చాము. కాంట్రాక్ట్ విధానంలో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు చేయడం జరుగుతోంది. తరువాత రెగ్యులరైజ చేయడం జరుగుతుంది. అందుకని దాదాపు రెండు, మూడు నెలల లోపు 400 లీన్ పోస్టులను, 252 పోస్టులను భర్తీ చేయడం జరుగుతోంది.

MR. SPEAKER: Question Nos. 72(5127), 73(4594), 74(4748), 76(5072), 77(5230) and 80(4850) have been postponed at the request of the respective Members.

ఉ.10.50

## జీరో అవర్

శ్రీ ఇ. లక్ష్మీనారాయణః అధ్యక్షా, అన్ని ప్రతిభా పరీక్షల్లో నెగ్గి గత పదకొండు సంవత్సరాల నుంచి ఐకెపిలో సేవలు అందిస్తున్నటువంటి ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను. అంతే కాదు, ఐకెపి కింద కమ్యూనిటీ యాక్టివిస్ట్‌లుగా పనిచేస్తున్న వారు రాష్ట్ర వ్యాప్తంగా 36000 మంది ఉన్నారు. వారికి వేతనం పెంచే యోచన ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, నాగార్జున సాగర్ ఎడవ కాల్వ పరిధిలో ఉన్నటువంటి చెరువులను పూర్తిగా నింపవలసిన అవసరముంది. ఎందుకంటే ఎడమ కాలువకు ఇంకొక వారం రోజుల్లో నీరు ఆపివేసే అవకాశం ఉంది కాబట్టి మా నల్గొండ జిల్లాలోని మొదటి జోన్‌లోని చెరువులతో బాటు, పొరుగున ఉన్న కృష్ణా జిల్లాలోని చెరువులను కూడా నింపాల్సిన అవసరముంది. పశువులకు తాగడానికి కానీ, భూగర్భ జల మట్టం పడిపోకుండా ఉండడానికి సాగర్ నీటితో ఆయా చెరువులను నింపాలి. అందుకోసం రైతాంగం పదే పదే అధికారులను కోరుతున్నప్పటికీ కూడా చెరువులను నింపే విషయంలో ప్రభుత్వం చాలా అశ్రద్ధ చూపుతోంది. ఇరిగేషన్ అధికారులతోబాటు, రెవిన్యూ, పోలీసు విభాగాల సహకారంతో వారి పర్యవేక్షణలో మానిటరింగ్ చేసి ఎన్ని చెరువులను నింపడానికి అవకాశముందో వాటిని అన్నింటినీ నింపవలసిన అవసరముంది కాబట్టి నిర్థిష్ట కార్యక్రమం తీసుకొని చెరువులను నింపాలి. లేకపోతే రైతులకు, ప్రజలకు చాలా నష్టం జరుగుతుంది. ముఖ్యంగా మా నియోజకవర్గ పరిధిలోని ముదిమాణిక్యం, వజ్రాబాద్ మేజర్ల కింద చాలా చెరువులున్నాయి. అధ్యక్షా, నేను చెబుతున్న విషయాలు ఎవరైనా రాసుకుంటున్నారా సార్. ఇపుడు నేనేమి చెప్పానో చెప్పమనండి సార్.

MR.SPEAKER: There is an established procedure during the Zero-Hour. There are Officers from the Legislature Secretariat and Officers from the Government. They note down what the Hon'ble Members say. You get replies from the Government. We have a procedure.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, దయచేసి మా ఆవేదన అర్థం చేసుకుని తమరు ఆదేశించాలి.

MR.SPEAKER: We have an established procedure. Please do not entertain such doubts in your minds.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, అందుకని ఆయా మేజర్ల కిందనున్న చెరువులను నింపడానికి ఒక నిర్ధిష్టమైన కార్యక్రమం తీసుకొని నింపాలని కోరుతున్నాను. ఇపుడు కనుక నిర్లక్ష్యం చేస్తే, ఆ చెరువులను ఇపుడు నింపకపోతే తరవాత నింపడానికి అవకాశం లేదు. ఒక వారం రోజులు మాత్రమే సమయముంది కాబట్టి ఆ చెరువులను నింపడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ వి.రామకృష్ణబాబు (విశాఖపట్నం - తూర్పు)ః అధ్యక్షా, విశాఖపట్నం నగరంలో పోటీ పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇచ్చేవారు. ఈ స్టడీ సర్కిల్‌ను 2010 జనవరి నెలలో తీసివేయడం జరిగింది. పోటీ పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. దయచేసి ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్‌ను పునఃప్రారంభించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి (గనులు మరియు భూగర్భ శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీమతి టి.వనిత (గోపాలపురం)ః అధ్యక్షా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో లాటరీ పద్ధతి ద్వారా గత సంవత్సరం నుంచి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అయితే ఈ విధానం వల్ల తెలివైన విద్యార్థులు చాలా మంది సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది యావరేజ్ స్టూడెంట్స్‌కు సీట్లు వచ్చినా చదవలేకపోవడంతో ఆయా పాఠశాలల్లో పర్సంటేజ్ తగ్గిపోతుందని ప్రిన్సిపాళ్లు, టీచర్లు

వారి మీద వత్తిడి పెడుతున్నారు. అయితే పిల్లలను స్వేచ్ఛాయుత వాతావరణంలో చదివించాలి గానీ వత్తిడి పెట్టకూడదు. కానీ ఆ పాఠశాలల్లో అలా జరగడం లేదు. లాటరీ విధానంలో ప్రవేశాలు కేవలం సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మాత్రమే కల్పిస్తున్నారు. మిగిలిన ఆశ్రమ పాఠశాలల్లో ఈ విధానం లేదు. నేను కోరేదేమంటే అందరికీ విద్యను అందించాలి. మనం అనుకొంటున్న అందరికీ విద్య అనే కాన్సెప్ట్ ద్వారా అందరికీ సీట్లు కేటాయిస్తే బాగుంటుందని మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆయా పాఠశాలల్లో సీట్లు పెంచినట్లయితే, సెక్షన్లు పెంచినట్లయితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పేద విద్యార్థులు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు మాత్రమే అక్కడ చదువుకుంటారు. వారి జీవితాలను అదృష్టానికి వదలివేయకుండా వారి విద్యకు ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది కాబట్టి ప్రయారిటీగా ఈ అంశాన్ని తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి.రామాంజనేయులు (భీమవరం)ః అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం పట్టణం బాగా అభివృద్ధి చెందుతోంది. మా నియోజకవర్గ కేంద్రం కూడా కావడంతో భీమవరంలో ట్రాఫిక్ పెరగడంతో ప్రధాన సమస్యగా ఉంది. ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వం రూ.8 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మించింది గానీ ఆ రోడ్డు మధ్యలో రైల్వే లైన్ ఉండడం వల్ల బైపాస్ రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. ఆ ట్రాక్‌పై బ్రిడ్జి నిర్మించడానికి రైల్వే వారికి రోడ్లు, భవనాల శాఖను రూ.7 కోట్లు చెల్లించాలని అడిగారు. రోడ్లు, భవనాల శాఖ రూ.7 కోట్లు చెల్లించినట్లయితే ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది కాబట్టి దీని విషయమై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

డా.జి.కుతూహలమ్మ (గంగాధర నెల్లూరు)ః అధ్యక్షా, ఇపుడే గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి గారు రాష్ట్రంలో 1300 పిహెచ్‌సిలు ఉన్నాయని చెప్పారు. కానీ 1800 ఉండాలి కానీ 1300 మాత్రమే ఉన్నాయి. ఇంకా 350 పైన ఉన్నాయి కాబట్టి వాటిలో వైద్యాధికారుల నియామకాలు జరుగుతున్నాయని చెప్పారు. 1300 పిహెచ్‌సిలకు అనుబంధంగా ప్రతి పిహెచ్‌సికి 5 నుంచి 10 వరకు సబ్ సెంటర్స్ ఉన్నాయి. ఈ సబ్ సెంటర్లు అన్నీ కూడా ప్రభుత్వ భవనాలలో లేవు, ప్రైవేట్ భవనాలలో ఉన్నాయి. ఆ భవనాలు కూడా కూలిపోయే స్థితిలో ఉన్నాయి. ఇటీవల సికింద్రాబాద్‌లో ఒక పాత భవనం కూలిపోవడంతో దాని కింద

పడి చాలా మంది చనిపోయారు. పల్లె ప్రాంతాలలో సబ్‌సెంటర్లకు ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మిస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అన్ని ప్రశ్నలను గనుల శాఖ మంత్రిగారు రాసుకుంటున్నానని చెప్పారు, వారు రాసింది లేదు, పెట్టింది లేదు. అవన్నీ గనుల కింద భూస్థాపితం అయినట్లుగా అవుతాయి. గనుల మంత్రి గారు కాకుండా ఇంకొక మంత్రి గారి చేత మా ప్రశ్నలకు సమాధానం ఇప్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Let me assure Kutuhalamma garu that replies to all the mentions made during Zero-Hour have, already, been sent to the concerned Members. Now, also, replies will be sent to the Members. There is an established procedure and we follow that procedure.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు గనుల కింద పడిపోవు. సంబంధిత మంత్రిగారికి డీటైల్డ్‌గా చెప్పి ఆమె అడిగిన ప్రశ్నకు సమాధానం తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎం.బిక్షపతి యాదవ్ (శేరిలింగంపల్లి)ః అధ్యక్షా, జిహెచ్ఎంసి పరిధిలోని శివారు ప్రాంతాలన్నీ 30, 40 సంవత్సరాల క్రితం వరకు చిన్న చిన్న కుగ్రామాలే. అక్కడ వ్యవసాయం బాగా జరిగేది. ఆ గ్రామాలలోని చెరువులు, కుంటలలో నీరు తాగడానికి కూడా పనికివచ్చేది. ఈ రోజు పరిస్థితి ఏమిటంటే, హైదరాబాదు నగర పరిధి పెరగడం, చెరువులు, కుంటల చుట్టుపక్కల అపార్టుమెంట్లు, కాలనీలు రావడంతో ఆయా కాలనీల నుంచి మురుగునీరు చెరువులు కుంటలలోకి చేరడంతో వాటి నుంచి దుర్వాసన, దుర్గంధం రావడం, దోమలు విపరీతంగా ఉండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. మురుగునీరు ఆయా చెరువులు, కుంటలలో చేరడంతో భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయి. ఆ నీరు వాడుకోవడానికి కూడా వీలులేకుండా ఉంది. ఆ చెరువుల దగ్గర మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించి మురుగునీటిని శుద్ధి చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి తెలియజేయడం జరుగుతుంది.

ఉ.11.00

శ్రీ వి.యాదగిరి రావు (మునుగోడు) ః అధ్యక్షా, మునుగోడు నియోజక వర్గంలోని ప్రధానమైన రెండు ఆర్ అండ్ బి రోడ్లు నల్గొండ నుంచి చౌటుప్పల్‌కి వయా మునుగోడు ఒకటి, కనెగల్లు నుంచి మాల్ వయా చండూరు ఈ రెండూ రోడ్లు మా నియోజక వర్గంలో ప్రధానమైన రోడ్లు. వీటిని బిటి రోడ్లుగా చేసి దాదాపు 10 సంవత్సరాలు గడచి పోయింది. ఇవి లోబర్న్ అయ్యి గుంటలు పడి చండూరు మరియు

ధోనిపావల మధ్య రెండు యాక్సిడెంట్స్ అయ్యి ఇద్దరు బైకుల మీద నుంచి పడి చనిపోయారు. దాదాపుగా 9 ఇంచులకు పైన లోబర్న్ అయ్యింది. ఆ మండల హెడ్ క్వార్టర్స్‌లోని దాదాపు 500 మంది ప్రజలు ఈ రోడ్డు నిర్మాణానికై ధర్నా చేసారు. రోడ్డు అంతా గుంతలు పడిపోవడం వలన ఆర్టీసీ అధికారులు కూడా సంబంధిత శాఖ వారికి లేఖ రాశారు. కానీ ఇంత వరకూ నిధులు మంజూరు కాలేదు. కాబట్టి కనీసం రేపటి బడ్జెట్ ప్లాన్‌లోనైనా ఈ సంవత్సరం ఈ రెండు రోడ్లను బాగు చేయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రి గారికి తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ నక్కా ఆనందబాబు (వేమూరు)ః థాంక్యూ సార్. 2009 వ సంవత్సరం అక్టోబర్‌లో వరదలు వచ్చాయి. ఆ వరదల్లో 5 జిల్లాలు నష్టపోతే అందులో గుంటూరు జిల్లాలోని నా నియోజక వర్గమైన కొల్లూరు మండలం పూర్తిగా నష్టపోవడం జరిగింది. కొల్లూరు మండలంలో లంక గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ రైతాంగానికి అందవలసిన ఇన్‌పుట్ సబ్సిడీ పూర్తిగా అందలేదు. ఆ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో రెవెన్యూ యంత్రాంగం అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వారికి అక్కడున్న స్థానిక ప్రజా ప్రతినిధులు కంప్లైంటు చేయడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి గారు గుంటూరుకి వచ్చినప్పుడు రెవ్యూ మీటింగులో ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అయినా ఇప్పటి వరకూ ఆ నివేదిక బయట పెట్టలేదు. దానిమీద ఏ చర్యలూ తీసుకోలేదు. ఇప్పటికే 600 మందికి పైగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందాల్సి ఉంది. కాబట్టి తక్షణమే దాని మీద స్పందించి ఆ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుని రైతాంగానికి అందించాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీని అందించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (వైద్యవిద్యాశాఖామంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): جناب اسپیکر صاحب! جس مسئلہ پر میں بات کرنا چاہ رہا ہوں، اس کے لئے مجھے تھوڑا سے وقت چاہئے۔ DSC امتحانات کے اندر جو اردو میڈیم اسکولس ہیں، 2006ء سے پہلے جتنے بھی reserved seats رہتے تھے، وہ تمام نشستیں de-reserve کئے گئے، اور SC/ST/BC کے سلسلہ میں کوئی اردو ٹیچرس نہیں آتے تھے، تو ان کو de-reserve کرکے open category میں fill-up کیا جاتا تھا۔ 2006ء کے بعد سے آج تک وہ مخلوعہ جائیدادیں as it is پڑے ہوئے ہیں۔ تو اردو میڈیم کے طلباء نے DSC امتحان لکھا، وہاں پر SC/ST candidates نہ آنے کی وجہ سے، seats کو de-reserve کرکے open category میں کرنا چاہئے تھا، اس کام کو آج تک نہیں کیا گیا۔ تو اس طرح سے ان کا مستقبل داؤ پر لگا ہوا ہے۔ ہم نے مجلس اتحاد المسلمین کی جانب سے چیف منسٹر صاحب سے مل کر نمائندگی کی۔ چیف منسٹر صاحب نے کہا کہ ان امیدواروں کو TET لکھنا پڑے گا، تو ان کو de-reserve کرکے posting دی جائے گی۔ 2008ء کے امیدواروں نے TET exam بھی لکھا، لیکن اس کے باوجود بھی وہ مسئلہ جوں کا توں ہے۔ 2006ء میں جن لوگوں نے DSC exam لکھا، آج وہ over-aged ہو جا رہے ہیں، ان کو کل نوکریاں نہیں مل سکتیں کیونکہ ان کی عمر بہت زیادہ ہو جائے گی۔ تو یہ بہت سارے اردو میڈیم ٹیچرس کے مستقبل کا سوال ہے۔ اس کے اندر ہمیں صرف یہ جواب نہیں چاہئے کہ اس کو نوٹ کرلیا گیا ہے، بلکہ آپ متعلقہ منسٹر کو یہ direction دیجئے کہ ان کے ساتھ فوراً ایک میٹنگ طلب کی جائے، اور ان کا مسئلہ حل کیا جائے۔ ان لوگوں کے اندر بہت بے چینی ہے کہ 2006 اور 2008 میں DSC exam لکھنے کے باوجود چھ سال سے وہ بے روزگار ہیں۔ اردو کے posts سب خالی ہیں، کہیں پر بھی ٹیچرس نہیں ہیں۔ تو یہ ایک بہت اہم مسئلہ ہے، میں آپ سے یہ کہوں گا کہ آپ ایک میٹنگ منعقد کرنے کے لئے direction دیجئے تو آپ کی بہت مہربانی ہوگی۔ شکریہ۔

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: You please give in writing to the Secretary. He will pass it on to the Minister concerned for necessary action.

శ్రీ వి.శ్రీనివాసరావు (విజయవాడ - పశ్చిమ)ః అధ్యక్షా, గత సంవత్సరంలో మా విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో ఇంచుపేట నుంచి వన్‌టవున్ లోని పాతబస్తీ మొత్తం దాదాపు 48 గంటల పాటు మురుగు నీటిలో ఉండిపోవడం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఒక కమిటీని వేసి నివేదికను పంపించమని కోరడం జరిగింది. ఆ నివేదిక కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది.

నివేదిక వచ్చింది కాబట్టి తగు చర్యలు తీసుకుని కావలసిన నిధులు ఇచ్చి ఆ డ్రైనేజీ సమస్యను పూర్తిగా తొలగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ డి.నరేంద్ర కుమార్: సర్, ఒక్కఅవకాశం ఇవ్వండి, రెండే నిమిషాలు.

MR.SPEAKER: Only First Time Members are being given priority. I am assuring them.

శ్రీ కలిదిండి సూర్య నాగ సన్యాశి రాజు (చోడవరం)ః సార్, విశాఖ జిల్లా మా చోడవరం నియోజక వర్గంలో సాగునీటికి సంబంధించి చాలా తీవ్రమైన ఇబ్బంది ఉంది. కేవలం వర్షాధారం తప్ప ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు లేదు. రావుకాతం మండలం మేడివాడ చెరువు దగ్గర నుంచి పెద్దఏరు రైట్ ఛానల్ ద్వారా బుచ్చయ్యపేట టెయిల్ఎండ్ వరకూ కూడా ఇంతకు ముందే నోటిఫైడ్ ఆయకట్టు ఉన్నది. కాలువ కూడా తవ్వారు. కానీ దాన్ని సిమెంట్ లైనింగ్ చేయమని గతంలో ప్రజాపథం కార్యక్రమం జరిగినప్పుడు, మంత్రి గారు పొన్నాల లక్ష్మయ్య గారు వచ్చినప్పుడు కూడా అర్జీ ఇచ్చాం. సభలో కూడా అనేకసార్లు ప్రస్తావించాం. మంత్రి గార్ని కూడా కలిసి అర్జీలిచ్చాం. కానీ నేటి వరకూ కూడా ఆ సిమెంటు లైనింగ్‌కి సంబంధించి ఏ బడ్జెట్ ఎలకేషన్ గానీ, ఏ గ్రాంట్ ఇచ్చినా పని చేయడం లేదు. దాని వల్ల సుమారు 18, 19 గ్రామాలకు వేలాది ఎకరాలకు పంటలకు సాగు నీరు అందించే పరిస్థితి లేదు. కాబట్టి దయచేసి మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే పెద్దఏరు రైట్ ఛానల్ సిమెంట్ లైనింగ్ పూర్తి చేస్తే ఆ రెండు మండలాల్లో ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది. రైతులకు కూడా ఇది మేలు చేసే కార్యక్రమం అని ప్రభుత్వానికి తెలియచేసుకుంటూ దయచేసి ఈ బడ్జెట్‌లో మళ్లీ నిధులను ఇచ్చి ఆ పనిని చేస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

ఉ.11.10

శ్రీ జయమంగళ వెంకట రమణ (కైకలూరు)ః ధన్యవాదాలు సార్. ఈ రోజు మా కృష్ణా జిల్లాలో నా కైకలూరు నియోజక వర్గంలో డెల్టా మోడర్నైజేషన్ పేరు మీద కాలువలు సుమారు మూడు నెలలు

ఆపుచేయడం జరుగుతున్నది. కానీ మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మెట్ట ప్రాంతంలో ఏదైతే అప్ల్యాండ్స్ ఉన్నాయో అక్కడ బోర్లు పడతాయి. మా డెల్టా ఏరియాలో కనీసం బోర్లు కూడా పడవు. ఊట బావులుంటాయి. ఆ ఊట బావుల్లోని నీటిలో కూడా ఫ్లోరైడ్ ఉంటుంది. 16 నుంచి 30 శాతం salinity ఉంటుంది. కాబట్టి త్రాగడానికి నీరు లేక ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఇది పెద్ద ఇస్యూ కాబట్టి దీని మీద దృష్టి పెట్టవలసిన అవసరం మంత్రి వర్గానికుంది. మన పూర్వీకులు ఎవరైతే ఉన్నారో ఆ రోజు చిన్న, చిన్న చెరువులు తవ్వి ఆ చెరువుల్లోని నీటిని బిందెల ద్వారా, బక్కెట్ల ద్వారా, కడవల ద్వారా తెచ్చుకోవడం వలన ఆ నీరు మూడు నెలలు, నాలుగు నెలల వరకు సరిపోయేవి. వేసవి కాలంలో కూడా సరిపోయేవి. ఇప్పుడు మనకు OHSSRs ఏవైతే ఉన్నాయో వాటర్ ట్యాంకుల ద్వారా పంప్ చేయడం జరుగుతోంది. అయితే జన సాంద్రత బాగా పెరగడం వలన మనకు ఒక్క నెలకు కూడా ఆ నీళ్లు సరిపోవడం లేదు. మనకున్న హక్కు ప్రకారం సగటున ప్రతి రోజూ 40 లీటర్ల నీరు అందించాల్సిన అవసరముంటే, కనీసం 5 లీటర్లు కూడా త్రాగడానికి నీళ్లు అందించలేని పరిస్థితి వుంది కాబట్టి మంచి నీటి చెరువుల విస్తీర్ణం పెంచాలి. మంచి నీటి చెరువుల విస్తీర్ణం పెంచడమే కాకుండా జనాభాకి మనం ఏదైతే ఇందిరమ్మ ఇళ్ల కోసమో, మిగతా ఇళ్ల కోసమో భూ సేకరణ చేసి జనాభాను పెంచుకుంటూ, ఇందిరమ్మ ఇళ్లను పెంచుకుంటూ పోతున్నామో.. అప్పట్లో వెయ్యి మంది జనాభా వుంటే, ఇప్పుడు నాలుగు వేలు, ఐదు వేల మంది జనాభా వుంటున్నారు. మరి అదే స్థాయిలో మంచినీటి చెరువులు ఎందుకు పెంచడం లేదు? మంచినీటి చెరువులు పెంచడం మూలంగా జనాభాకు సరిపడా నీటి సౌకర్యం పెంచుకోవాల్సిన అవసరముంటుంది. అదేవిధంగా మనం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కళ్లకి మరుగుదొడ్లు అవసరమని చెబుతున్నాం. మరి ఆ మరుగుదొడ్లకు సరిపడా వాటర్ సప్లై చేయగలుగుతున్నామా, లేదా? ఆవిధంగా మనం ప్రతిష్టాత్మకంగా తీసుకుని, బహిరంగంగా బహిర్భూమికి వెళ్లడమనేది చట్టరీత్యా నేరమని మనం ప్రకటనలు చేస్తున్నాం గాని, దానికి తగ్గట్లుగా మనం మంచినీటిని ఎందుకు సరఫరా చేయలేకపోతున్నాం? ఆ టాయ్‌లెట్లకు సరిపడా నీటిని మనం సరఫరా చేయలేనప్పుడు, మరి బహిరంగంగా బహిర్భూమికి వెళ్లకుండా ఏ విధంగా చేస్తారు? అది ప్రభుత్వ వైఫల్యం కాదా అని మేము అడుగుతున్నాం.

శ్రీ కె. మురళీ మోహన్ః సార్, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట)ః అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం కొబ్బరి పంటకు గిట్టుబాటు ధర గురించి. వ్యవసాయ, హార్టికల్చర్ శాఖకు సంబంధించిన అంశమిది. మన రాష్ట్రంలో లక్ష హెక్టార్లకు పైబడి కొబ్బరి పంట వుంది. ఉభయ గోదావరి జిల్లాల్లో చాలా ప్రధానంగా వుంటుంది. అటువంటి కొబ్బరి తోటలకు సంబంధించి కొన్ని సంవత్సరాలుగా రైతులు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. 1996 తుఫాన్ నుండి నేటివరకు కూడా అనేక సమస్యలతోటి ఎర్రనల్లి తదితర

నష్టాలతోటి తోటలు అంతరించిపోయే ప్రమాదం కూడా నేడు మా ప్రాంతంలో చూస్తున్నాము. మాది కోనసీమ ప్రాంతం. కొబ్బరి ధర తక్కువగా వుండటం వల్ల రైతులు తోటలను కూడా తీసివేయడం మేం చూస్తున్నాం. అటువంటి కొబ్బరి పంటను కాపాడటం కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కాబట్టి దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. కొబ్బరి తోటలకు సంబంధించి రైతాంగమే కాదు, వ్యవసాయ కూలీలు, లక్షలాది మంది కొబ్బరి దింపు, ఒలుపు కార్మికులు అనేకమంది ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ జీవనోపాధిని కోల్పోతున్నారు. ఈ కార్మికులను, రైతాంగాన్ని ఆదుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా కొబ్బరికి మద్దతు ధర ప్రకటించడానికి, నాఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అవి కొనుగోలు చేయించుకోవాల్సిన అవసరముంది. గతంలో ఈ విధంగా నాఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేసి కొబ్బరి కొనుగోలు చేయడం ద్వారా, మద్దతు ధర పెరగడం వల్ల రైతాంగం కొంతవరకు ఊరట చెందారు. మరలా ఈ నాఫెడ్ కేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ కొబ్బరికి సరైన మద్దతు ధర వచ్చేలా చూడాలి. అంటే కొబ్బరికి ముడతలున్నాయని గ్రేడ్-1 కాకుండా గ్రేడ్- 2 ధర ఇస్తున్నారు. గ్రేడ్ - 1 ధరకు కొబ్బరి ధర నిర్ణయించి మా ప్రాంతంలో గతంలో మాదిరిగా అంబాజీపేట, రావులపాలెం, తాటిపాక, ముమ్మిడివరం ఇటువంటి అనేక ప్రాంతాల్లో కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోళ్లు జరిగేవి. అందువల్ల ఆలస్యం కాకుండా కొబ్బరి రైతాంగాన్ని, కొబ్బరి కూలీలను అదే విధంగా దింపు ఒలుపు కార్మికులను ఆదుకోవడం కోసం సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయ, హార్టీకల్చర్ శాఖా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఆర్.వెంకటరెడ్డి (ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖా మంత్రి): అధ్యక్షా, ఆల్‌రెడి కేంద్రానికి లెటర్ వ్రాయడం జరిగింది. అది వచ్చిన తరువాత ప్రత్యేకంగా కొన్ని మార్కెట్లు పెట్టి కొనుగోళ్లు జరపాలనే ఆలోచన కూడా వుంది. ఖచ్చితంగా చేస్తాం.

శ్రీ సి.హెచ్. ప్రతాప్‌రెడ్డి(షాద్‌నగర్): అధ్యక్షా ధన్యవాదాలు. నా కాన్‌స్టిట్యూయెన్సీలోని ఎన్.హెచ్.9 ని బిఓటి పద్ధతిలో జిఎంఆర్ వాళ్లు కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. వాస్తవంగా ఎలాంటి సర్వీసు రోడ్లు డెవలప్ చేయకుండా ఏదైతే 18 కి.మీ. రోడ్డును డెవలప్ చేశారో, దానిపైన వాస్తవంగా క్రాసింగ్స్ దగ్గర గాని, ఇతరత్రా చోట్ల లైటింగ్ వ్యవస్థ గాని, సిగ్నలింగ్ గాని, సర్వీసు రోడ్లు గాని ఎలాంటివి తయారు చేయకుండానే వారు బిఓటి ద్వారా రోడ్లు నిర్మించుకుని, టోల్‌గేట్లు ద్వారా పన్నులు వసూలు చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ రోడ్డు మీద నుండే వందలాది మంది వివిధ గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు దాటుతుంటారు. అక్కడ రోజూ రాత్రిళ్లు యాక్సిడెంట్లు అవ్వడం జరుగుతోంది. నేటివరకు సంవత్సరంలో దాదాపుగా 100 మంది చనిపోవడం జరిగింది, 200 మంది వికలాంగులు కావడం జరిగింది. కాబట్టి అక్కడ సిగ్నలింగ్

వ్యవస్థ అతి త్వరగా ఏర్పాటు చేయించి, కొంతమంది ప్రాణాలనైనా కాపాడాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు (మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు చెప్పి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి బంగారు ఉషారాణి(పాలకొల్లు)ః అధ్యక్షా, నాకు అవకాశమిచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు. ఈ రోజు మన రాష్ట్రంలో కొన్ని సంవత్సరాల తరబడి హైకోర్టులో కేసులు పెండింగులో వుండటం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రజల్లో కూడా ఒక అభిప్రాయం ఏముందంటే పది సంవత్సరాలైనా, ఇరవై సంవత్సరాలైనా కూడా హైకోర్టులో ఏ కేసులో కూడా తొందరగా జడ్జిమెంటు రావడం లేదని ఇబ్బంది పడుతున్నారు. ప్రజా పరిపాలనా విధానంలో చూస్తే, రెవిన్యూ కేసులు గాని, మున్సిపల్ కేసులు గాని ఇవన్నీ కూడా పది నుండి ఇరవై సంవత్సరాల పాటు పెండింగులో వుండటం వల్ల విజయవాడ, గుంటూరు లేదా పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒకచోట హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయమని ప్రజల తరపున కోరుతున్నాను. వీలైనంత త్వరగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి.వై.దాస్ (పామర్రు)ః అధ్యక్షా, నా కాన్‌స్టిట్యూయెన్సీ హెడ్‌క్వార్టర్స్‌లో దాదాపు 25000 మంది ప్రజలు నివసించే పరిస్థితుల్లో, ఇప్పటికే 3 సంవత్సరాలు గడిచిపోయింది. ఈ సమస్యని ప్రతి సంవత్సరం జీరో అవర్లో మీ నోటీసుకి తీసుకురావడం జరిగింది. అక్కడ ఈ రోజున అంతమంది ప్రజలు నివసించే పరిస్థితుల్లో ఒక పిహెచ్‌సి మాత్రమే వుండటం జరిగింది. నేను మొట్టమొదట రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో, అప్పటి ఆరోగ్య మంత్రి గారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. కనీసం 30 పడకల ఆసుపత్రి అన్నా అక్కడ కట్టండి. మా పామర్రు మీదుగా 214-ఏ మరియు నేషనల్ హైవే-9 క్రాసయ్యే పరిస్థితుల్లో ఆ రోడ్లపై అనేకమంది చనిపోవడం జరిగింది. ఈ మూడేళ్లలో నాకు తెలిసినంత వరకు 15, 16 మంది చనిపోయారు. ఆ సెంటరు నుండి ఇటు మచిలీపట్నం వెళ్లడానికి 40 కిలోమీటర్లుంది. ఇటు విజయవాడకు వెళ్లడానికి 50 కిలోమీటర్లు వుండే పరిస్థితుల్లో ఈ డిస్టెన్స్‌లో అక్కడికి వెళ్లేటటువంటి పరిస్థితులు లేక మార్గ మధ్యంలోనే ఆ పేషెంట్స్ చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గతంలో రెండు సార్లు నేను లిఖితపూర్వకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

మరొక్కసారి మీ ద్వారా ప్రభుత్వానికి నేను విన్నవించుకుంటున్నాను. కనీసం అక్కడ 30 పడకల ఆసుపత్రి పెట్టినా కొంత ఊరట కలుగుతుందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి మరొక్కసారి విన్నవించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మురళీ మోహన్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు (రాజమండ్రి – సిటీ)ః అధ్యక్షా, గోదావరి నదీ జలాల కాలుష్యం గురించిన అంశమిది. అమృత జలాలైన గోదావరి జలాలు వివిధ పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాల వల్ల పూర్తిగా కలుషితమవ్వడం జరుగుతోంది. ఉభయ గోదావరి జిల్లాల వాసులందరికీ గోదావరి నదీ జలాలే ప్రధానమైన మంచి నీటివనరులు. ఈ నదీ జలాలు 11 పెద్ద పరిశ్రమలు, 30 చిన్న పరిశ్రమల వల్ల కలుషితమవ్వడం వల్ల రాజమండ్రి పట్టణంలోని ప్రజలందరూ అమీబియాసిస్ తదితర వ్యాధులతో బాధపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇన్నేసి కోట్ల రూపాయలు పెట్టి పరిశ్రమలు పెడుతున్న వాళ్లు ఆ వ్యర్థాలను కూడా డెడికేటెడ్ చానల్ ద్వారా తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి. పరిశ్రమలైతే కోట్ల రూపాయలతో పెడుతున్నారు గాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కనీసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కాబట్టి, తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా డెడికేటెడ్ చానల్‌ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ – సెంట్రల్)ః స్పీకర్ సార్ నమస్కారమండీ. ఈ మధ్యకాలంలో విజయవాడ నగరంలో దాదాపు 10 చిట్‌ఫండ్ కంపెనీలు అర్థరాత్రి బోర్డు తిప్పేయడం జరిగింది. దీని మీద సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడం మూలంగా, కంప్లెయింట్ వచ్చిన తరువాత పోలీసు డిపార్టుమెంటు సరిగ్గా వ్యవహరించకపోవడం మూలంగా ఇలాంటి ఘటనలు పునరావృతమౌతున్నాయి. కాబట్టి, దీని మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే అనేకమంది వృద్ధులు గాని, రిటైరైన ఉద్యోగులు గాని ఈ చిట్‌ఫండ్ కంపెనీల్లో డబ్బులు దాచుకుంటే వాళ్లందరూ చాలా ఇబ్బందులకు గురౌతున్నారు, చాలా నష్టపోతున్నారు. కాబట్టి, ఈ చిట్‌ఫండ్ కంపెనీల విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.20

MRS. CHRISTINE LAZARES (Nominated): Thank you Speaker Sir. This pertains to Primary Education Department. In Visakhapatnam there is a school called 'All Saints' School'. It is a Telugu Medium and Government Aided Upper Primary School. For the last ten years the Correspondent has been asking for closure of this Aided School. When many of the other Schools are requesting for Grant-in-aid, this particular School was unfortunately asking for closure. This poor lady who is now 70 years old is coming up and down for the last ten years. Yesterday also she came to me to tell that this school should be recommended for closure. The DSC has already taken action at his level, but the Government is yet to take action.

I request through you the Education Minister who is present in the House now to please ensure that the Upper Primary School in Visakhapatnam be closed.

శ్రీ కె. పార్థ సారధి (మాధ్యమిక విద్యా శాఖా మంత్రి)ః తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ కె. నారాయణ రెడ్డి (మార్కాపురం)ః అధ్యక్షా, ఈ సమస్య నా నియోజక వర్గంలోనే కాదు, ఈ హౌసులో ఉన్న ప్రతి శాసన సభ్యుడి నియోజక వర్గంలో ఈ సమస్య ఉంటుంది. నా నియోజకవర్గం ఎంతో వెనుకబడిన ప్రాంతం, ఆ ప్రాంతంలో వాగు పోరంబోకు, కొండ పోరంబోకు, పశువుల పోరంబోకు అనే ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ భూముల్లో ఆల్‌రెడీ కొంత మంది రైతులు సాగులో ఉన్నారు. ఆ సాగులో ఉన్న రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే ఎటువంటి సహాయం వారికి అందడం లేదు. కాబట్టి, ఆ సాగులో ఉన్న రైతులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించి, పట్టాలు మంజూరు చేయించి, వారికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, సభ్యులు చెప్పన అంశాన్ని నోట్ చేసుకున్నాను, సంబంధిత శాఖామంత్రి గారికి తెలియజేసి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి.ప్రభాకరరావు (నందిగామ) ః అధ్యక్షా, మా నందిగామ హెడ్‌క్వార్టర్‌లో ఎయిడెడ్ కాలేజీ ఉంది. అది 42 సంవత్సరాల క్రితం స్థాపించబడి, దాదాపు 80 గ్రామాలకు ఉపయోగపడుతున్న కాలేజీ. ఆ

కాలేజీలో చదువుతున్న విద్యార్థులంతా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సంబధించిన విద్యార్థులు. అయితే గత 10 సంవత్సరాల నుంచి అక్కడ పని చేస్తున్న లెక్చెరర్స్‌కి జీఓ నెం.35 ను జారీ చేసి, వారికి చాలీచాలని జీతాలను ఇవ్వడం వలన, అలాగే అక్కడ పని చేస్తున్న సబ్-స్టాఫ్‌కి కూడా చాలీచాలని జీతాలను ఇస్తున్నారు. కాబట్టి, ఆ జీఓ నెం.35 ని రద్దు చేసినట్లయితే వాళ్లందరికీ మంచి జీతాలు రావడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు ఎయిడెడ్ కాళాశాలల్లో రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న లెక్చెరర్స్ అందరూ ఆందోళన చేస్తున్నారు. ఆ 35 జీఓను రద్దు చేసి, వారిని కూడా గవర్నమెంటులో కలుపుకోని, పర్మనెంట్ చేసినట్లయితే వారి జీవితాలు కూడా బాగుపడతాయని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.పార్థసారధి : అధ్యక్షా, తప్పకుండా సమస్యను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్.రాజగోపాల్ (జగ్గయ్యపేట): అధ్యక్షా, లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి నేను మాట్లాడుతున్నాను. మా జగ్గయ్యపేట నియోజక వర్గంలో తక్కెళ్లపాడు, దావులూరు, మాగల్లు గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు కావాలి. ఎందుకంటే అక్కడ ఉన్న రైతులు సాగునీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. తక్కెళ్లపాడు, వనవంచిపల్లి, వలసపాడు గ్రామాలన్నింటికీ కలిపి నాలుగు వేల ఎకరాలు ఉంది. పాలేరు మీద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును ఏర్పాటు చేయాలని, అదే విధంగా దాములూరు గ్రామం దగ్గర వైరా నది మీద, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును ఏర్పాటు చేయాలని, అదే విధంగా మాగల్లు గ్రామం దగ్గర కూడా అక్కడ ఉన్న 2500 ఎకరాలకు సాగునీరు అందడం లేదు వాటికి కూడా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును ఏర్పాటు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సుదర్శన్ రెడ్డి (భారీ మరియు మధ్యతరహా నీటి పారుదల శాఖా మంత్రి): అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించిన సమస్య, తప్పకుండా మైనర్ ఇరిగేషన్ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, ఫీజిబులిటీ ఎలా ఉన్నదో చూసి, తప్పనిసరిగా చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ టి.వి.రామారావు (కొవ్వూరు) : అధ్యక్షా, మా కొవ్వూరు నియోజక వర్గంలో 10 సంవత్సరాల క్రితం ఆర్‌టీసీ డిపో మూసివేయబడింది. మొన్న మంత్రివర్యులు క్రొత్త డిపోలను తెరుస్తామని చెప్పడం జరిగింది. కానీ ఉన్న డిపోలను మూసుకోవడం వలన, ప్రక్కనున్న రాజమండ్రి నుండి రావాల్సిన బస్సులు సకాలంలో రాకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆ డిపో పరిధిలో 54 గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాలన్నింటికీ కొవ్వూరు పట్టణమే దగ్గర గనుక ప్రజాప్రయోజనాలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అక్కడ పట్టిసీమ, పాపికొండలు వంటి పుణ్యక్షేత్రాలు కూడా

ఉండటం వలన, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి, వెళ్లాల్సిన దారి అదేకావడం వలన, అలాంటి జనజీవనం ఎక్కువగా సాగే ప్రాంతంలో ఉండాల్సిన డిపోను మూసివేసి, ప్రక్కనున్న రాజమండ్రి డిపోకి ఆ బస్సులను అక్కడి సిబ్బందిని తరలించడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా, కొవ్వూరు డివిజన్ హెడ్ క్వార్టర్ అయినందున జిల్లా కోర్టు కూడా అక్కడ ఉంది, ఇన్ని వసతులు ఉన్నా కూడా అక్కడి డిపోను మూసేయడానికి గల కారణాలేమిటో మాకు అంతుచిక్కడం లేదు. మొన్న మంత్రి గారు వచ్చి, ఈ డిపోను తప్పనిసరిగా తెరిపిస్తామన్నారు, ఇలాంటి వాగ్దానాలు ఎన్నోసార్లు అక్కడికి వచ్చిన వాళ్లు చేయడం జరిగింది. కానీ, ఎవరు కూడా ఆ డిపోను తెరిపించే విధంగా చర్యలు తీసుకోకపోవడం వలన, ప్రజలు చాలా బాధపడుతున్నారు. అలాగే, ఇప్పుడు నాలుగు లైన్ల రోడ్డు తయారవుతుంది. ఎందుకంటే రాజమండ్రి నుంచి ఏలూరు వెళ్లాలంటే, రావులపాలెం నుంచి 40 కిలో మీటర్లు తిరిగి వెళ్లవలసి ఉంటుంది. అలా కాకుండా ఈ నాలుగు లైన్ల రోడ్డు వస్తుంది గనుక, ఇక్కడ డిపోను ఓపెన్ చేసినట్లయితే రాజమండ్రి డిపోకు వెళ్లక్కరలేని పరిస్థితి వస్తుంది. ఎందుకంటే, రాజమండ్రి డిపోకు వెళ్లాలంటే, రాజమండ్రి పట్టణంలో ఎక్కువ ట్రాఫిక్ ఉండటం వలన, సమయం వృథా అవుతుంది. అలాంటిది, ఈ నాలుగు లైన్ల రోడ్డు తయారైయ్యిందంటే, మా డిపోకి ఒక్క కిలో మీటరే ఉంటుంది కాబట్టి, కార్పొరేషన్‌కి లాభదాయకంగా ఉండటమే కాకుండా, ప్రజలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, ఆ డిపోను ఎప్పుడు తెరిపిస్తున్నారో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను, సంబంధిత శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

جناب محمد مقتدا خاں (Sri Mohd. Muqtada Khan): جناب اسپیکر صاحب! میں آپ کے سامنے آج جو مسئلہ رکھنے جا رہا ہوں، یہ میرے حلقہ کاروان کا مسئلہ ہے۔ میں جتنی کالنیوں کے نام آپ کے سامنے لے رہا ہوں، جیسے ایم ڈی لائنس، الحسنات کالونی، احمد کالونی، حکیم پیٹ کنٹہ، اٹھارا سیڑھی، ان تمام کالونیوں کے اطراف ملٹری والے رہتے ہیں، ملٹری کا علاقہ متصل لگا ہوا ہے۔ اسپیکر صاحب! پچھلے دو مہینے سے civilians کو ملٹری والے بہت ستا رہے ہیں۔ کل ہی کی بات ہے کہ میں اپنے علاقہ میں ایک inauguration کر رہا تھا کہ پچاس ملٹری والے آ کر ایم ڈی لائن میں، جس کام کی منظوری ڈاکٹر راج شیکھر ریڈی صاحب کے زمانے میں حکومت کی جانب کی گئی تھی، یعنی قلی قطب شاہ اتھارٹی کی جانب سے کل چودہ لاکھ کی sewerage line ڈالی جا رہی تھی، اس کو ملٹری والوں نے توڑ دیا۔ صاحب! میں چھ مہینے سے بہت پریشان ہوں، کلکٹر صاحب سے بھی اس کی نمائندگی کر دی گئی، اور کرنل اے۔کیو۔ شرما صاحب سے بھی میں نے ملاقات کی، مگر اس کے باوجود بھی کوئی اثر نہیں ہو رہا ہے۔ یہ جتنے بھی civilian areas ملٹری علاقوں سے متصل ہیں، وہاں پر کوئی نہ گھر کی تعمیر کر سک رہا ہے اور نہ اپنے گھر کو چونہ ڈال سک رہا ہے، تھوڑی تھوڑی دیر کو ملٹری والے گاڑی لے کر، بندوقیں لے کر civilians کے گھروں میں گھس رہے ہیں، یہاں تک کہ میں نے اس بارے میں کلکٹر اور کرنل صاحب سے بھی نمائندگی کی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کر رہا ہوں کہ اس مسئلہ کو فوری حل کیا جائے، کیونکہ اس سے پہلے بھی ایسا ہی ایک مسئلہ پیش آ چکا تھا جبکہ ملٹری والوں نے ایم ڈی لائنس کے مکانات میں گھس کر ان کو جلا دیا تھا، جب civilians اور ملٹری میں ایک جنگ کی طرح کے حالات ہو گئے تھے۔ اب پھر ایسا ہی اندیشہ معلوم ہو رہا ہے اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ وہ اس مسئلہ میں intervene ہو کر فوری کلکٹر سے نمائندگی کر کے اس مسئلہ کو حل کریں تو بڑی مہربانی ہوگی۔ شکریہ۔

ఉ. 11.30

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి (న్యాయం మరియు న్యాయస్థానాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. సాయిరాజ్ (ఇచ్ఛాపురం)ః అధ్యక్షా, సోంపేట థర్మల్ పవర్ ప్లాంట్‌కి సంబంధించి గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఫైరింగ్‌లో చనిపోయిన వ్యక్తులకు, అందులో దెబ్బలు తగిలిన వ్యక్తులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. సోంపేట థర్మల్ పవర్ ప్లాంట్‌కి సంబంధించి ఇప్పటి వరకు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పెడుతున్న పవర్ ప్లాంట్‌కి రైతులు, మత్స్యకారులు, ప్రజలందరు కూడా పూర్తి స్థాయిలో వ్యతిరేకించి, అక్కడ ఎట్టి పరిస్థితులలోనూ థర్మల్ పవర్ ప్లాంట్ పెట్టకూడదని మూకుమ్మడిగా వెళితే అక్కడ పెద్దఎత్తున యుద్ధం జరిగింది. అయినా

ఇప్పటివరకు కూడా ఆ పవర్ ప్లాంట్ క్యాన్సిల్ చెయ్యలేదు. బాధితులకు సరైన ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటి వరకు ప్రకటించ లేదు. ఒక్కొక్క మనిషి మీద సుమారు 35నుంచి 50కేసులు బనాయించారు. ఈ విధంగా కొన్ని వేల మంది మీద కేసులు బనాయించారు. నాతో పాటుగా సామాన్య ప్రజల మీద కూడా కేసులు బనాయించారు. తక్షణమే ఆ కేసులన్నింటిని విత్‌డ్రా చేసి, పవర్ ప్లాంట్‌ను రద్దుచేసి అక్కడున్న రైతులకు, మత్స్యకారులకు, ప్రజలకు న్యాయం చెయ్యాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి)ః అధ్యక్షా, ఇరిగేషన్ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. వరంగల్ జిల్లాకు SRSP-1 and 2 నుంచి మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాకు నీళ్లు రావడం లేదు. ఇరిగేషన్ శాఖ మంత్రి గారు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు కాబట్టి వారి జిల్లాలోనే నీటిని ఆపుకుంటున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఖరీఫ్, రబీ పంటలకు నీళ్లు ఇవ్వలేదు. మా జిల్లాలో మనుషులు, పశువులు తాగడానికి నీరు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. SRSP-1 and 2 నుంచి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు నీళ్లు వస్తాయి కానీ ఇప్పుడు మా వరంగల్ జిల్లాకు రావడం లేదు. మా వరంగల్ జిల్లాకు కనీసం తాగేటందుకైనా ఈ రెండు మూడు రోజులలో నీళ్లిస్తామని ప్రకటించాల్సిందిగా సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డిః అధ్యక్షా, వర్షాకాలంలో నల్లగొండ జిల్లా వరకు కెనాల్స్ ద్వారా నీరిచ్చాం. శ్రీరాం సాగర్ కెనాల్స్ ద్వారా మార్చి 30 వరకు నీరిస్తాం. తాగు నీటికి సంబంధించి సమస్యలున్న చోట తప్పనిసరిగా 30వ తేదీ లోపల చెరువులన్నీ నింపే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (మైకు లేకుండా )ః 30వ తేదీ అంటే ఏ 30వ తేదీ అనేది మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ సుదర్శన్ రెడ్డిః మార్చి 30వ తేదీ వరకు కెనాల్ నడుస్తున్నది. ఒకవేళ అంత లోపల కావాలన్నా అవసరాలను బట్టి తప్పనిసరిగా ఫిలప్ చేయిస్తాం.

(టి.డి.పి సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గార్లచే అంతరాయం)

MR.SPEAKER: Yes, leave it at that. Let us not deviate. Everybody will also ask the same way. I cannot adjust the time.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ మీరు చెప్పండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డిః 30వ తేదీ లోపల అని కాకుండా తాగు నీటి సమస్య తీవ్రతను బట్టి కెనాల్స్ ఫ్లో అవుతున్నాయి కాబట్టి తప్పనిసరిగా సభ్యులు అడిగినట్లుగా చెరువులన్నీ నింపుతాం. ఎక్కడైతే తాగునీటి సమస్య ఉన్నదో అక్కడ వెంటనే ట్యాంకులు నింపమని ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలిచ్చాము.

(ఈ దశలో టి.డి.పి సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీ మోత్కుపల్లి నర్సింహులు పోడియం వద్దకు వెళ్లారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి మీరు మీ స్థానాలలో కూర్చోండి. This is Zero Hour. I cannot permit. మీరు కూర్చొని మినిస్టర్ గారితో మాట్లాడండి. Yes, Srisailam Goud Garu.

శ్రీ కూన శ్రీశైలం గౌడ్ః అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉన్నది........

(అంతరాయం)

MR.SPEAKER: Dayakar Rao Garu, is this correct ? మీరు చెప్పండి. It is only a mention that you can make, already you have made a mention and the Government has also gave an assurance. I will not allow that. Leave it at that.

శ్రీ కూన శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్)ః అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. మరీ ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మంజీరా వాటర్ సరిగా సప్లై కావడం లేదు. దీని గురించి చాలా సార్లు మెట్రో వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ గార్కి కూడా చెప్పడం జరిగింది. సంబంధిత మేనేజింగ్ డైరెక్టర్ గారిని మా నియోజకవర్గానికి రమ్మని కోరాను. నియోజక వర్గానికి 12 MG వాటర్ రావాలి కానీ 9 MG వాటర్ మాత్రమే వస్తున్నది. మా నియోజక వర్గంలో స్లమ్ ఏరియాలు ఎక్కువున్నాయి. ఇప్పుడు గ్రౌండ్ వాటర్ కూడా తగ్గిపోయింది కాబట్టి మాకు రావలసిన 12 MG వాటర్ మాకొచ్చే విధంగా సంబంధిత మంత్రి గారు న్యాయం చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చొని మినిస్టర్ గారితో మాట్లాడండి. ఒక్క నిమిషం వినండి. This is Zero Hour. I have made an exception and has given you an opportunity. I cannot give you more than that. You can only make a mention in Zero Hour. Please sit down. I will ask Minister to respond. It is not proper. మీరు కూర్చోండి. Yes, Minister Garu.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డిః అధ్యక్షా, తాగునీరు ఎట్టి పరిస్థితులలోనూ ఇస్తాము. దీని గురించి ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలిచ్చాం. శ్రీరాంసాగర్ నుంచి ఎక్కడ వీలుంటే అక్కడ ఇవ్వాలని, ఆ చెరువులన్నింటిని ఫిలప్ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చాం. ఎక్కడ తాగునీటి సమస్య ఉంటే అక్కడ తప్పనిసరిగా ట్యాంక్స్ ఫిలప్ చేయించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.40

MR.SPEAKER: Jayaprakash Narayan garu.

(తెలుగుదేశం సభ్యులు, శ్రీ మోత్కుపల్లి నరసింహులు మరియు శ్రీ ఇ.దయాకర్ రావు వారి స్థానాల్లో నుంచి నిల్చొని వరంగల్, నల్లగొండ జిల్లాల్లో త్రాగు నీరు అందడం లేదని, మంత్రి గారు ఆ విషయమై స్పందించాలని కోరుతూ, గౌరవ సభాపతి పోడియం వద్దకు వెళ్లారు)

మీరు మంత్రి గారితో కూర్చోని ఆ విషయమై మాట్లాడండి. ఒక నిమిషం నేను చెప్పేది వినండి. This is Zero Hour. మీరు కూర్చోండి. ఆయన చెప్పారు కదా! You can only make a mention in Zero Hour. Please go back to your seats. మీరు వెళ్లి కూర్చోండి. I will ask the Minister to respond. Please go back.

(తెలుగుదేశం సభ్యులు, శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు తన స్థానంలో నిల్చొని శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుకు త్రాగు నీటి సమస్యపై మాట్లడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు)

వద్దండి. It is not appropriate. ముద్దు కృష్ణమ నాయుడు గారు మీరు ముందు కూర్చోండి. Please sit down.

( శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

చంద్రబాబు నాయుడు గారు జీరో అవర్‌లో కూడా మీరు ఇంటర్‌వీన్ అవుతానంటే, ఇక నేను ఏమి చెప్పాలి. What is this? How, can you go on like this? మాట్లాడండి.

(ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇది విమర్శ కాదు. ఇప్పుడు సమస్య పరిష్కారం చేసే అవకాశం ఉన్నప్పుడు,ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది. వరంగల్, నల్లగొండ జిల్లాలకు డ్రింకింగ్ వాటర్ సమస్య ఉంది. ఫ్లోరైడ్ కంటెంట్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. అలాంటప్పుడు ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయి. మంత్రి గారు కూడా ఆ విషయంలో ముందుకు వచ్చారు. ఈ రోజున అవసరం త్రాగునీటికి ఇబ్బంది ఉంది. చెరువులు నింపమని మా సభ్యులు కోరుతున్నారు. చెరువులు నింపితే, రెండు లాభాలు చేకూరుతాయి. గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరుగుతుందనేది మొదటిదైతే, రెండవది ఆ విధంగా పెరగడం వల్ల ఫ్లోరైడ్ కంటెంట్స్ కూడా తగ్గే అవకాశం వస్తుంది. మంత్రి గారికి కూడా ఆ విషయంలో అంత మొండితనం అవసరం లేదు. దయచేసి వారిని పాజిటివ్‌గా ఒక మెసెజ్ ప్రజలకు ఇవ్వమనండి. నిర్ధిష్టంగా ఫలానా సమయానికి త్రాగునీటిని ఆ జిల్లాలకు అందిస్తామని చెప్పమనండి. రేపా, ఎల్లుండా అని చెప్పొచ్చు కదా! మంత్రిగారు మీరు. ప్రాజెక్టుల్లో నీళ్లు ఉంచకుండా, ఏ చెరువులకు కావాలంటే, ఆ చెరువులకు నీళ్లిస్తామని చెబుతున్నారు. అది వీలు కాదు. ఒకసారి చెరువులకు నీళ్లు నింపితే, సమ్మర్ సీజన్ అంతా కలిసొస్తుంది. కాబట్టి నిర్ధిష్టంగా త్రాగునీరు అందించడానికి సమయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. దానికి సమాధానం చెప్పమని మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR.SPEAKER: On behalf of the Members, ఒక నిమిషం నేను చెప్పేది వినండి.

(ప్రతిపక్ష సభ్యులు, మరియు ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

No, this is not proper. Please sit down. You call the Legislators separately for a meeting today and have a word with them.

Please sit down. I have asked the Minister to call for a meeting. మీ ఆవేదన చూసే, నేను మినిస్టర్ గారికి ఏమి చెప్పానంటే, ఈ రోజు మీ జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ఆ సమస్య పైన మాట్లాడుకోమని చెప్పాను. Call for a meeting in your Chambers after the House is adjourned.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి: సార్, ఈ రోజు అసెంబ్లీ సమావేశం కాగానే, రెండు జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్యేలను సమావేశానికి పిలుస్తాను. త్రాగు నీటి సమస్య ఎక్కడ ఉంటే అక్కడ తప్పనిసరిగా పరిష్కరిస్తాను.

మిస్టర్ స్పీకర్ : సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యను పరిష్కరించండి మంత్రి గారు. జయప్రకాష్ నారాయణ్ గారు మాట్లాడండి.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలకు వెళ్లారు)

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రం అంతా ఉన్నట్టుగానే, జంటనగరాల్లో కూడా ఇవాళ మార్చి 1వ తేదే గానీ మంచినీటికి చాలా కటకట ఉంది. ఇంకా కనీసం నాలుగు నెలలు గడపాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే చాలా ప్రాంతాల నుంచి నీటిని గురించి తీవ్రమైనటువంటి ఎద్దడి వస్తున్నది. ముఖ్యంగా కూకట్‌పల్లి ప్రాంతంలో చాలా ఎక్కువగా ఉంది. ఒక విషయమేమిటంటే, జంటనగరాల్లో మెట్రో వాటర్ వర్క్స్ సప్లై బోర్డ్‌కు జి.హెచ్.ఎం.సి. కి అసలు సంబంధమే లేకుండా పోయింది. ఈ వత్తిడి ఉన్నప్పుడు, బోర్‌వెల్స్, నీటి సరఫరా ఏమో జి.హెచ్.ఎం.సి.కి, మామూలు నీటి సరఫరా ఏమో వాటర్ వర్క్స్‌ది. రెండవదేమిటంటే, 'వాల్టా' చట్టం అనేది ఉన్నప్పటికీ కూడా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునే ఏర్పాటు లేకుండా పోతున్నది. చట్టాన్ని ఏ మాత్రం ఎవరూ ముట్టుకోవడం లేదు. అందుచేత, ఈ సంవత్సరం రాష్ట్రంలో భూ గర్భ జలాలు నాలుగు మీటర్ల నుంచి పది మీటర్ల దాక అడుగంటి పోయింది. తీవ్రమైన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వాన్ని దయచేసి యుద్ధ ప్రాతిపదికన కూకట్‌పల్లి ప్రాంతంలో, ఇందాక గౌరవ శాసనసభ్యులు, శ్రీశైలం గౌడ్ గారు ప్రస్తావించినట్టుగా కుత్బుల్లాపూర్ శివారు మునిసిపాలిటీలో ముఖ్యంగా త్రాగునీటి ఏర్పాటు వెంటనే చేయండి. అలాగే, వాటర్ సప్లై బోర్డుకు, మునిసిపాలిటీకి మధ్య సమన్వయాన్ని మీరు సాధించండి. దయచేసి మీరు వాటర్ సప్లై బోర్డు నుంచి మునిసిపల్ కార్పోరేషన్‌కు ఇచ్చినట్లైతే, ఈ రెంటికి మధ్య సమన్వయం లోపం లేకుండా పోతుంది. వాల్టా చట్టాన్ని పూర్తిగా వినియోగించి, ఇకనుంచైనా భూ గర్భ జలాలు ఇంకిపోకుండా ఏర్పాట్లు చేయమని నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. మురళీ మోహన్: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారితో డెసిషన్ తీసుకుని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Last one, Jayasudha garu.

శ్రీమతి జయసుధ కపూర్ (సికింద్రాబాదు): థ్యాంక్యు అధ్యక్షా, 17.08.2009వ తేదీన జీరో అవర్‌లో ఏషియాలో సెకండ్ లార్జెస్ట్ స్లమ్ ఉన్న అడ్డగుట్టలో already sanction అయిన Urban Health Centre ను 50 bedded Hospital గా upgrade చేయమని ప్రభుత్వాన్ని మీ ద్వారా ఆనాడు కోరడం జరిగింది. కానీ, 50 bedded Hospitals కోసం Statewide గా 70 proposals వచ్చాయి కాబట్టి , ఆ విషయం పరిశీలనలో ఉందని 27.08.2009వ తేదీన ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చింది. కానీ, అది వచ్చి ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది. అక్కడ పేద ప్రజలకు వైద్య సదుపాయాలు సరిగ్గా లేవు కాబట్టి already sanction అయిన Urban Health Centre ను వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని మరొకసారి మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. మురళీ మోహన్: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. పుల్లారావు (చిలకలూరిపేట): థ్యాంక్యూ అధ్యక్షా, గంట నుంచి వేచి చూస్తున్నాం. అవకాశం ఇవ్వమని పేర్లు ఇచ్చాం. కానీ చివరికైనా అవకాశం ఇచ్చారు.

అధ్యక్షా, టూరిజమ్ అండ్ ఆర్కియాలజీ డిపార్టుమెంటుకు సంబంధించినటువంటి అంశం ఇది. గుంటూరు జిల్లాలో కొండవీడు ప్రాంతం కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కల్గినటువంటిది. చరిత్రాత్మకమైనటువంటి కొండవీడు ఫోర్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఆనాడు రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు రూ.35 కోట్లు నిధుల్ని ఏర్పాటు చేశారు. ఆ తరువాత ఆనాడు దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రిగా శ్రీ గాదె వెంకటరెడ్డి గారు ఉన్నారు. వారి శాఖ నుంచి కూడా కొన్ని కోట్ల రూపాయలు కేటాయించారు. అదే విధంగా పంచాయతీ రాజ్ శాఖ నుంచి కూడా కొన్ని నిధుల్ని, పురావస్తు శాఖ నుంచి కూడా కొన్ని నిధుల్ని ఆ విషయంగా కేటాయించారు. ఇంతవరకు ఆ నాలుగు డిపార్టుమెంట్‌లకు సంబంధించి ఆనాడు ఉన్నటువంటి మంత్రులు ఆ ప్రాంతానికి వచ్చి శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని కూడా ప్రతిష్టించడం జరిగింది. కానీ, అక్కడ ఇంతవరకు ఏ పని జరగలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది, ఒక అడుగు ముందుకు, ఆరు అడుగులు వెనక్కి పోతోంది. దయచేసి ఆ ప్రాంతం చిలుకలూరిపేట నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పటికీ గుంటూరు జిల్లాకు, రాష్ట్రానికి కూడా చాలా ప్రాముఖ్యత, ప్రాధాన్యత కల్గినటువంటిది. కానీ, ఇంత వరకు ఏ ఒక్కటి కూడా చేపట్టలేదు. దానికి తోడు, ఐదు వందల కోట్ల రూపాయలతో అక్కడే ఇస్కాన్ టెంపుల్ నిర్మిస్తామని వాళ్లు ప్రకటిస్తే, సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు వచ్చి శంకుస్థాపన చేశారు. కానీ, ఇంతవరకు టెంపుల్ నిర్మాణం చేసే వారికి భూములను స్వాధీనం చేయలేదు. కాబట్టి డిపార్టుమెంట్‌లన్నింటితో కోఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి, ఎందుకు పనులు ప్రారంభం కావడం లేదు, నిధులు ఉన్నాయని చెబుతున్నారు, పనులు ఎందుకు

ప్రారంభం కావడం లేదనే విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని నేను కోరుతున్నాను. లేదా కనీసం మా గుంటూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గారైన, శ్రీ ఏరాసు ప్రతాప్ రెడ్డి గారైన ఒక కోఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి, దీని మీద సీరియస్‌గా ప్రభుత్వం ముందుకు రావాలని మేం డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా దీన్ని follow up చేస్తాం. తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

శ్రీ కె. శ్రీధర్ (వర్థన్నపేట): థ్యాంక్యు అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అధిక సంఖ్యలో మంజూరు చేస్తున్నారు. ఏది ఏమైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంది. కొంత మంది జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల చెల్లింపు విషయంలో ఎన్నో కారణాలతో నిలుపుదల చేయడమే గాకుండా కాలయాపన చేస్తూ, లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మా వరంగల్ జిల్లాలో పి.డి. గారికి అధికారులకు మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా కొన్ని ఇండ్లు స్లాబ్ పడి, ఆర్.సి. వరకు వచ్చి బిల్లులు చెల్లింపు జరగని కారణంగా నిర్మాణం పనులు నిల్చిపోయినాయి. ఆ బిల్లులను చెల్లించమని ఆర్.డి.వో. ను, పి.డి.ని, ఇంజనీరింగ్ అధికారులను గత సంవత్సర కాలం నుంచి తిరిగి విన్నవించుకున్నప్పటికీ, ఇంత వరకు బిల్లుల చెల్లింపు జరగడం లేదు. చాలా మంది ప్రజలు బిల్లులు రాక నిర్మాణం పనులు నిలుపుకుని ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి బిల్లుల చెల్లింపు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని నేను మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా, మంత్రి గారిని మూడు రోజుల క్రితం కోరాను. వరంగల్ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి ఉందనే విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రజలు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు కూడా నీరు లేదు. ఈ రోజే మంత్రి గారు స్పందించి, మీటింగ్ ఏర్పాటు చేసినందుకు కూడా నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

SRI N.UTTAM KUMAR REDDY (Minister for Housing): Speaker Sir, I have noted the contents. We will do the needful.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, హైదరాబాద్ నగరం స్టేట్ క్యాపిటల్, బ్రాండ్ హైదరాబాద్‌గా మన హైదరాబాద్ నగరానికి పేరు వచ్చిందనేటటువంటి విషయం మీకందరికీ తెలుసు. కానీ, గత కొన్ని రోజులుగా నగరంలో శానిటేషన్ విషయంలో చాలా దయనీయంగా ఉంది. నగరంలోని బస్తీల్లో ఎక్కడ కూడా చెత్తను ఎత్తివేయడం లేదు. ఎక్కడైతే పారిశుద్ధ్య కార్మికులుంటారో ఒక యూనిట్‌లో 18 మంది ఉండాల్సి ఉంటే, ఆ 18 మందిలో 10 మందినే ఆ పనికి ఏర్పాటు చేసి, మిగితా 8 మందికి సంబంధించినటువంటి లెక్కను వ్రాస్తున్నారు తప్ప, ఆ 8 మంది సిబ్బందిని నియమించకుండా ఆ విధంగా అవినీతికి పాల్పడుతున్నారు. ఈరోజు హైదరాబాద్ సిటీలో ఎక్కడ చూసిన మట్టికుప్పలు, చెత్తకుప్పలు

గుట్టలు,గుట్టలుగా పేరుకుపోతున్నాయి. తద్వారా దుర్గందం, దుర్వాసనతో ప్రజలు రోడ్లపై నడచి వెళ్లేటటువంటి వాళ్లు ఖచ్చితంగా కర్చీఫ్‌ను ముక్కుకు కట్టుకుని ప్రధాన రోడ్లపైన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వారం రోజులుగా అనేక రకాల సమ్మెలతో మరియు ఇతరత్రా కార్యక్రమాల, కారణాల వల్ల ఈ రోజున చెత్త ఎత్తే సిబ్బంది లేదు మరియు జవాబు చెప్పే అధికారి కూడా నగరలోని ఈ శానిటేషన్ విషయంలో అందుబాటులో లేడు. అందుకనే, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ శానిటేషన్ సిబ్బందికి సంబంధించిన అవినీతిని కఠినంగా అణచివేసి, పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలి. నగరంలో చెత్తకుప్పలు, మట్టి కుప్పలు గుట్టలు,గుట్టలుగా పేరుకుపోయినాయి. వాటిని లిఫ్ట్ చేయుటకు కావల్సిన వాహనాలను ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఎక్కడ కూడా చెత్తను లిఫ్ట్ చేసే వాహనాలు నగరంలో తిరగడం లేదు. గతంలో మన నగరానికి Clean and Green Award వచ్చింది. కానీ, ఈ రోజు నగరానికి Dirty and Debris Award వచ్చేటటువంటి పరిస్థితి వచ్చింది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో దృష్టిని కేంద్రీకరించి, హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్యం విషయంలో చర్యలు తీసుకోవల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.11.50

శ్రీ కె. మురళీ మోహన్ ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.సంబంధిత మంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ప్రత్యేక ప్రస్తావనలు

MR.SPEAKER: We will now move on to Special Mentions.

SRI VIRASAT RASOOL KHAN(Nampally): Thank you for giving me this opportunity. I would like to bring to the notice of the Government through your good self that SSC, Intermediate and other examinations are starting from tomorrow. The Education Department has identified some Centres for the students. The problem here is that the students are suffering a lot because there is no furniture available in many centres. They are sitting on the floor and writing the exams. Sir this issue is relating to the future of hundreds and thousands of students. They are writing SSC and Intermediate Examinations.

Secondly, in many Centres there are no fans. And yet in some other Centres where examinations are being conducted, you will be surprised to note that even drinking water is not available. Sir, through you I request the Hon'ble Minister for Education to visit the Centres and see as to what is going on. Let there not be any power cuts during the examinations time. Sir, drinking water is not available. Fans

are not available. Furniture is not available. With the result, students are losing their concentration. Last year, many students (boys as well as girls) got fainted in the examination centres due to non-availability of power and water. The examinations are starting from tomorrow and by the time Minister notes down and message goes to the Education Minister, the first paper will be over.

Sir, no one is listening to me, so what is the use of my speaking? I am speaking on behalf of lakhs of students Sir. Sir, these people are not listening to me, at least you please listen to me. Parthasarthi Saheb, you please respond on this issue.

శ్రీ కె. పార్థసారధి ః వెంటనే అక్కడ నీటి సౌకర్యం గురించి చెప్పారు.. రేపు పరీక్ష ప్రారంభం అయ్యేలోపు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, హైదరాబాదు నగరంలో దాదాపు రూ. 2,030 కోట్లు విలువగల 65 ఎకరాల భూమి 2008-10వ సంవత్సర మద్య కాలంలో మ్యుటేషన్ పేరుతో అప్పటి హైదరాబాద్ నగర కలెక్టర్ మరియు ముగ్గురు ఆర్‌డిఓలు కలిసి అన్యాక్రాంతం చేశారు. ఈ రోజు అనేక పత్రికలలో వార్తలు రావడం జరిగింది. రూ.2,030 కోట్లు విలువైన భూమి అన్యాక్రాంతం అయింది. పేర్లు అనేకం ఉన్నాయి. ఇక్కడ వాటి ప్రస్తావన అనసవరం. స్పెషల్ మెన్షన్‌కి అవకాశం ఇచ్చారు. కాబట్టి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఇటువంటి భూకబ్జా, భూదందాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం పుంఖానుపుంఖాలుగా వార్తలు ఉన్నాయి. త్రవ్వినకొద్ది అనేక అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఆ క్రమంలో తమరు సభా సంఘానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.. ఆ పరిధిలో హైదరాబాద్ నగరానికి సంబంధించి మొత్తం సమగ్రమెన విచారణ చేయించి హైదరాబాద్ నగరంలో విలువైన కొన్ని వందల ఎకరాల భూములు, వేల కోట్లాది రూపాయల భూమిని పెద్ద పెద్ద రౌడీలు, మాఫియాలు, దందాగిరి చేసేవారు స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది. కొన్ని సెటిల్‌మెంట్స్ ద్వారా స్వాధీనం చేసుకుంటున్నారు. ఆ క్రమంలో కొందరు మంత్రులు, ఎంఎల్‌ఏల పాత్ర కూడా ఉందని వినవస్తోంది. కాబట్టి దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలి.. ఆ రిపోర్ట్‌ను తమ ద్వారా సభ ముందుకు తీసుకురావాలని అందుకుగాను ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు (తుంగతుర్తి)ః అధ్యక్షా, హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న భూములలో కొంత మంది మంత్రులు, కలెక్టర్, ఆర్‌డిఓలు అందరూ కుమ్ముక్కై షుమారుగా 65 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారు. ఆ భూములను మ్యూటేషన్ చేయించారు. పద్మాలయా స్టూడియోకి 9 ఎకరాల 2 కుంటలు అంటే దాని ఖరీదు రూ.456 కోట్లు. మల్పాని కుటుంబం వారికి 18 ఎకరాలు దాని ఖరీదు రూ.432 కోట్లు. నాంపల్లికి సంబంధించిన ముత్తావలికి 37,000 చ.గజాలు దాని ఖరీదు రూ.222 కోట్లు, మదన్ మోహన్‌లాల్ శ్రీరాం కంపెనీకి 3.2 ఎకరాలు, ఎస్. రంగారెడ్డికి 6,261

చ.గజాలు అంటే రూ.6.00 కోట్లు, రాం అగర్వాల్‌కి 857 చ.గజాలు అంటే రూ.9 కోట్లు, సయ్యద్ నిజాముద్దీన్‌కి 9.27 ఎకరాలు అంటే రూ.228 కోట్లు, ఎల్. జయచంద్రా రెడ్డి 8,370 చ.గజాలు అంటే రూ.84 కోట్లు ఈ విధంగా మొత్తం 22 కేసులు ఉన్నాయి. రూ.2,030 కోట్లు వీరికి ధారాదత్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్న పెద్ద మనుషులని అన్ని పత్రికలు ఘోషించాయి. కలెక్టర్ ఈ మ్యూటేషన్ మొత్తం రద్దు చేయాలని సిఫారసు చేశారు. అయినా ఇంతవరకూ ఏమీ చేయలేదు. సిసిఎల్ఏ రిపోర్ట్ ప్రభుత్వం దగ్గర ఉంది. అది బయట పెట్టాలి. మ్యుటేషన్ వెంటనే రద్దు చేయాలి. కలెక్టర్ గారు సిసిఎల్ఏకి పంపించారు. అది ముందుగా రద్దు చేయాలి.దీని వెనుక ఎవరు పెద్ద మనుషులు ఉన్నారని అంటే అప్పుడున్న రెవెన్యూ మంత్రిగారు ధర్మాన ప్రసాద రావుగారని పత్రికల వారు చెబుతున్నారు. అది వారు చెప్పింది. నా సొంత అభిప్రాయం కాదు. పత్రికలలో వచ్చింది. అధ్యక్షా, ఈ విషయం చదివి తమరు కూడా ముక్కున వేలేసుకొని ఉంటారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర జ్యోతి ఈ విధంగా చాలా పత్రికలలో వ్రాశారు. పత్రికలు ఎంక్వైరీ చేసి వ్రాసే వరకూ ప్రభుత్వం ఏమి చేస్తోంది? నిద్రపోతోందా? రూ.2,030 కోట్ల ఖరీదు కలిగిన 65 ఎకరాల భూమిని పంచుకొని తింటున్నారు. ఇది ప్రజా పరిపాలనా, రాబందుల రాజ్యమా? ముఖ్యమంత్రి గారు ఏమి చేస్తున్నారు? ఇదంతా ప్రభుత్వ భూమి. వందల ఎకరాల భూమి ఎంతో మంది పెద్దలు, అధికారంలో ఉన్న వారు పంచుకొని దోచుకొని తింటున్నారు. గతంలో అనేక విధాలుగా పత్రికలలో ఆర్టికల్స్ వచ్చాయి. దాని మీద ఎవరూ స్పందించలేదు.

( అంతరాయం )

మేము అలాగే తింటామని మీరు ఏమి చేస్తారని వారంతా అరుస్తున్నారా? ఒక చిన్న విషయం అధ్యక్షా, పేదవారికి 200 గజాల భూమి ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటే ఇవ్వడం లేదు.

మ.12.00

ఇన్ని వేల కోట్లాది రూపాయలు మీరు దండుకొంటున్నారు. ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఇది ఎవడబ్బ సొమ్ము సార్. ప్రభుత్వ భూములు దళారులకు ఇచ్చి, తద్వారా వీరు డబ్బు సంపాదించుకొంటున్నారే తప్ప ప్రజల కోసం వీరేం చేస్తున్నారు. ఈ మొత్తం జరిగిన కుంభకోణం విషయంలో మీరు జుడీషియల్ ఎంక్వైరీ వేయండి. విషయాలన్నీ రాబట్టాలి. ఈ మ్యుటేషన్ చేసిన భూములను రద్దు చేయాలి. ఈ విషయాలన్నీ బయటకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నవీన్ మిట్టల్ అనే కలెక్టర్ గారు, ముగ్గురు ఆర్.డి.ఓ.లు ఇన్‌వాల్వైనట్లు కనిపిస్తోంది. మంత్రులు ఇన్‌వాల్వ్ అయ్యారు. ఇందులో ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాలి. జుడీషియల్ ఎంక్వైరీ తప్పక వేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభా వ్యవహారాలు మరియు పౌరసంఫరాల శాఖా మంత్రి): అధక్షా, స్పెషల్ మెన్షన్‌లో వారు లేవనెత్తిన అంశం ఇది. Special mention is by one person and not by every one. It is not possible. It is not a short discussion. మీరు స్పెషల్ మెన్షన్‌కి అనుమతిచ్చినందుకు నేను లేచి మాట్లాడుతున్నాను. వారు ఉ అంటే ఆ అంటే మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు అందరి గురించి చెపుతున్నారు. ఈ రోజు పేపర్‌లో వచ్చిన అంశం విషయమ్మై ప్రొద్దున కూడా మాట్లాడడం జరిగింది. దానిపై ఒక ఎంక్వైరీ వేయడం జరిగింది. ఆ విషయం మీ అందరికీ తెలుసు. ఎంక్వైరీ రిపోర్ట్ మేరకు ఏ చర్యలు తీసుకోవాలో రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. వ్యక్తిగతంగా పేరు తీసే ముందు అధికారుల పరంగా కూడా పేర్లు వస్తున్నందున విచారణలో ఉన్న సబ్జక్ట్ కనుక, రిపోర్టు పూర్తి స్థాయిలో వచ్చిన తరువాత చర్యలేవిధంగా తీసుకోవాలి? ఇంకా సాధ్యాసాధ్యాలు ఏ విధంగా చేయాలో తప్పకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. దాని విషయంలో కూడా ముందుకు వెళ్లడం జరుగుతుంది. మీరు స్పెషల్ మెన్షన్‌కి అనుమతిచ్చినందుకు నేను చెప్పడం జరుగుతోంది. ఈ సబ్జక్‌పై వేరే రూపంలో వస్తే నేను జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు మీకు అంతా తెలుసు. ఇందాక హౌజ్ స్టాల్ అవుతున్నందున స్పెషల్ మెన్షన్ గురించి రిక్వెస్ట్ చేశారు. స్పెషల్ మెన్షన్‌కి ఒప్పుకొన్నారు. మళ్లీ దానిపై చర్చలోకి వెళ్లాలంటే ఎట్లా? చెప్పండి. బిజినెస్‌ని ఎట్లా రెగ్యులేట్ చేస్తాము. You know very well about the procedures that we follow in the House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :అధ్యక్షా, రెవెన్యూ మంత్రి గారు సభలో లేరు. కాబట్టి మీరు ఒక విషయం చెప్పారు. మంత్రి గారు, ఇది ఒక ఇన్‌సిడెంట్ మాత్రమే. 22 కేసులు ఉన్నాయి. 65 ఎకరాలను ఇల్లీగల్‌గా మ్యుటేషన్ చేశారు. వీటి విలువ రూ.2030 కోట్లు ఉంటుంది. మీరు చెప్పినట్లుగా ఆ రోజు ఒక కమిటీ వేశారు. ప్రస్తుతం ఉన్న చీఫ్ సెక్రెటరీ పంకజ్ ద్వివేది గారు, ఆనాడు సి.సి.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు కమిటీ వేశారు. ఇప్పుడున్న కలెక్టర్ డెప్త్‌కి వెళ్లి 'మొత్తం అన్ని కూడా మ్యుటేషన్ చేయడం తప్పు' అని చెప్పారు. ఇది ప్రభుత్వ ఆస్థి. అప్పుడు ఆర్.డి.ఓ.లు ముగ్గురు కలసి లింక్ డాక్యుమెంట్స్ పరిశీలించకుండా, ఏ మాత్రం ఎంక్వైరీ చేయకుండా ప్రభుత్వ ఆస్థులను చట్టానికి వ్యతిరేకంగా మ్యుటేషన్ చేశారని స్పష్టంగా సి.సి.ఎల్.ఏ.కి పంపించారు. మీరు చెపుతున్న ఎంక్వైరీ పాతది. ఆ ఎంక్వైరీలో ఏమి జరిగిందో మీరే చెప్పాలి. 31.12.2011, 16.1.2012న కలక్టర్ మీ సి.సి.ఎల్.ఏ.కి లెటర్ వ్రాశారు. ఇది స్పష్టంగా ఉంది. కాందిశీకుల భూములు, నాదర్‌గుల్ భూములు ఇదే మాదిరిగా వెళ్లాయి. 'ఎక్కడ తప్పులు జరిగినా మేం ఉపేక్షించం, మేము సమీక్ష చేస్తాం, ప్రజల ఆస్తులను కాపాడతాం' అని నిన్న బడ్జెట్ సందర్భంగా మాట్లాడుతూ ఈ సభలో మీరు చెప్పారు. ఈ విషయంలో మీరు వెంటనే జుడీషియల్ ఎంక్వైరీ వేయండి. లేకపోతే డిస్కస్ చేయండి. ప్రభుత్వ ఆస్తులను కాపాడదాం. మీరు చెపుతున్నది పాత రిపోర్ట్. దాని తరువాత కూడా కొన్ని

జరిగాయి. దీని వెనుకాల కొంత మంది పెద్దల హస్తం ఉంటె, వారిపైనా, అధికారులపైనా చర్యలు తీసుకొందాం. పేర్లు ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదు. మీరు అన్ని విషయాలను సిన్సియర్‌గా బయట పెట్టండి. డిస్కస్ చేద్దాం. మీ దగ్గర సమాచారం ఏమి ఉందో చెప్పండి. నా దగ్గర ఉన్న సమాచారం కూడా పెడతాం. మొత్తం అన్ని విషయాలు చర్చించి దోషులు ఎవరైతే ఉన్నారో వారు ఎంతటివారైనా సరే వారిని శిక్షిద్దాం. ఆనాటి కలెక్టర్ నవీన్ మిట్టల్ అనే అధికారి 2008-2010 మధ్యలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని చాలా ఎవిడెన్స్‌లు ఉన్నాయి. అవన్నీ మీ ముం దు పెడతాం. దర్గాకి సంబంధించిన భూములను కూడా అమ్మేశారు. ఇదెంతో బాధాకరం. శ్మశానాలను కూడా అమ్మేశారు. ఇవన్నీ డిస్కస్ చేద్దాం. పేదవారికి ఇంటి స్థలం ఇవ్వలేకపోతున్నాం. కానీ, వందల వేల కోట్ల రూపాయల విలువ చేసే ఆస్థుల దోపిడీ జరిగింది. వాటి విషయంలో చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చర్చకు ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Can you come up with a solution Minister Garu?

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

I am just trying to come up with a solution. Minister Garu, if you can come up with a Statement on this, we will have a discussion.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధక్షా, స్పెషల్ మెన్షన్ కాబట్టి చెప్పడం జరిగింది. మీరు ఎప్పుడు అనుమతిస్తే అప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తుంది.

MR.SPEAKER: When the Statement is ready, I will fix the date as soon as possible. Yes, now we will take up the Condolence Motions.

## సంతాప ప్రతిపాదనలు

# <u>సంతాప ప్రతిపాదన</u>

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యురాలు శ్రీమతి ఎస్.పి. ఝాన్సీలక్ష్మి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీమతి ఎస్.పి. ఝాన్సీలక్ష్మి గారు **1983-84** సంవత్సరాల కాలంలో చిత్తూరు జిల్లా చిత్తూరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2011**వ సంవత్సరము మే **19**వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కోటగుల్లి చిట్టినాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ కోటగుల్లి చిట్టినాయుడు గారు **1985-89** సంవత్సరాల కాలంలో విశాఖపట్నం జిల్లా పాడేరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2011**వ సంవత్సరము మే **25**వ తేదీన మరణించారు.

" ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ శీలం సిద్ధా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ శీలం సిద్ధా రెడ్డి గారు **1983-84** సంవత్సరాల కాలంలో ఖమ్మం జిల్లా మధిర శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి గారి మంత్రివర్గంలో మరియు శ్రీ పి.వి. నరసింహారావు గారి మంత్రివర్గంలో మంత్రివర్యులుగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2011**వ సంవత్సరము మే **26**వ తేదీన మరణించారు.

" ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ యం. బాబు పరాంకుశం గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ యం. బాబు పరాంకుశం గారు **1962-72** మరియు **1978-83** సంవత్సరాల కాలంలో శ్రీకాకుళం జిల్లా ఉణుకూరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము జనవరి **2**వ తేదీన మరణించారు.

" ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ తోట గోపాలకృష్ణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ తోట గోపాలకృష్ణ గారు 2004- 2009 సంవత్సరాల కాలంలో తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2012వ సంవత్సరము జనవరి 4వ తేదీన మరణించారు.

(Then the House observed two minutes silence)

**MR.SPEAKER : Please resume your seats. Now, tea break for 15 minutes.**

(Then the House adjourned at 12.10 p.m.)

మ. 12.50

(విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.50 కి సమావేశమయ్యింది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## సభాకార్యక్రమము

## సంక్షేమ పద్దులపై – చర్చ

శ్రీ టి.వి.రామారావుః అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రంలో చూస్తుంటే ఎస్సీ, ఎస్టీలకు కావలసిన, జరగవలసిన అభివృద్ధి ఎంత అధ్వాన్నంగా వుందంటే మనం దానిపై ఈ హౌస్‌లోచర్చించుకోవలసిన అవసరముంది. పేదల సంక్షేమం బలి పీఠంపై ఉరిత్రాడుగా తయారైంది. నోడల్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, దారి మళ్లించి ఎస్‌సిలకు, ఎసిటిలకు అమలు చేయవలసిన ఉపప్రణాళిక నిధులను ఖర్చు చేయడం లేదు. ఎస్‌సిలకు వార్షిక ప్రణాళికలో 16.24 శాతం ఉప ప్రణాళిక క్రింద ఇవ్వాలి. అలాగే ఎస్‌టిలకు 6.6 శాతం కేటాయించి ఖర్చు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీనిని భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. తెలుగు దేశం పార్టీ ఇతర పక్షాలు మరియు దళిత సంఘాలు చేసిన ఆందోళనలకు తలొగ్గిన ప్రభుత్వం నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా నోడల్ ఏజన్సీ వ్యవస్థ ఏర్పాటు ప్రయోజనాన్ని నీరు కార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలలో 2004-05 నుండి 2010-11 వరకు ఎస్‌సి ఉప ప్రణాళిక క్రింద, ఎస్‌టి ఉప ప్రణాళిక క్రింద కేటాయించవలసిన నిధులు, చేసిన ఖర్చు ఇతర రంగాలకు మళ్లించిన నిధుల వివరాలను బయట పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కేవలం అంకెల గారడిగా చెబుతుందే తప్ప ఆచరణలో చూస్తే ఎస్‌సిలకు, ఎస్‌టిలకు అన్యాయం జరుగుతుంది. మేకను బలి ఇవ్వబోయేముందు దానికి పసుపు, కుంకుమ బొట్లు పెట్టిన తరువాత మెడలో వేసిన రావి ఆకులను చూసి అవి తాను తినటానికి పెట్టారనుకుంటుంది తప్ప తనను తినడానికనుకోదు. అలాంటి విధానాన్ని ఇక్కడ అనుసరిస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన నిధులు వారికి ఖర్చు చేయకుండా దారి మళ్లించే విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగించింది.

గత ఏడు సంవత్సరాలలో రు.17,713.42 కోట్లు ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించి ఖర్చు పెట్ట వలసిన ఉప ప్రణాళిక నిధులను ఖర్చు చేయకుండా దారి మళ్లించింది. కేంద్ర ప్రణాళికా సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాల కోసం పై మొత్తాలను ఖర్చు చేయవలసి ఉండగా ఈ ప్రభుత్వం ఆ నిబంధనను తుంగలో తొక్కి ఎస్‌సి, ఎస్‌టిలకు లబ్ధి చేకూర్చవలసిన డబ్బును దారి మళ్లించి, మమ్మల్ని ఈ ప్రభుత్వం దగా చేసింది. 104 పైగా ప్రభుత్వ

శాఖలలో ఇలాంటి దగాలు చోటు చేసుకున్నాయి. ఎస్‌సిలు, ఎస్‌టిల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయకుండా హుస్సేన్‌సాగర్‌లో మురికి తీయడానికి, మూసీనది ప్రక్షాళన పనులకు, ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణ పనులకు, సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లకు పార్కులలో గడ్డి పెంచడానికి, ముళ్ల కంచలు తొలగించడానికి , డ్రైనేజీలో పూడికలు తీయడానికి వారి నిధులను ఖర్చు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. జలయజ్ఞం పనులలో వారి వాటాను చూపించకుండా కేవలం స్కూల్ భవనాల నిర్మాణం, యూనివర్సిటీ భవనాల నిర్మాణం, జాతీయ రహదారులు, ఫ్లై ఓవర్లు, ప్రభుత్వ అతిథి గృహాల నిర్వహణ వంటి పెద్ద మనుషులకు ఉపయోగపడే పనులకు మా నిధులను వాడుకుంటున్నారు.

పరిస్థితి ఈ విధంగా ఉంటే ..........

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి (మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని అవాస్తవాలను, వాస్తవాలుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ పనులు, ఔటర్ రింగ్ రోడ్ పనులకు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను ఉపయోగించ లేదని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. హుస్సేన్ సాగర్ పనులకు సంబంధించి జైకా ఫండ్సు ఉపయోగించడం జరుగుతోంది. ఔటర్ రింగ్ రోడ్ పనులను బిఒటి ద్వారా చేస్తున్నాము. సబ్ ప్లాన్ నిధులను ఎక్కడా మళ్లించిన దాఖలాలు లేవని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ టి.వి. రామారావుః గౌరవ మంత్రిగారు, వారి తప్పులు కప్పిపుచ్చుకోవడానికి చేసే ప్రయత్నం ఎంత వరకు వాస్తమనేది వారి విజ్ఞతకే వదలి వేస్తున్నాను. నోడల్ ఏజన్సీ ద్వారా విడుదల చేస్తున్న నిధులు మా ఎస్‌సి, ఎస్‌టిలకు ఎంతవరకు ఉపయోగ పడ్డాయి? ఎంత మేరకు అభివృద్ధి చెందింది అనే విషయాలను వారు చెప్పి ఉంటే దానిని పరిగణనలోకి తీసుకుంటాము. ఈ విధంగా నోడల్ ఏజన్సీల ఏర్పాటు వల్ల ఒనగూరిన ప్రయోజనాలు ఏమిటో ప్రభుత్వమే చెప్పాలి. ఎందుకంటే ఆ విషయంలో ప్రభుత్వం మీద సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు ఈ విషయంలో ఏరకమైన తీర్పు ఇచ్చిందో మీ అందరికీ తెలిసిందే. ప్రభుత్వం సకాలంలో ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన నిధుల వివరాలు లబ్ధిదారుల సంఖ్య ఎంత అన్న వివరాలు కావాలని ప్రభుత్వాన్ని అడిగితే ఈ వివరాలు ప్రభుత్వం సకాలంలో తెలుపకపోయినందువల్ల కేంద్రం నుండి గ్రాంట్లు రాకుండా నిలిపి వేస్తామని హెచ్చరించారు. ఎస్‌సి, ఎస్‌టిలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించేందుకు వాటి సక్రమ వాడకానికి కేంద్రం తగిన శాసనాన్ని చేయవలసిన అవసరం ఉన్నది. ఎస్‌సి, ఎస్‌టిల ఉప ప్రణాళిక నిధులను సకాలంలో, సక్రమంగా ఖర్చు చేసే అంశం అందులో అంతర్భాగంగా ఉండాలి. ఈ అంశాలపై ఈ సభలో ప్రత్యేకంగా ఒక రోజంతా సమగ్రమైన చర్చకు అనుమతిస్తే ఈ సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది. కాబట్టి దాని మీద ఒక రోజంతా చర్చకు అనుమతించాల్సిందిగా నేను కోరుతున్నాను.

మ.1.00

ఉపకార వేతనాలు, ఫీజు రీఇంబర్స్‌మెంటు సమస్యలున్నాయి. సంక్షేమ వసతి గృహాలు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. సర్వోన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా ఉపకార వేతనాలు, ఫీజు రీఇంబర్సుమెంట్‌లలో జోక్యం చేసుకొని ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగట్టింది. ప్రభుత్వం చేస్తున్న విధానాలకు న్యాయస్థానాలు మొట్టికాయలు మొట్టాయి. సంక్షేమ హాస్టళ్ల తీరుపై స్పందించిన హైకోర్టు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు జరిమానా విధించడమే కాక జైలుకు పంపవలసి వస్తుందని హెచ్చరించింది. ఉపకార వేతనాలు, ఫీజు రీ ఇంబర్సుమెంట్సు పైన ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం చేసిన సిఫారసుల మేరకు ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా జిఒ నెం .66 ను సాంఘిక సంక్షేమ శాఖ, తే.8.9.2010న ఇచ్చింది. ఎస్‌సి, ఎస్‌టి, ఇబిసి, మైనారిటీ, వికలాంగ విద్యార్థులందరూ నష్టపోవలసి వస్తుంది. దీనిలోని నిబంధనలు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు భిన్నంగా ఉన్నాయి. గతంలో వృత్తి విద్యా కోర్సులన్నిటికీ కౌన్సిలింగులో స్పాట్ అడ్మిషన్, యాజమాన్య కోటా క్రింద ప్రవేశం పొందిన ప్రతి ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థికి గతంలో ఉపకార వేతనాలు ఇచ్చేవారు. కాని ప్రస్తుతం కౌన్సిలింగు ద్వారా ప్రవేశం పొందిన వారికి మాత్రమే ఇస్తామని మిగతా వారిని నిరాకరిస్తున్నారు. యుజిసి గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయాలలో చదివే ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఉపకార వేతనాలు నిలుపుదల చేశారు. నర్సింగ్, ప్యారా మెడికల్ ఇతర వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి జిఒ నెం .66 ను విడుదల చేసింది. యాజమాన్య కోటా ద్వారా ప్రవేశం పొందిన వారికి ఉపకార వేతనాలు రద్దు చేశారు. ఎఎన్‌ఎమ్, నర్సింగ్ కోర్సు 18 నెలలుంటే పది నెలల వరకే ఉపకార వేతనాలు మంజూరు చేస్తామని అంటున్నారు. మిగతా 8 నెలల్లో పిల్లలు ఎలా చదువుకోవాలి? యాజమాన్యం ఆ స్కూల్సును మూసి వేయాలా? విద్యార్థులందరూ అయోమయంలో, అంధకారంలో ఉన్నారు. 8 నెలలకు ఉపకార వేతనాలు మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

మెమో నెం .10537, సాంఘిక సంక్షేమ శాఖ, 2/11, తే.1.11.11 ప్రకారం 34 సంవత్సరాల వయస్సు పైబడిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు, 30 సంవత్సరాలు పైబడిన ఇబిసి, మైనారిటీ, వికలాంగ విద్యార్థులు ఉపకార వేతనాలు పొందడానికి అనర్హులని ప్రకటిస్తూ ఈ మెమోను జారీ చేశారు. ఇది చాలా అన్యాయం . వికలాంగులు ఏమి అన్యాయం చేశారు? వారు ఎక్కువ కష్టపడలేరని తెలుసు. ప్రభుత్వం దీనిని పరిశీలించవలసిన అవసరం ఉంది. వృత్తి విద్యలో పిజి కోర్సుల విద్యార్థులకు విఘాతం కలిగిస్తుంది. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి. బెస్టు స్టూడెంట్సు స్కీమ్ క్రింద ఎస్‌సిలకు 2010-11 నుండి పూర్తిగా రద్దు చేశారు. వారికి నాణ్యమైన విద్యను దూరం చేస్తుంది. అంబేద్కర్‌గారు రిజర్వేషన్ పెట్టారు. వారి ఆశయాలను తుంగలో తొక్కారు. ఆయన ఆశ నెరవేరకుండా చేశారు. ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ అచేతనంగా నిలచిపోయింది. మా హక్కుల సాధన కోసం పెట్టిన దానిని నిలిపివేశారు.

సామాజిక న్యాయం లేకుండా పోయింది. అంటరానితనం నిర్మూలించి, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను దౌర్జన్యాలను నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు జస్టిస్ కె.పున్నయ్యగారి ఆధ్వర్యంలో ఏక సభ్య కమీషన్‌ను ఏర్పాటు చేశారు. వారు చేసిన 42 సిఫారసులను యధాతథంగా ప్రభుత్వం ఆమోదించడం జరిగింది. తే.14.11.2003 నుండి అమలులోకి వచ్చే విధంగా శాశ్వతమైన ఎస్‌సి, ఎస్‌టి కమీషన్‌ను ఏర్పాటు చేసి ఒక ఛైర్మన్‌ను కూడా పెట్టారు. ఎస్‌సిల కోసం ఆ విధానాలను కొనసాగించకుండా ఈ జిఓలను తెచ్చారు. రాజకీయాలకు అతీతంగా పేదల కోసం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తిగా పున్నయ్య కమీషన్ పేద ప్రజలకు న్యాయం చేసింది.

గత రెండు సంవత్సరాలుగా ఎస్‌సి, ఎస్‌టి కమీషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫిర్యాదులు పేరుకుపోతున్నా పరిష్కారం చూపడం లేదు. ఎందుకంటే అక్కడున్న నిధులను పక్కదారి పట్టించారు. ఆ కారణంగా ఆ కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నారు. ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగే అత్యాచారాలను నిరోధించేందుకు, ఆ కేసులను సత్వరం పరిష్కరించేందుకు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులను, 23 సెషన్సు కోర్టులను మంజూరు చేసింది. వారికి రక్షణ కల్పించడానికి ఎనలేని కృషి చేసింది. కాంగ్రెస్ పార్టీ వారి పట్ల సానుభూతితో వ్యవహరించడం లేదు. గత ఐదు సంవత్సరాలలో స్పెషల్ కోర్టుల్లో 26,901 కేసులు పెట్టగా 6248 కేసులు కొట్టి వేశారు. ఇంకా 19444 కేసులు పెండింగు ఉండడం జరిగింది.

రాజ్యాంగ పరంగా కల్పించిన రక్షణలను నిరాకరిస్తున్నారు. మహేంద్రజాలం లాంటి పథకం ఇందిరప్రభ పథకం . పేద ప్రజలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యముతో పెట్టారు. అది ఎంతవరకు అమలు జరుగుతుందో చూడాలి. ఇందిరప్రభ పథకం అమలులో నిర్లక్ష్యం. ఎస్‌సి, ఎస్‌టిలకు పంపిణీ చేసిన అసైండ్ భూములను వ్యవసాయ యోగ్యంగా అమలు చేయడం దీని లక్ష్యం . లక్ష్యం చాలా మంచిది, కాని నిర్లక్ష్యం దాని వెంటనే ఉన్నది. భూ కేటాయింపులు కాగితాలకే పరిమితం అయ్యాయి. పేదవారికి పంచిన కొద్దిపాటి భూములు నిరుపయోగంగా మిగిలాయి. అనేక అక్రమాలే కాదు అవకతవకలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ పథకాన్ని కొనసాగించేందుకు, వీరికి నిధులు ఇచ్చేందుకు నాబార్డు నిరాకరించింది.

మ.1.10

ఇందిర జల ప్రభ కార్యక్రమం అనేది సరికొత్త మోసం. ఆదిలోనే హంసపాదు అయ్యింది. అప్పటి ముఖ్యమంత్రి అయిన డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన “ ఇందిర ప్రభ “ పథకానికి “ఇందిర జల ప్రభ “ అని పేరు మార్చి, పోయిన అక్టోబర్ , 2 వ తేదీన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి

గారు ప్రారంభించారు. రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి పది లక్షల ఎకరాల భూమిని, రూ.1600/-కోట్లతో సస్యశ్యామలం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇవి ఉత్తమ కుమారుడు పలికిన ప్రగల్బాలుగా ఉన్నాయి. ఇవి అమలులోకి రావడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాలి. రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి పది లక్షల ఎకరాల భూమిని, రూ.1600/-కోట్లతో ఏ విధంగా అభివృద్ధి చేస్తారో చెప్పాలి. ఈ పథకానికి చీకట్లు ముసురుకున్నాయి. దళితులు, గిరిజనుల చేతుల్లో ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది, వారికి పట్టాలు ఇచ్చిన భూములలో వారు సాగు చేసుకుంటున్నారా, అనే విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా హడావుడిగా ప్రభుత్వం దీనికి శ్రీకారం చుట్టింది. పథకం మంచిదే అధ్యక్షా. భూమి ఉంది, కాని ప్రభుత్వం చేతిలో లేదనే దానికి నిదర్శనలు ఎన్నో ఉన్నాయి. ఈ పథకం నిధుల కొరతను ఎదుర్కొంటుంది. రైతులకు ఇచ్చే మొక్కల పంపిణీ, ఎరువుల సరఫరా, బోర్లను తవ్వించడం వంటివన్నీ నత్త నడకన నడుస్తున్నాయి. మొక్కలు నాటిన చోట, బోరు బావుల నిర్మాణం జరగక నీరు అందని స్థితి ఏర్పడింది. మొక్కల సరఫరా చేసి అధికారులు కిరాయి వసూలు చేస్తున్నారు. రైతులు చాలా మంది బాధ పడుతున్నారు. ఈ పథకాన్ని చిత్తుశుద్ధితో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, కొత్త సభ్యులకి అవకాశం ఇచ్చారు. మా మనసులోని ఆవేదనని వాళ్ల మనసులో ఉన్న ఆవేదనని, మంచి మనస్సుతో సహృదయంతో వినవలసిన బాధ్యత మీకుంది. గంట కొట్టి మమ్మల్ని బయట పెట్టవద్దు సార్. దయచేసి కొంచెం సమయం ఇవ్వండి. ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు కుప్పకూలాయి. నిర్జీవంగా మారింది ఎస్.సి కార్పొరేషన్. ఆయా వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడానికి కార్పొరేషన్లను పెట్టారు. అవి ఎంతవరకూ ఉపయోగపడుతున్నాయో ఆలోచించాలి. అవి ఎందుకు నిర్వీర్యమయ్యాయో మనం తెలుసుకుందాము. అదే బాటలో ఎస్.టి, బి.సి, మైనారిటి, వికలాంగుల కార్పొరేషన్లు. స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు బలహీన వర్గాలకు రుణ మాఫీ పథకాన్ని పెట్టి దగా చేయడం జరిగింది. కష్టపడే వారిని ఆ పథకం పేరుతో కష్టపడ నివ్వకుండా చేస్తున్నారు.

శ్రీ పి. విశ్వరూప్ (పశసంవర్ధక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడవచ్చు ఫరవా లేదు. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన విషయాల మీద వారు ఏమి చెప్పినా ఫరవా లేదు. ఏదో ఉపన్యాసం రాసుకొచ్చి, తెలుగుదేశం పార్టీ చేసిందని, కాంగ్రెస్ పార్టీ చేయలేదని, స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఎస్.సిలకు ద్రోహం చేశారని, ఎస్.సి, ఎస్.టి కమీషన్ అని మైనారిటీ కమీషన్ ఎవేవో లెక్కలు చెబుతున్నారు. ఎస్.సి, ఎస్.టిల కోసం నోడల్ ఏజెన్సీని తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఎస్.సి, ఎస్.టిల నిధులు సక్రమంగా అమలయ్యేలా కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలుసు. వికలాంగులకు ఏమీ చేయలేదని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ తొమ్మిది

సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు, వారికి యాభై రూపాయలిస్తున్న పెన్షన్‌ని కనీసం అరవై రూపాయలకు పెంచ లేకపోయారు. ఇప్పుడు రూ.500/- పెంచడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు మరచిపోయారా అని అడుగుతున్నాను. తెలుగుదేశం హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందని చెబుతున్నారు. కారంచేడు సంఘటనలు గౌరవ సభ్యులు మరచిపోయినట్లున్నారు. ఇందిర జల ప్రభ కార్యక్రమం ద్వారా ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి దాదాపు 6000 కుటుంబాలకు సంబంధించి, పది లక్షల ఎకరాలకు సాగునీరు అందేంచే విధంగా ఒక మహత్తర కార్యక్రమం చేస్తుంటే ఈ విధంగా మాట్లాడడం సక్రమం కాదు. ప్రభుత్వ లోపాలుంటే గౌరవ సభ్యులు చెప్పవచ్చు. ఇంకా ఏ విధంగా ఆ పథకాన్ని అమలు చేస్తే బాగుంటుందో కూడా చెప్పవచ్చు. కేవలం రాజకీయ ఉపన్యాసానికి పరిమితం కావద్దని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.వి. రామారావు : అధ్యక్ష, గౌరవ మంత్రి గారు మా ఎస్.సి నాయకుడు. ఎస్.సిల గురించి నేను సుదీర్ఘంగా రాసుకొచ్చానని చెబుతున్నారు. దానిని పక్కన పెట్టేస్తున్నాను. వారు పెట్టినటువంటి, రద్దు చేసినటువంటి పథకాలను చూస్తే తెలుస్తుంది. ఇంత డబ్బు కేటాయించామని, వేల కోట్ల రూపాయలు, వందల కోట్ల రూపాయల లెక్కలను చూపిస్తున్నారు. ఎస్.సి కార్పొరేషన్‌కి ఎస్.సి, ఎస్.టిలు ఎవరైనా వెళ్తే మీరు జాతీయ బ్యాంకు నుండి విల్లింగ్ లెటర్స్ తీసుకురమ్మని చెబుతున్నారు. అక్కడికి వెళ్తే మీరు ఎంత లోన్ తీసుకోదలచుకున్నారు అని అడిగి రూ50,000/- ఇస్తాము కాబట్టి రెండు లక్షల రూపాయలకు సంబంధించి ఇంటి కాగితాలను తీసుకొని రమ్మంటున్నారు. వాళ్లను నియంత్రించలేని ఈ ప్రభుత్వం, మేము మాట్లాడుతుంటే రాజకీయం చేస్తున్నామని అంటున్నారు. మా ప్రభుత్వం గురించి చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో దళితులను ఏ విధంగా గుర్తించారనే సంఘటన తేటతెల్లం అయ్యింది. వారి ఊరి పక్కన ఉన్న రామాలయం అనే కుగ్రామాన్ని గుర్తు పెట్టుకోమనండి. ఆ ఊరిలో పుట్టిన అతి సామ్యానుడైన బాలయోగి గారిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని తెలుసుకోమనండి. మహిళలను గుర్తించి, వారికి 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మా ఎన్.టి.రామారావు గారికి దక్కింది, చంద్రబాబు నాయుడు గారికి కూడా దక్కింది. వారు అన్నారు కాబట్టి నేను సమాధానం చెబుతున్నాను. రాజకీయం చేయాలనే ఉద్దేశ్యం నాకు లేదు. మేము ఏమి చేసామో చరిత్రే చెబుతుంది. మహిళలను గుర్తించాము కాబట్టి తమరు కూర్చున్నటువంటి సీట్‌లో ప్రతిభా భారతి గారిని కూర్చోబెట్టాము. ఆ ఘనత ఈ తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. దళితులను గుర్తించి ఎన్ని సంస్కరణలు చేసిందో ఈ ప్రభుత్వం, అందరికీ తెలుసు. ఎస్.సి, ఎస్.టి కార్పొరేషన్ల ద్వారా వారికి అందించవలసిన రాయితీలను అందించడం లేదు. వేలాది మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. కేవలం కాగితాలకే పరిమితమయ్యారు. బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లోనూ లోన్లు ఇవ్వడం లేదు. వీళ్ల దగ్గర మదుపు పెట్టే ఇళ్లు, పొలం ఉంటే లోన్లు ఎందుకు అధ్యక్షా? దానికి రెట్టింపు ఉంటేనే బ్యాంకు లోన్లు ఇస్తున్నారు. దానిని పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కలెక్టర్ల దృష్టికి ఎన్నో సార్లు తీసుకెళ్లాము.

అయినా ఇవ్వడం లేదు. కేవలం స్కాలర్‌షిప్స్‌కి అంత ఇచ్చామని చెబుతున్నారు. అది కూడా అన్యాక్రాంతం అయిపోయింది. సూరీడు లాంటి వ్యక్తి దోచుకెళ్లినా ప్రభుత్వం పట్టించుకొని దానిని వెనక్కి తీసుకోలేని పరిస్థితి ఉంది. ఎస్.సి, ఎస్.టిలకు అందించవలసిన రాయితీలను సక్రమంగా అందించకపోతే ఇబ్బంది. ఎస్.సి, ఎస్.టిలు చాలా బాధ పడుతున్నారు. పథకాలు కేవలం చెప్పుకోడానికి కాదు. వాటిని అమలుపరచవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాలి. అంబేద్కర్ గారిని దృష్టిలో పెట్టుకొని, అందేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కద్దని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మా డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామారావు గారు మాట్లాడుతూ, బాలయోగి గారిని లోక్‌సభ స్పీకర్‌గా చేసామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. గౌరవ సభ్యులు ఇంకొకటి కూడా గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడు లోక్‌సభ స్పీకర్‌గా ఎస్.సి మహిళ అయిన శ్రీమతి మీరాకుమార్ ఉన్నారని వారు గుర్తుపెట్టుకోవాలి. 1970 సంవత్సరంలోనే సంజీవయ్య గారిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. అదే విధంగా కోనేరు రంగారావు, ఇప్పుడున్న దామోదర రాజనరసింహ గార్లను ఉప ముఖ్యమంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. గౌరవ సభ్యులు కేవలం సబ్జెక్ట్‌కి పరిమితం అవ్వాలి తప్ప రాజకీయాలకు పరిమితం కాకూడదని కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (భూపాలపల్లి): అధ్యక్షా, గౌరవ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించి ఏవైనా సలహాలు, సూచనలు చేస్తే బాగుంటుంది. పార్టీ సమావేశం అన్నట్లుగా మేము ఇది చేసాము, మా తాత ఇది చేసాడని చెప్పడం కరెక్ట్ కాదు. ఈ ప్రభుత్వానికి ముఖ్యంగా, ఎస్.సి, ఎస్.టి, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని వారికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, వారి జీవితాలను బాగుచేయాలని చూస్తుంది.

మ.1.20

ఈ రోజు విద్యా పరంగా చూసినట్లయితే బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకోవడానికి...........

(అంతరాయం)

మేం బాగా చేశామని చెబుతున్నారు. బాగా చేశారు కాబట్టే అక్కడ ఉన్నారు. వారి సూచనలేమైనా ఉంటే చెప్పమనండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః షాజహాన్ బాషా గారు.

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, an appeal to you. Appeal to the Chair. If the Member is interrupted …

MR. DEPUTY SPEAKER: Is it Point of Order?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Not Point of Order. Appeal to the Chair. In some circumstances Points of Order are put. Here, it is an appeal to the Chair. Sir, interpretations and interruptions are different. My appeal is, if the Chair permits such interruptions they generate problems on the Floor of the House and the thoughts of the Member speaking go away. This is incorrect. If what the Hon'ble Minister says that nobody should go into the past then it applies to both the sides.

MR. DEPUTY SPEAKER: It is not like that.

SRI P. ASHOK GAJAPATHI RAJU: This is not the way. This constant interruption is incorrect in a parliamentary system. Interruptions in the way of intervention reflect on the live debates. Live debate would not come up. If interruptions are permitted repeatedly they reflect on one side version.

MR.DEPUTY SPEAKER: No. Not at all. When the Member is having some apprehensions the Government is coming forward to clarify. The Government has given clarifications.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Clarifications and answers are different from interrupting speech twice or thrice. This is what I want to bring to your notice, Sir.

(శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిచే అంతరాయం)

శ్రీ మహ్మద్ షాజహన్ బాషా (మదనపల్లె)ః అధ్యక్షా, ఈ రోజు డిమాండ్ల మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం పట్ల, ప్రజావసరాల పట్ల శ్రద్ధ చూపిస్తుంది. రాష్ట్రానికి సుభిక్షమైన పాలన ఇవ్వడానికి కంకణం కట్టుకొని పనిచేస్తున్నది. అన్ని సంక్షేమ కార్యక్రమాలలో శాచ్యురేషన్ పాయింట్ తీసుకొచ్చింది. సంక్షేమ కార్యక్రమాలలో ఏదైనా సమస్యలంటే వాటిని అన్ని విధాలుగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.

గృహనిర్మాణ కార్యక్రమం 2006లో ప్రారంభించిన తరవాత ఇప్పటివరకు దాదాపు 59,46,390 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇప్పటికే దాదాపు 34 లక్షల ఇండ్లను పూర్తి చేసింది. కొన్ని ఇళ్లు పునాదుల దశలో ఉండి సకాలంలో బిల్లులు రాక సమస్యగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి సదరు విషయం వచ్చిన వెంటనే జీవో నంబరు 176 విడుదల చేసి ఎంత మంది అర్హులుంటే వారందరికీ శాచ్యురేషన్

విధానంలో  తన పర బేధం లేకుండా కోరిన వారందరికీ మంజూరు చేయడం జరిగింది.  గతంలో ఇళ్లు మంజూరు కావాలంటే సంబంధిత పార్టీ మంత్రులు చేసేవారు.  కానీ ఈ రోజు ప్రభుత్వం ఎక్కడా కూడా ఈ కార్యక్రమం చేసేటప్పుడు తన మన అని చూడకుండా శాచ్యురేషన్ బేసిస్‌లో చేస్తున్నాం.  జీవో నంబరు 176 విడుదల చేయడం ద్వారా దాదాపు 3,65,000 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.  వాటిలో దాదాపు 1,75,000 ఇళ్లు రాష్ట్రం మొత్తం మీద పూర్తి చేయడం జరిగింది.

అవే కాకుండా మొదటి, రెండవ రచ్చబండ కార్యక్రమాలలో దాదాపు 2,27,903 ఇళ్లు మంజూరు చేసి వారికి పట్టాలు ఇచ్చి తక్షణమే లబ్ధిదారులకు అందించడం జరిగింది.  గతంలో ఎపుడు కూడా ఎస్సీ, ఎస్టీలకు

గృహనిర్మాణం చేస్తుండగా మొట్టమొదటి సారి మైనారిటీలకు హౌసింగ్‌లో 17,659 ఇళ్లు మంజూరు చేసినది కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు అని చెప్పడానికి వెనకాడడం లేదు.  మైనారిటీలకు మంజూరు చేసిన వాటిలో దాదాపు 8039 ఇళ్లు పూర్తి చేయడం జరిగింది.  గతంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసిన వారు ప్రభుత్వం నుంచి రావలసిన డబ్బుల కోసం సంబంధిత  అసిస్టెంట్ ఇంజనీర్ వచ్చి పరిశీలించిన తర్వాత  మంజూరు చేసే చెక్కు కోసం ఆఫీసుల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రస్తుతం ఆ అవసరం లేకుండా  ప్రభుత్వం నుంచి ఆన్‌లైన్ విధానం ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుంది.  ఇప్పటి ప్రభుత్వం కాక గత ప్రభుత్వాలు శాచ్యురేషన్ విధానంలో పనిచేశాయా అని అడుగుతున్నాను.  దేశంలోని ఏ రాష్ట్రం కూడా ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేయడం లేదు.  గృహనిర్మాణంలో ఇంత క్లారిటీగా చేస్తున్న రాష్ట్రం మనదేనని చెప్పుకోవచ్చు.

గృహనిర్మాణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రత్యేక కేటాయింపు ఉంది.  అర్బన్‌లో ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఎక్కువ ఉంటాయి కాబట్టి వారికి కొంత ఎక్కువ మొత్తాన్ని ఇస్తూ, అన్ని విధాలా చేదోడు వాదోడుగా ఉంటూ ఈ కార్యక్రమానికి మంచి రూపకల్పన చేసే విధంగా శాచ్యురేషన్ పాయింట్‌తో ప్రజలకు అందేట్లు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి గారు చాలా బాధ్యతతో తన మంత్రివర్గంతో కలిసి పనిచేస్తున్నారు.  అదే విధంగా సాంఘిక సంక్షేమం విషయానికొస్తే దాదాపు ప్రతి సంవత్సరం ఎక్కడా లేని విధంగా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా మన రాష్ట్రంలో 25 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం కలిగిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని చెబుతున్నాను.  గత సంవత్సరం దాదాపు రూ.3800 కోట్లు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇవ్వడం జరిగింది.  ఇవి గాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం ప్రీమెట్రిక్ హాస్టళ్లు, పోస్‌మెట్రిక్ హాస్టళ్ల సంఖ్య పెంచి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు విద్య అందించడానికి కార్యక్రమాలు చేస్తున్నది.  ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం విద్యను అందించడం ద్వారా వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా, తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా మెరుగుపడే విధంగా మంచి కార్యక్రమాలను చేయడం జరుగుతుందని.

అందుకోసం రూ.3800 కోట్లు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కేటాయించడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తాన్ని రూ.4,000 కోట్లకు పెంచి తద్వారా మెరుగైన విద్యను అందిస్తున్నందుకు ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాలి. ఉపకార వేతనాల బకాయిలు చెల్లించడం కోసం నలభై శాతం మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఎంసీఏ, ఎంబీఏ, ఇంజనీరింగ్, మెడిసిన్ చదివే విద్యార్థులందరూ అర్హులయ్యేలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఇందిరా క్రాంతి పథంలో మహిళలకు పెద్ద పేట వేసి వారిని లక్షాధికారులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని చెప్పడానికి వెనకాడనవసరం లేదు. మనమందరం ప్రస్తుతం చూస్తున్నాం. గ్రామాలలో పర్యటించడానికి వెళ్లినపుడు మహిళలు మాట్లాడుతూ, ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాల వల్ల తమ బతుకులు బాగుపడ్డాయని చెబుతున్నారు. రుణం కోసం బ్యాంకుకు వెళితే బ్యాంక్ లింకేజ్ వలన తమ జీవితాల్లో వెలుగు వచ్చిందని, మీరు చేస్తున్న ఈ కార్యక్రమాల వల్ల బ్యాంకు మేనేజర్లు లేచి నిలబడి మీ గ్రూపు పేరేమిటి, మీ సమావేశం తేదీ చెప్పండి తప్పకుండా లోన్ ఇస్తామని చెప్పారని తెలియజేస్తున్నాను.

మ.1.30

ఒక లక్షాధికారి బ్యాంకుకి వెళ్లి లోన్ కావాలని అడిగితే ఆ లక్షాధికారిని మీరు ఇన్‌కం టాక్సు కట్టారా, ఎక్కడన్నా లోన్ తీసుకున్నారా, సకాలంలో టాక్స్ కట్టారా, మీ రీపేమెంట్ షెడ్యూలు ఏది, మీ స్టేటస్ ఏమిటి అని అడగడం జరుగుతుంది. గత సంవత్సరం మహిళల కోసం ప్రత్యేకించి దాదాపు రూ.470 కోట్లు పావలా వడ్డీ క్రింద ఈ రాష్ట్రంలో రుణాలు ఇవ్వడం జరిగింది. అందుకు బ్యాంక్ లింకేజీల ద్వారా రూ.7000 కోట్లు లోన్లు ఇస్తే రీపేమెంట్ క్రింద 95 శాతం మంది అక్కలు, చెల్లెళ్లు బ్యాంకుల్లో లోన్లను సకాలంలో చెల్లిస్తున్నారు. నేను వాస్తవం చెబుతున్నాను. నేను స్పీకర్ గారి ద్వారా, ఈ సభ ద్వారా రాష్ట్రంలోని అక్కలు, చెల్లెళ్లందర్నీ అభినందిస్తున్నాను. "మీరు ఇంత పెద్ద యెత్తున లోన్లు తీసుకుని సకాలంలో చెల్లించిన ఘనత మీకే దక్కుతుంది, మీకెవరూ సాటి లేరు" అని వారికి తెలియచేస్తున్నాను.

మహిళా సంక్షేమం కోసం మేము ఎన్నో కార్యక్రమాలను చేశాం. రైతుల కోసం వైఎస్ఆర్ అభయ హస్తం అయితేనేమీ, పెన్షన్లు అయితేనేమి ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలను చేశాం. చిత్తూరు జిల్లా విషయానికొస్తే ప్రత్యేకించి పాల డెయిరీలు మూసివేసి డెయిరీలన్నీ బూజు పట్టి అవి స్క్రాప్ స్టేజీకి వస్తే మా ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి చొరవ వల్ల ఆ డెయిరీలు మరలా ఓపెన్ చేయించారు. దాదాపు 109 బిఎంసి సెంటర్ల ద్వారా చిత్తూరు జిల్లాలో ఈరోజుకు 5 లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతున్నది. ఈ పాల సేకరణ కొరకు బిఎంసీలన్నీ ఐకెపి సంఘాలకే ఇవ్వడం జరిగింది.ఆ యూనిట్లన్నీ

వాళ్లకే ఇవ్వడం జరిగింది. ఐకెపి సంఘాల ద్వారా నా నియోజక వర్గంలోని మదనపల్లి పట్టణంలో 5,000 లీటర్ల ఉత్పత్తి అవుతుంటే ఆ డెయిరీలో ఈరోజు 55,000 లీటర్ల పాలు ప్రతీ రోజు ఉత్పత్తి అవుతున్నది. మహిళలకు బిఎంసీలను ప్రత్యేకంగా ఇచ్చి అన్ని విధాలుగా వాళ్ల ఎదుగుదల కోసం వాళ్ల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టి వాళ్లను అభివృద్ధి పథంలోకి తీసుకు రావడానికి, వాళ్లను పైకి తీసుకు రావడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నది.

తెలంగాణా ఏరియాలో ప్యాడీని ఐకెపి సంఘాల ద్వారా కొని దానికి ప్రత్యేకంగా కేర్ సెంటర్ పెట్టడం జరిగింది. పిల్లలకు పౌష్టిక ఆహారం ఇవ్వడానికి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సంఘాల ద్వారా సెంటర్లను పెట్టడం జరిగింది. న్యూట్రిషన్ ఫుడ్ డేకేర్ సెంటర్లను కూడా ఐకెపి సంఘాలకే ఇవ్వడం జరిగింది. ఆమ్ ఆద్మీ భీమా యోజన సంస్థను కూడా దాదాపు మహిళా సంఘాల ఐకెపి ద్వారానే ఇవ్వడం జరుగుతున్నది. ఈరోజు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో రూ.1000 కోట్లతో స్త్రీనిధి బ్యాంకును మహిళల కోసం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. యుపిఎ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ గారి చొరవ వల్ల, మా ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం వల్ల రేపు ఎక్కడకు వెళ్లినా మహిళలందరూ రెండు చేతులు జోడించి మీరు మా జీవితాల్లో వెలుగు తెచ్చారని చెబుతారు. అదే విధంగా మహిళా సంక్షేమ కార్యక్రమాలను పరిశీలిస్తే మహిళల్లో ఎంత చైతన్యం వచ్చిందంటే ఎక్కడకు వెళ్లినా వాళ్లకు ఒక ప్రత్యేకత ఉంది. కొత్తగా మెప్మా ద్వారా టిఎఫ్ఐ (Total Finance Inclusion) అని ఒక కొత్త ప్రోగ్రామ్ ఇవ్వడం జరిగింది. దాంట్లో వాళ్లకు కొన్ని వందల కోట్ల రూపాయలు ఇస్తే మెప్మాకి రీపేమెంట్ స్టేటస్ వచ్చి 97 శాతం ఉంది. ఇంకా వేల కోట్ల రూపాయలు డబ్బులు తీసుకుని సకాలంలో చెల్లించి దాని అకౌంట్స్ మెయింటెయిన్ చేసిన అక్కలు, చెల్లెళ్లను ఎంత అభినందించినా తక్కువే.

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ విమన్ సెల్ఫ్ హెల్ప్ ప్రోగ్రామ్ అని ఒక కొత్త కార్యక్రమం చేపట్టింది. ఆ కార్యక్రమంలో రూ.5 లక్షల యూనిట్ కాస్ట్‌కి రూ.1,75,000/- ల సబ్సిడీని ఈ ప్రభుత్వం మహిళలకు ఇవ్వడం జరుగుతున్నది. యూనిట్ కాస్ట్ రూ.10 లక్షలు ఉంటే వాళ్లకు రూ.3 లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. అంటే లోన్ స్టేటస్ రూ.7 లక్షలకే పరిమితమవుతోంది. రూ.7 లక్షల లోనుకే రీపేమెంటు చేయవలసి ఉన్నందున దాని మీదనే వడ్డీ కట్టాల్సి వస్తుంది. అన్ని విధాలుగా వారి సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సుభిక్షమైన పాలన ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళల అభివృద్ధి కొరకు ప్రత్యేకించి ఈ రోజు మన ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు. రాజీవ్ యువ కిరణాల్లో దాదాపుగా చిత్తూరు జిల్లాలో 2000 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దాదాపుగా 412 మందికి చిత్తూరు జిల్లాలోనే ప్లేస్‌మెంటు కూడా ఇవ్వడం జరిగింది. ఇంత మహోన్నతమైన కార్యక్రమాలు చేస్తూ మహిళా సంక్షేమం

కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి మహిళల ఆదరణ ఉంటుంది, మహిళలు ఎప్పుడూ ఆదరిస్తారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈరోజు మన ముఖ్యమంత్రి గారు ఎక్కడైనా ఒక ప్రోగ్రామ్ పెడితే చాలు, అక్కలు, చెల్లెళ్లు వేలాది సంఖ్యల్లో వచ్చి దీవించి వెళుతున్నారు. దీనికి కారణం ఏమిటంటే మేము చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు. మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఒక కమిట్‌మెంటు ఉంది. ఒక సాచ్యురేషన్ ఉంది, ఒక బాధ్యత ఉంది. మా ముఖ్యమంత్రి గారు బాధ్యతని, సంక్షేమాన్ని విస్మరించే పరిస్థితి లేదు. 2014 సంవత్సరంలో కూడా ప్రజలు మా ప్రభుత్వాన్ని తప్పకుండా దీవిస్తారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మైనారిటీ సంక్షేమం విషయానికొస్తే నిన్న కొంత మంది పెద్దలు మాట్లాడుతూ రంగనాథ్ కమీషన్ రిపోర్టు అన్నారు, సచార్ కమిటీ రిపోర్టు అన్నారు. నేను ఒక మాటలో చెప్పాలంటే 9 సంవత్సరాల పాలన చేసినప్పుడు ఇక్కడ నుంచి ఢిల్లీకి వెళ్లి బిజెపితో పొత్తు పెట్టుకుంటే ఇంకా హైదరాబాద్ కూడా చేరలేదు, ఆయన రాక ముందే అప్పటి మైనారిటీ మంత్రి తమ రాజీనామా ఇచ్చారు. ఎందుకంటే ఎన్‌టి రామారావు గారు పెట్టిన పార్టీ ఇది. తప్పకుండా మైనారిటీల సంక్షేమం కోసం పని చేస్తారని ఓట్లు వేస్తే తక్షణం వెళ్లి బిజెపితో పొత్తు పెట్టుకుంటే దాన్ని చూసి.... మంత్రి గారి పేరు చెప్పమంటారా? బాబూఖాన్ గారు. హైదరాబాద్‌లోనే ఉన్నారు. ఆరోజు తక్షణం ఆయన మంత్రి పదవికి రాజీనామా చేసి ఏరోజూ కూడా మీ దరిదాపుల్లోకి రాలే దు. అదే విధంగా సచార్ కమిటీ, రంగనాథ్ కమీషన్ రిపోర్టు అని మీరు మాట్లాడుతున్నారు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు జయమంగళ వెంకట రమణ తమ స్థానం ముందు నిలబడి సభకు అంతరాయ కల్గించసాగారు)

అన్నా కూర్చో. నాది అయిన తరువాత మాట్లాడండి. దయచేసి కూర్చోండి. మీ లాస్ట్ బడ్జెట్ 2003-04 లో మైనారిటీల కోసం రూ.33 కోట్లు కేటాయించారు. మా ముఖ్యమంత్రి గారు మైనారిటీల పట్ల ఎంత బాధ్యతతో ఉన్నారో తెలియచేస్తాను. ఆయన ముఖ్యమంత్రి అయిన మొదటి మాసమే నేను వెళ్లి "అన్నా స్పెషల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఒకటి మైనారిటీ పిల్లల కోసం హజ్ క్యాంపులో జరుగుతూ ఉండేది. ఆ ప్రోగ్రామ్‌ని మధ్యలో ఆపేశారు, మీరు ఆ ప్రోగ్రామ్‌ని తిరిగి మొదలు పెట్టాలి" అని నేను చెబితే "ఫండ్స్ ఎలకేషన్ విషయం నేను చూసుకుంటాను, వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ఆ ప్రోగ్రామ్‌ను యాథావిధిగా కొనసాగించండి" అని చెప్పడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రి అయిన ఒక నెలకే నిలిచిపోయిన స్పెషల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ తక్షణం చేపట్టిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిదని తెలియచేస్తున్నాను. అదే విధంగా రూ.233 కోట్లు ఉన్న బడ్జెట్‌ను రూ.489 కోట్లు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిదని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

ఈ రోజు సోదరులందరూ... ఈ రోజు మైనార్టీలు... దరితుల్ మారిఫ్ అని ప్రత్యేకంగా ఒక బుక్ హౌస్ వుంది. హైదరాబాద్‌కి అరబ్బు దేశాల్లో గుర్తింపు లేదు. గల్ఫ్ దేశాల్లో

صاحب! وہاں پر حیدرآباد کو حیدرآباد کے نام سے کوئی نہیں جانتا، بلکہ دائرۃ المعارف کے نام سے جانتا ہے، جس کو ماضی میں پچاس لاکھ روپئے سالانہ بجٹ ملتا تھا، لیکن آج ایک ایسے وقت میں جبکہ وہ بند ہونے والا تھا، ہماری حکومت نے اس کو بڑھا کر ایک کروڑ پچیس لاکھ روپئے کر دیا ہے۔ آج ہماری حکومت مسلمانوں اور دیگر اقلیتوں کو مدد کرنے کے لئے اپنی جگہ مستقل ہے۔ جناب این کرن کمار ریڈی صاحب کی قیادت میں یہ پہلی مرتبہ ہے کہ اقلیتوں کو اتنا بڑا بجٹ ملا ہے۔ میں کہنا چاہتا ہوں کہ کل ہم انشا اللہ اس ریاست میں اقلیتوں کی فلاح و بہبود کے لئے وہ سب کچھ کریں گے جو سچر کمیٹی رپورٹ اور رنگا ناتھ مشرا کمیشن نے سفارشات کی ہیں۔ کل ہمارے لیڈر آف اپوزیشن نے اقلیتوں کے تعلق سے جتنی باتیں کی ہیں، ہم ان سے بہتر مسلمانوں کی بھلائی کے لئے کام کریں گے اور مسلمانوں کے ہر دلعزیز بنیں گے۔ آج مسلمانوں کی جو بدترین حالت ہے، اس کو درست کرنے کے لئے ہمارے سی ایم، جناب این کرن کمار ریڈی صاحب پوری کوشش کریں گے۔ اس کے ساتھ ہی ساتھ ہم نے ہمارے کرسچن بھائیوں کے لئے، یعنی کرسچن فینانس کارپوریشن کے لئے پچاس لاکھ روپئے دئے ہیں۔ ہمارے سی ایم صاحب اپنے مقصد کے تحت ایک پروگرام بنانے جا رہے ہیں جس کے ذریعہ تمام اوقافی جائیدادوں کا تحفظ ہوگا۔ میں ایک بات یاد دلانا چاہتا ہوں کہ 1993ء میں جبکہ یوسف علی صاحب وقف بورڈ کے چیرمین تھے، مدنپلی میں 200 کروڑ روپئے کی ایک اوقافی جائیداد تھی۔ انعام رجسٹر واضح طور پر کہہ رہا تھا کہ وہ service rendered inam ہے، لیکن اس وقت کے چیرمین اور منسٹر نے ایسے proceedings جاری کئے جس میں لکھا ہوا تھا کہ پچاس فیصد زمین وقف بورڈ کی ہے اور پچاس فیصد زمین قاضیوں کی ہے، جبکہ سنٹرل وقف ایکٹ میں وضاحت موجود ہے کہ اوقافی جائیدادوں میں کسی کا intervention نہیں چلتا۔ ایک ایسے وقت میں جبکہ اس کیس میں legal suit No.33/94 چل رہا تھا، اس کے باوجود اس وقت کے چیرمین اور منسٹر نے proceedings جاری کرکے مدنپلی کے مسلمانوں کے ساتھ ناانصافی کی۔ تو اس طرح سے میں اپوزیشن والوں سے یہ کہنا چاہتا ہوں کہ آج اقلیتیں آپ کے ساتھ نہیں ہیں، آپ اقلیتوں سے بہت دور ہیں، اقلیتوں کی فلاح و بہبود کے بارے میں بات کرنے کا آپ کو کوئی حق نہیں ہے، جبکہ آج ہماری حکومت اقلیتوں کے مکانات کے لئے تقریباً 320 کروڑ دے رہی ہے۔ اسی طرح Mass Marriages کے سلسلہ میں ہماری حکومت ماں باپ کی طرح ہر لڑکی کو 15,000 روپئے دے رہی ہے۔ ایک ایسے وقت جبکہ مسلم لڑکیوں کی شادیاں وقت پر نہیں ہو رہی تھی، جس کی وجہ سے ان کے ماں باپ اور سرپرست بہت

پریشان تھے، ہمارے سابق چیف منسٹر ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب کی قیادت میں کانگریس پارٹی نے ایک پروگرام کا اعلان کیا تھا کہ ہم اقلیتوں کے لئے Mass Marriages شروع کریں گے جن کے ذریعہ اقلیتوں کی لڑکیوں کی وقت پر شادیاں ہوں گی، ان کے گھر بسیں گے اور وہ خوش حال ہوں گے۔ تو اس طرح سے ان لڑکیوں کے لئے ماں باپ کا رول ادا کرتے ہوئے یہ حکومت ہمیشہ اقلیتوں کے لئے ہر دلعزیز رہے گی اور اقلیتوں کی بھلائی کے لئے کام کرتی رہے گی۔ آج جب ہم اقلیتوں کی fees reimbursement کے لئے 220 کروڑ روپئے کے بجٹ کا اعلان کرسکتے ہیں، تو کل ان کے لئے کیا نہیں کرسکتے؟ اقلیتوں کا ہر حال میں ساتھ دینے والی حکومت آج کرن کمار ریڈی صاحب کی قیادت میں کانگریس کی حکومت ہے۔ آج ہماری حکومت اقلیتوں کی اسکالرشپس کے لئے 96 کروڑ روپئے دے رہی ہے، اور ان کے لئے کئی کام کررہی ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ ہندوستان کی آزادی کے بعد سے آج تک کسی ریاست میں کانگریس پارٹی کے علاوہ کسی اور حکومت نے مسلمانوں کو تحفظات دینے کی کوشش نہیں کی۔ ہماری ریاست میں شروع میں مسلمانوں کو پانچ فیصد تحفظات دینے کا اعلان کیا گیا، لیکن کچھ حالات کی وجہ سے ان کو چار فیصد کرنا پڑا۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ تحفظات کی وجہ سے ہر سال تقریباً 150 مسلم طلباء ڈاکٹرس بن رہے ہیں، 1200 مسلم طلباء انجنیرس بن رہے ہیں اور 42,000 طلباء کو ایم سی اے اور ایم بی اے میں داخلہ مل رہا ہے۔ اسی طرح جو مسلم طلباء BPL category میں ہوں اور ان کے پاس تحصیلدار کا سرٹفکیٹ ہو، تو ان کو پانچ سو روپئے دئے جارہے ہیں۔ ہمارے اس اقدام کو دیکھ کر آج دوسری حکومتیں بھی اقلیتوں کی بھلائی کی باتیں کررہی ہیں، لیکن تاریخ گواہ ہے کہ ہماری پارٹی نے اقلیتوں کے فائدے کے لئے اقدامات کرکے دکھائے ہیں۔ آج ہمارے MIM پارٹی کے سب بھائی بھی کانگریس پارٹی کا ساتھ دے رہے ہیں اور اقلیتوں کے issues پر بات کرکے ان کو حل کروانے کی کوشش کررہے ہیں، میں ان کو بھی مبارکباد دینا چاہتا ہوں۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ آج مرکزی حکومت نے بھی مسلمانوں کے لئے 4.5% تحفظات کا اعلان کیا ہے جو ایک تاریخی اقدام ہے جو آج تک کسی حکومت نے نہیں کیا۔

ఏ ఒక్క ప్రభుత్వం కూడా మైనారిటీల గురించి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఒక కార్యక్రమం చేయలేదు. మా ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు నాలుగున్నర శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల వాస్తవానికి భారతదేశంలోని మైనార్టీలందరూ కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞులై వుంటారని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రోజు సంక్షేమ కార్యక్రమాల విషయానికి వస్తే కొన్ని వేల కోట్ల రూపాయలు సెంట్రల్ బడ్జెట్ ఇవ్వడం జరుగుతోంది. అదేకాకుండా మదర్సాలకు రూ.2,000 కోట్లు కేంద్ర ప్రభుత్వం అలొకేషనిస్తే, వాటిల్లో కొన్ని గ్యాప్స్ వున్నాయని దానికి రీకన్సిడరేషన్ పెట్టడం జరిగింది. ఈ రోజు వక్ఫ్ ప్రాపర్టీస్ రిస్టోరేషన్ కోసం యావత్ భారతదేశంలోవున్న వక్ఫ్ ప్రాపర్టీస్‌కన్నా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే నలభై శాతం వక్ఫ్ ప్రాపర్టీస్ వున్నాయి. తప్పకుండా మా ప్రభుత్వం వక్ఫ్ ప్రాపర్టీస్ కాపాడటానికి అన్ని చర్యలూ తీసుకుంటుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రోజు ఇస్తున్న ఫీజు రీఇంబర్స్‌మెంట్లు గాని, స్కాలర్‌షిప్పులు గాని 4 ఫేజుల్లో ఇస్తున్నారు. దాన్ని తప్పకుండా 2, 3 ఫేజుల్లోకి తగ్గించడానికి ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటారు. అదేగాకుండా, ఈ రోజు మాస్ మ్యారేజెస్ పేరుతో చేస్తున్న పెళ్లిళ్లకు వాస్తవానికి చెప్పాలంటే తండ్రి రోల్ అంటే అమ్మా, నాన్న రోల్ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, యూపీఏ ఛైర్‌పర్సన్, మా ముఖ్యమంత్రి గారే వహిస్తున్నారు.

మైనార్టీల పిల్లలకు అమ్మానాన్న రోల్ కూడా మా ప్రభుత్వమే వహించి వాళ్లకు పెళ్లిళ్లు చేసే బాధ్యత కూడా మా ప్రభుత్వమే తీసుకుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈ రోజు స్టడీ సర్కిల్స్ చూస్తే, ఎన్నో సంవత్సరాల నుండి మైనార్టీలకు స్టడీ సర్కిల్ లేదు. ఈ రోజు మైనార్టీ కమీషనరేట్ గాని, స్టడీ సర్కిల్ గాని అనౌన్స్ చేసిన ఘనత, ఇచ్చే ఘనత కూడా మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిదేనని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రోజు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను ఒక్కసారిగా చేస్తూ ఏ ఒక్క కార్యక్రమంలో కూడా ఇబ్బంది లేకుండా కొన్ని గ్రీన్ చానెల్స్ పెట్టి సమస్యలు లేకుండా సకాలంలో అన్ని కార్యక్రమాలను జరుపుతూ, ఇంకా మంచి సుభిక్షమైన పాలననిస్తూ, మంచి మంచి సంక్షేమ కార్యక్రమాలను ఇంకా ప్రవేశపెడుతూ ఈ రోజు ఇంకా మెరుగైన పద్ధతిలో కార్యక్రమాలు చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని వుంది.

అదేవిధంగా 2004 లో ఉచిత కరెంటు పేరుతో మేం అధికారంలోకి వచ్చిన తరువాత మా ప్రభుత్వం ఒక్క ఉచిత కరెంటుకే పరిమితం కాలేదు. దాని తరువాత భూ పంపిణీ కార్యక్రమం చేశాం. రేషన్ కార్డులిచ్చాం, పెన్షన్లు ఇచ్చాం, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాము. ఒక మహోన్నతమైన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఏ ఒక్క పెద్ద జబ్బు వచ్చినా దాని బాధ్యత కూడా ప్రభుత్వానిదే అని చెప్పి ఒక సందేశమిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత కూడా ఈ కాంగ్రెస్ పార్టీదేనని తెలియజేస్తున్నాను. అలాగే వైఎస్సార్ అభయహస్తం. మొన్ననే మన ముఖ్యమంత్రి గారు చాలా మంచి కార్యక్రమాన్ని తిరుపతిలో లాంచ్ చేశారు. ఆ కార్యక్రమమేమంటే 'మీ సేవ' అనేది. ఆ కార్యక్రమం ఎంత మంచిదంటే – ఒక వ్యక్తి ఎవరైనా ఒక క్యాస్ట్ సర్టిఫికెట్ గాని, ఒక ఇన్‌కం సర్టిఫికెట్ గాని, ఒక 10 (1) గాని, అడంగల్ గాని, స్కెచ్ గాని తీసుకోవాలంటే కొన్ని రోజులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ రోజు ఆ పరిస్థితి లేదు.

మ.1.50

ఈ రోజు ఆ పరిస్థితి లేదు. మీ సేవ ద్వారా అప్లై చేస్తే, మొదటి ఎంట్రీ ఎప్పుడు మీకు వస్తుందో ఆ రెసీట్ ఇచ్చిన రెండు గంటల తర్వాత డాక్యుమెంటును పొందవచ్చు. తర్వాత ఎప్పుడు మీరు వెళ్లి కావాల్సిన డాక్యుమెంటు అడిగితే, అడిగిన 15 నిమిషాల్లో ఇప్పించే విధంగా చేసిన ఘనత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీది, మన ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇంత బాధ్యతగా 95 శాతం నుండి 97 శాతం వరకు రీపేమెంటు చేస్తున్న మహిళల కోసం వడ్డీ లేని రుణాలను ఇచ్చిన ఘనత మా ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిదని తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రతి ఒక్క మండలంలోని యువతకు పెద్ద పీట వేసి, యువత క్రీడా రంగంలో ముందంజలో

ఉండాలి, వారు అన్ని రంగాల్లో ఎదగాలనే ఉద్దేశంతో వారి కోసం ఒక ప్రత్యేకమైన ఇండోర్ స్టేడియాన్ని నిర్మించడానికి మాట ఇచ్చిన ఘనత కూడా మా ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, రైతు మన దేశానికి వెన్నెముక అన్నారు, ఇక్కడ ఉన్న పంటలకు వాటర్ లెవల్స్ బాగా తక్కువగా ఉండటం వలన, ఎక్కడ రైతు చితికిపోతాడో, ఎక్కడ వారు దెబ్బతింటారో, వారిని ఆర్థికంగా అన్ని విధాలా కాపాడాలనే బాధ్యతతో లక్ష రూపాయలను జాతీయ బ్యాంకుల ద్వారా ఇస్తూ, దానికి వడ్డీ కూడా మాదే అని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఇంత మహోన్నతమైన కార్యక్రమాన్ని చేస్తున్న మా ప్రభుత్వం ఎక్కడ కూడా వెనుకాడటం లేదు. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను ఒక్కసారిగా వరదలా కురిపించడమే కాకుండా ఈ రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎక్కడా దెబ్బతినకుండా అన్ని విధాలుగా కాపాడుకుంటూ, ఒక సుభిక్షమైన పాలనను అందించడానికి, ఒక మంచి పరిపాలనను అందించడానికి కృషి చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే, రాజ్యం బాగుంటే చాలదు, ప్రజలు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. ఆ విధంగా ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ, సభ ముందు ఉన్న డిమాండ్లను హృదయపూర్వకంగా అభినందిస్తూ స్వాగతిస్తున్నాను.

శ్రీ జె.వెంకట రమణ (కైకలూరు)ః ధన్యవాదాలు సార్. ఈ రోజు షాజహాన్ భాష గారు సుధీర్ఘంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి పదే పదే మా ముఖ్యమంత్రి గారు, మా ముఖ్యమంత్రి గారు అంటున్నారు. దానితో మేము ఏకీభవించడం లేదు. ఆయన ప్రజలందరికీ ముఖ్యమంత్రి. ఆయన మాకు కూడా ముఖ్యమంత్రే అన్న విషయాన్ని గమనించాలి. ముఖ్యమంత్రిగా ఎంపికైన తర్వాత ప్రజలందరికీ ఆయన ముఖ్యమంత్రి అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ప్రతి ప్రభుత్వం కూడా ఒక ముద్ర పడాలనే ఉద్దేశంతో, వాళ్లకు ఒక బ్రాండ్ ఉండాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేస్తారు. అందులో కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా చాలా మంచి కార్యక్రమాలను చేపట్టి ఉండొచ్చు. వాటి విషయంలో మేము కూడా అభినందిస్తున్నాం. ఎందుకంటే ప్రతి ముఖ్యమంత్రి కూడా, ఎన్.టి.రామారావు గారు కొన్ని కార్యక్రమాలు చేసుండొచ్చు, రాజశేఖర రెడ్డి గారు కొన్ని కార్యక్రమాలు చేసుండొచ్చు, చంద్రబాబు నాయుడు గారు కొన్ని కార్యక్రమాలు చేసుండొచ్చు, వారు చేసే ఒక్కొక్క కార్యక్రమం కొన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా ఉంటాయి. కాబట్టి, ఆ కార్యక్రమాలు దేనికి ఎంత వరకు ఉపయోగపడ్డాయి అనే విషయాల గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది.

మా ఊరిలో స్థానికంగా ఒక డాక్టర్ ఉండే వాడు. చాలా సార్లు ఆ డాక్టర్ దగ్గరే వైద్యం చేయించుకుంటూ ఉండే వారు. కొంత మంది ఛా, ఈ డాక్టర్ కాదు, ఈ డాక్టర్ కంటే బెటర్‌గా వైద్యం చేసే వ్యక్తిని తీసుకురావాలనే ఉద్దేశంతో క్రొత్త డాక్టర్‌ని తీసుకొచ్చారు, ఆయన వెంట ఒక కంపౌండర్‌ను కూడా తీసుకొచ్చారు, తీసుకొచ్చిన తర్వాత ఆ డాక్టర్ నాడి పట్టుకొని చూసి, బాగా దీర్ఘంగా ఆలోచించి మందులు

రాస్తున్నాడు. అప్పుడు అక్కడ ఉన్న పేషెంటు ఏమనుకుంటున్నాడంటే, నాకు చాలా మంచి మందులు రాయడం కోసం డాక్టర్ గారు బాగా ఆలోచిస్తున్నారేమో అని అనుకునేవారట. ప్రక్కన ఉన్న కాంపౌడర్‌ని అడిగితే.. ఏమీ లేదు సార్, ఎందులో ఎక్కువ కమీషన్ వస్తుందో ఆలోచించి ఆ మందులు రాయాలనే ఉద్దేశంతో ఇంతగా ఆలోచిస్తున్నారు అన్నారంట. అదే విధంగా మన కిరణ్ కుమార్ రెడ్డి గారు గానీ, మన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ...

(అంతరాయం)

అలాగే ఈ ప్రభుత్వాలు ఎలా అయిపోయాయంటే, పాత ప్రభుత్వం పాత డాక్టర్‌లాగానే, ఇంతకు ముందు చేసిన వారిని కంటిన్యూ చేసేటప్పుడు కొంచెం క్రొత్తదనం మీద మోజు పుడుతుంది. ఆ మోజు పుట్టినప్పుడు ఈ విధంగా క్రొత్త వారిని ఎన్నుకున్నప్పుడు, ఎక్కడ కమీషన్లు వస్తున్నాయనే దాని మీది, ఎక్కువ కమీషన్లు వచ్చే వర్కుల మేద మనస్సు పెట్టారు, ప్రజలకు ఉపయోగపడే విషయాల గురించి ఏ విధంగా పట్టించుకోలేదన్న విషయం మాకు అర్థమవుతుంది. దీని మీద సుధీర్ఘంగా మాట్లాడినప్పుడు మేము కూడా మాట్లాడుతాం.

(అంతరాయం)

ఎస్సీ వర్గాలను సామాజికంగా అభివృద్ధి చేయాలి, ఆర్థికంగా అభివృద్ధి చేయాలనేది ఇప్పుడు కాదు పూర్వం నుండి, ఇందిరాగాంధీ గారి కంటే ముందు నుంచి కూడా బడుగు బలహీన వర్గాలను, దళితులను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి ప్రభుత్వం తనదైన శైలిలో మాట్లాడుతూ వచ్చింది. కానీ ఏ రోజు కూడా అట్టడుగు వర్గాల విషయంలో చిన్న చూపు చూస్తూనే ఉన్నాం. ఉదాహరణకు, విద్య విషయంలో చూస్తే,

ఎయిడెడ్ పాఠశాలల గురించి ముఖ్యమంత్రి గారిని ఒక్కసారి ఆలోచించమనండి. దళితులకు విద్యను అందించాలని మనం అనుకొంటున్నాం. ఎయిడెడ్ పాఠశాలలు ఎక్కడ ఉన్నాయి? దళితుల గ్రామాల్లో ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. అక్కడ ఒక టీచర్ రిటైర్ అయితే క్రొత్త టీచర్‌ని అపాయింట్ చేస్తున్నామా? అక్కడ ఇరవై ముప్పై మంది పిల్లలకు విద్య లేక, కాన్వెంట్లకు బస్సుల్లోనో ఆటోల్లో పంపించలేకపోతున్నారు. అటువంటి పిల్లల పరిస్థితి ఏమిటి? అటువంటివి మీ దృష్టికి రాలేదా? ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ల కొరత ఏ విధంగా ఉంది? నేను ఆధారాలతో చూపిస్తాను.

డా.ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, I don't want to make it a controversy. Let him know the History. కాంగ్రెస్ పార్టీ గురించి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల గురించి, గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్

రెడ్డి గారిని కూడా మెన్షన్ చేస్తూ, చాలా తేలిక భాషలో మాట్లాడటం, అలాగే ఏ ప్రభుత్వమైనా పని చేస్తుందని చెప్పుకునే ప్రయత్నం వారు చేశారు. నేను గౌరవ సభ్యునికి చెప్పేదేమంటే, ఈ దేశంలో హరిజన గిరిజనులు తలెత్తుకొని బ్రతుకుతున్నారంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ. ఈ దేశంలో భూమి మీద హక్కునిచ్చింది, భూమిని పంచింది, పార్టీలో వ్యతిరేకత వచ్చినా నిలబడి పంచింది శ్రీమతి ఇందిరా గాంధీ, కాంగ్రెస్ పార్టీ. బ్యాంకుల్లోకి అడుగుపెట్టడానికి కూడా అవకాశం లేని రోజుల్లో, ఆ బ్యాంకుల తలుపుల్ని బద్దలు కొట్టి సామాన్య ప్రజానీకానికి, దళితులకు ప్రవేశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ. అంతెందుకు వారి నాయకుడు కనీసం పది రూపాయలు కూడా స్కాలర్‌షిప్పులు పెంచలేని కాలంలో నూరు నూట యాభై శాతాన్ని పెంచింది కాంగ్రెస్ పార్టీ.

(అంతరాయం)

ఈ రాష్ట్రంలో ఎస్సీలకు, ఎస్టీలకు భూ-పంపిణీ ద్వారా, ఏ భూమి అయితే మనిషికి గౌరవాన్ని ఇస్తుందో, ఏ భూమి అయితే మనిషికి ధైర్యాన్ని ఇస్తుందో, ఏ భూమి అయితే మనిషిగా గ్రామంలో నిలబెడుతుందో, అటువంటి భూ- పంపిణీ కార్యక్రమం ద్వారా పేదలకు భూమిని పంచింది కూడా కాంగ్రెస్ పార్టీ తప్ప, మరొకరు కాదని చేస్తున్నాను. నేను చెప్పేది ఒక్కటే.. వారి నాయకుడు గానీ, పార్టీ గానీ చెప్పమని గోరుతున్నాను. ఈ నిమిషానికి కూడా, ఏదైతే క్రొత్త డాక్టరు, కమీషన్లు అని పాట పాడుతున్నారో, కాంగ్రెస్ పార్టీ ఎవరి రెక్కల కష్టంతోనో అధికారంలోకి వచ్చి, వారి నాయకుడి లాగా మామను వెన్నుపోటు పోడిచి, వారి చావుకి కారణమై అధికారాన్ని సంపాధించుకోలేదు.

(అంతరాయం)

మ.2.00

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః అధ్యక్షా, సమస్య ఎక్కడొచ్చిందంటే ముఖ్యమంత్రి గారు మంత్రులను చెయ్యాల్సిన వారినేమో విప్‌లను చేశారు. విప్‌లుగా ఉండాల్సిన వారివేమో మంత్రులను చేశారు. మా కొత్త మెంబర్‌కు డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం మొట్ట మొదటిసారిగా వచ్చి వారు మాట్లాడుతుంటే సంబంధిత శాఖా మంత్రి గారు కల్పించుకొని చంద్రబాబు నాయుడు గారు, ఎన్.టి.రామారావు గారి గురించి విమర్శిస్తున్నారు. దాని గురించి మాట్లాడాలంటే మాకేం అభ్యంతరం లేదు, ఎప్పుడైనా మాట్లాడటానికి మేం సిద్దంగా ఉన్నాం. తెలుగు దేశం పార్టీ అంతర్గతంగా తీసుకున్న నిర్ణయాల మేరకు ఆ రోజు మేం నడుచుకున్నాం, అది మా పార్టీ అంతర్గత వ్యవహారం. ఇదేం కాంగ్రెస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలుగు దేశం పార్టీ వ్యవహారం. ఆ విధంగా చెప్పాలంటే మర్రి చెన్నారెడ్డి గారు చనిపోయినా వారి ఆత్మ శాంతించిందా, వారు చనిపోయినా ఆత్మ ఇంకా క్షోభిస్తూనే ఉన్నది..............

(ఈ దశలో సభ్యుడి మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నరేంద్రగారూ దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం.లింగారెడ్డి (మైకు లేకుండా)ః అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం మైకివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః లింగారెడ్డి గారూ మీకు రేపు అవకాశమిస్తాను. వెంకట రమణ గారూ మీరు మాట్లాడండి.

(తెలుగుదేశం సభ్యుడు శ్రీ లింగారెడ్డిచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః లింగా రెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ ఎం. లింగారెడ్డిః అధ్యక్షా, తోక పంచెల నుంచి, బిళ్ల కండువాల నుంచి బుర్ర మీసాల నుంచి పెత్తందార్ల నుంచి రాజ్యాధికారాన్ని ఊడగొట్టి పేద ప్రజలకు పంచిచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు. రాజకీయ చైతన్యాన్ని సామాన్యుడి వరకు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అయిదు సంవత్సరాలకొకసారి...............

(ఈ దశలో సభ్యుడి మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రమణ గారూ మీరు మాట్లాడండి.

డా.ఎస్.శైలజానాథ్: సర్, ఒక్క విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః శైలజానాథ్ గారూ గౌరవ సభ్యులు ఎడ్యుకేషన్ గురించి అడిగారు. వారికేదో అప్రెహెన్షన్ ఉన్నదని చెబుతున్నారు. దాని గురించి మీరేమైనా చెబుతారని మీకు మైకు ఇస్తే మీరేదో మాట్లాడారు. శైలజానాథ్ గారూ మాట్లాడండి.

డా.ఎస్. శైలజానాథ్ః అధ్యక్షా, చదువు గురించి, చదువులు చెప్పే అంశం గురించి తెలుగుదేశం సభ్యులు మాతో మాట్లాడటం కరెక్ట్ కాదు. తెలుగుదేశం పార్టీ వారు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ స్థాయి వారు. వారు, వారి నాయకులు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ స్థాయిలో మాట్లాడతారు.

(తెలుగుదేశం సభ్యుడు శ్రీ జె. వెంకట రమణచే అంతరాయం )

డా.ఎస్. శైలజానాథ్ః నేను చెప్పేది నిన్ను గురించి కాదయ్యా. మీ నాయకుడు నిన్ను కూడా స్టాన్‌ఫోర్డ్ యానివర్సిటీకి పంపిస్తారేమో చూసుకో.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రమణ గారూ మీరు మాట్లాడండి.

శ్రీ జె. వెంకట రమణః అధ్యక్షా, స్టాన్‌ఫోర్డ్ యానివర్సిటీ గురించి గాని ఇంకొక యూనివర్సిటీ గురించి గాని నేను మట్లాడటం లేదు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లలను మనం ఏ విధంగా పైకి తీసుకెళ్లాలి. వారు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్య ప్రధానమైనది. ఆ విద్య విషయంలోనే ఏ విధంగా వాళ్లను ముందుకు తీసుకెడుతున్నామనే విషయం గురించి ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు చాలా చోట్ల ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి పది, ఇరవై మంది విద్యార్థులకు ఒక టీచరు ఉంటున్నారు. కానీ దళితులు ఎక్కువగా ఉండే ఎయిడెడ్ పాఠశాలల్లో మాత్రం టీచర్లు రిటైర్ అయిన తర్వాత ఎందుకు మనం కొత్త టీచర్లను నియమించలేకపోతున్నాం? జీతాలు మాత్రం ప్రభుత్వం నుంచి తీసుకొస్తున్నారు. కానీ టీచర్లు రిటైర్ అయిన తర్వాత వారి స్థానంలో కొత్త టీచర్లను నియమించడం లేదు. అక్కడేమైనా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయిద్దామంటే దానికి రూల్స్ అడ్డంకిగా ఉంటున్నాయి కనుక ఆ పిల్లలను ఏం చేయమంటారు? వారు ఆర్థికంగా, సామాజికంగా పైకి ఎదగాలంటే విద్య కావాలని చెబుతున్నారు, మరి వారికి ఏ విధంగా విద్యను అందిస్తున్నామనే దానికి మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఇటువంటి పాఠశాలల వివరాలు మీకు కావాలంటే రికార్డెడ్‌గా ఇస్తాము. దీని గురించి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుంది.

యస్.సి, బి.సి హాస్టల్స్‌కు సంబంధించి యస్.సి, బి.సి హాస్టల్స్‌లో ఒక్కొక్క విద్యార్థికి రూ.15 నుంచి రూ. 18 ఇస్తున్నాం. గౌరవ సభ్యులు చాలా మంది కింది స్థాయి నుంచే వచ్చామని చెబుతున్నారు కాబట్టి మీ పిల్లలను యస్.సి, బి.సి హాస్టల్‌లో ఒక్కరోజు రూ.15/ - రూ.18/- ఫుడ్ పెట్టండి అప్పుడు తెలుస్తుంది. అటువంటి హాస్టల్స్‌లో మేం తిన్నాం కాబట్టి ఆ బాధ మాకు తెలుసు. మీరు మాట్లాడితే తెలుగుదేశం ప్రభుత్వం గురించి మాట్లాడతారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పుడు బియ్యం రేటెంత, కూరగాయల రేటెంత, పప్పు రేటెంత.

శ్రీ కె. మురళీ మోహన్: సర్, ఒక్క నిమిషం....

శ్రీ జె. వెంకట రమణః మురళీ మోహన్ గారు మీరు కూర్చోండి. ఈ సమస్యలను గురించి చర్చించడం కోసమే మేం ఇక్కడికొచ్చాం. యస్.సి, బి.సి హాస్టల్స్‌కు సంబంధించి వాళ్ల సంక్షేమ పథకాల గురించి ఖచ్చితంగా మెరుగు పరుస్తామని, హాస్టల్స్ మెస్ చార్జీలను పెంచుతామని చెప్పారు. తెలుగుదేశం

ప్రభుత్వంలో మారుమూల ప్రాంతాలలో కూడా కార్పోరేట్ విద్య అందించాలనే ఉద్దేశంతో చాలాచోట్ల ఆశ్రమ పాఠశాలలను నిర్మించిన సంగతి మీకందరికీ తెలుసు.

ఇప్పటివరకు బి.సిలకు సంబంధించి ఈ హౌస్‌లో ఒక్క చర్చ కూడా కాలేదు. యస్.సిల గురించి రామారావు గారు మాట్లాడారు. బి.సిలకు సంబంధించి ప్రధానమైన సమస్యలు మాట్లాడాల్సి ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః Ramana Garu it's already 2.10 P.M. we will continue it tomorrow.

Now, the House is adjourned to meet again at 9.00 A.M tomorrow.

(Then at 2.10 P.M, the House was adjourned to meet again at 9.00 A.M on 02.03.2012.)